సూర్య 18 వ వసంతంలోకి...
www.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 5 ఆగస్టు 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 285
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ ఏకాదశి ఉ.11.24 వరకు, జ్యేష్ట ఉ.10.47 వరకు వర్జ్యం ఉ.7.25 నుంచి 9.08 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.07 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.43 వరకు

## సైన్యం గురించి అలా మాట్లాడతారా?

● మీరు నిజమైన భారతీయులేనా? ● భారత సైన్యంపై మీ వ్యాఖ్యలు సరికాదు ● కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఫైర్ ● రాహుల్ దగ్గర విశ్వసనీయమైన ఆధారాలున్నాయా? అని నిలదీత

వివరాలు-6లో



## కొనసాగుతున్న వాయిదాల సభా పర్వం

● బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చించాలని విపక్షం పట్టు ● వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలతో కార్యకలాపాలకు అంతరాయం ● సభ సమయాన్ని విపక్షాలు వృథా చేస్తున్నాయని మంత్రి కిరెన్ రిజిజు ఆగ్రహం ● ఎంపీ శిబు సోరెన్ మరణం కారణంగా రాజ్యసభ వాయిదా



6 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



● సెన్సెక్స్ 418 అప్ ● అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ● 157 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ ● డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 87.70

వివరాలు-5లో

### పీపుల్, విజన్, నేచర్, అంశాలకే
# ప్రాధాన్యత

● నాణ్యమైన జీవన ప్రమాణాల లక్ష్యంగా ప్రణాళికలు ● ప్రతీ విభాగానికి ఓ ఇండికేటర్ ఉండాలి.. అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలం ● నీతి ఆయోగ్ తరహాలో ప్రణాళికా విభాగం డ్రైవ్ చేయాలి ● ఆగస్టు 15 నుంచి ఆన్‌లైన్‌లో 700 ప్రభుత్వ సేవలు ● రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై ప్రణాళికా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



2 లో

విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇచ్చి పాలన చేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమా ణాలను సాధించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించు కోవాలని సీఎం సూచించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళికా శాఖతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సచివాల యంలో సోమవారం సమీక్ష నిర్వహించారు.

## రాష్ట్రపతి ముర్ముతో మోడీ, షా భేటీ





6 లో

● జమ్ము కశ్మీర్ కోసమా? ● రాష్ట్రపతితో గంటల వ్యవధిలో భేటీ అయిన ప్రధాని, హోమ్‌మంత్రి ● జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసమంటూ ప్రచారం ● ఆర్టికల్ 370ను రద్దు చేసి ఆరేళ్లు

## డేంజర్ మార్క్ దాటి ప్రవహిస్తున్న గంగానది

● భారీ వర్షాలతో బడులకు సెలవులు ● నీట మునిగిన వారణాసి ఘాట్‌లు ● అనేక జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ

6 లో

## ఆ కథనాలన్నీ ఫేక్

● అమెరికాతో ద్వైపాక్షిక ఒప్పందాలు రద్దంటూ ప్రచారం ● సోషల్ మీడియాలో ప్రచారం ఖండించిన భారత్



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### పి.జి. వైద్య విద్య ప్రవేశాల్లో ప్రభుత్వ
## వైద్యులకు రిజర్వేషన్

● 7 క్లినికల్ సబ్జెక్టుల్లో 15%, నాన్ క్లినికల్ సబ్జెక్టుల్లో 30% రిజర్వేషన్ ● స్పెషలిస్టుల అవసరాలు, పిహెచ్‌సీ వైద్యుల ఆకాంక్షల ఆధారంగా సిఎం నిర్ణయం ● వైద్య రోగ్య శాఖా మంత్రి సత్య కుమార్

విద్యా సంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి) వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యుల రిజర్వేషన్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ ప్రతిపా దనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆమోదించారని వైద్యరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ తెలిపారు. 2028-29 సంవత్సరంలో ప్రభుత్వాసు పత్రుల్లో క్లినికల్ మరియు నాన్ -క్లినికల్ స్పెషలిస్టుల అవసరాలను మదింపు చేసి ప్రభుత్వం రిజర్వేషన్ కోటాపై నిర్ణయం తీసుకొంది.



2 లో

### దేశంలోనే అత్యధిక సంక్షేమంలో
## మనమే అగ్రజులం



2 లో

● ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా చేస్తాం, వెలిగొండ పూర్తి చేస్తాం ● మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి

## నాసిరకం మద్యంతో ప్రజల ఇబ్బందులు



3 లో

● మద్యంతో భారీ స్కామ్‌కు పాల్పడ్డారు ● తన స్వార్థం కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

### 15 నుంచి మహిళలకు
## ఉచిత బస్సు ప్రయాణం

● మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఉచిత బస్సు సౌకర్యం ● పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లలో ప్రయాణించేందుకు అవకాశం ● ఐ.డి. ప్రూఫ్‌లుగా ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను చూపించాలి ● రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ నెల 15 న తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.



2 లో

## అంతా ఇంతే!




భక్తులకు వీళ్లు ముందే నిలువు దోపిడి చేస్తున్నారు సార్

### తీవ్ర చిక్కుల్లో
## అనిల్ అంబానీ



### బ్యాంక్‌లకు ఈడీ నోటీసులు

రిలయన్స్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీని కష్టాలు వెంటాడుతున్నాయి. మనీలాండరింగ్ కేసులో ఆయనపై దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ).. తాజాగా ఈ కేసులో పలు బ్యాంకులకు నోటీసులు జారీ చేసింది.

వివరాలు-6లో

### బనకచర్లపై తెలంగాణవి
## అర్థం లేని అభ్యంతరాలు

● గోదావరి నీటి సద్వినియోగంలో ద్వంద ప్రమాణాలపై ఆలోచించాలి ● సముద్రంలో కలిసే నీటిని మాత్రమే బనకచర్ల ప్రాజెక్టు ద్వారా మళ్లింపు ● 50 లక్షల క్యూసెక్కుల వరద ప్రవహించే నదిగా గోదావరికి విశిష్టత ● రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎం.డి. ఫరూక్



వివరాలు-2లో

తెలంగాణలోని కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సాగర్, గౌరవెల్లి, సంగమేశ్వర- బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతులూ లేవని వీటిపై ఏపీ ఎప్పుడూ అభ్యంతరాలు పెట్టకున్నా ఏపీ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణా అభ్యంతరాలు వ్యక్తం చేస్తుడటం సబబు కాదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

### సెప్టెంబర్ 1 నుంచి కొత్త
## బార్ పాలసీ

● మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా కొత్త బార్ పాలసీ ● మద్యం పాలసీ అంటే ఆదాయం కాదు... ప్రజల ఆరోగ్యం ముఖ్యం ● ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉండే మద్యం అమ్మకాలతో నష్టం తగ్గించవచ్చు ● బార్లలో కూడా గీత వర్గాలకు 10 శాతం షాపులు : సీఎం చంద్రబాబు నాయుడు

మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.



2 లో

### రష్యా యుద్ధానికి
## భారత్ నిధులు



6 లో

● ట్రంప్ సహాయకుడి ఆరోపణలు ● రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలుపై అక్కసు

రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహాయకుడు విమర్శలు చేశారు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు పరోక్షంగా భారత్ నిధులు సమకూరుస్తోందని ట్రంప్‌కి అత్యంత సన్నిహితంగా ఉండే స్టీఫెన్ మిల్లర్ అన్నారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
5 ఆగస్టు 2025



## ఫ్యాక్టరీస్ కార్మికుల భద్రత కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లేబర్ కమిషనర్ ఆఫీస్‌లో పారిశ్రామిక భద్రతను ప్రోత్సహించడానికి, నియంత్రణ,మద్దతు ఇవ్వడానికి, సామర్థ్యాన్ని పెంపొందించడానికి మరియు ఆధారిత విధాన రూపకల్పన కోసం పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, జేఎన్టీయూ అనంతపూర్ మరియు డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సెక్రటరీ శేషగిరి బాబు గారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రమాదకర మరియు రసా యన పరిశ్రమలలో భద్రతా ఆడిట్‌లను నిర్వహించడం జరుగుతుందని అలాగే (హజార్డ్ ఐడెంటిఫికేషన్ అండ్ రిస్క్ అసెస్మెంట్), (హజార్డ్ అండ్ ఆపరేబిలిటీ స్టడీ), మరియు (హజార్డ్ అనాలిసిస్ అండ్ రిస్క్ అసెస్మెంట్) వంటి సాంకేతిక అధ్యయనాలను చెప్పడం జరుగుతుందని, పారిశ్రామిక ప్రమాదాలను పరిశీలించి, మూల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు దిద్దుబాటు చర్యలను సిఫార్సు చేయడం జరుగుతుందని, సాంకేతిక భద్రీకరణ మరియు ఇవ పరిష్కార కోసం మూడవ పక్ష భద్రతా ఆడిట్ నివేదికలను సమీక్షించడం జరుగుతోందని,భద్రతా నివేదికలు, ఆన్-సైట్ మరియు ఆఫ్-సైట్ అత్యవసర ప్రణాళికలతో సహ కీలకమైన చట్టబద్ధమైన భద్రతా పత్రాలను సిద్ధం చేయడం మరియు అంచనా వేయడం జరుగుతుందని, అధునాతన సాంకేతి కతలు మరియు విధాన మెరుగుదలపై సలహా ఇవ్వడం జరుగుతుందని, నియంత్రణ సిబ్బంది మరియు ఫ్యాక్టరీ సిబ్బంది సామర్థ్య నిర్మాణానికి మరి యు శిక్షణకు మద్దతు ఇవ్వడం, జరుగుతుందని, పారిశ్రామిక భద్రత మరి యు ప్రమాద నిర్వహణ రంగంలో పరిశోధన సహకారాలు, డేటా ఆధారిత విశ్లేషణ మరియు ఆధారాల ఆధారిత విధాన రూపకల్పనను ప్రోత్సహించడం.

# పీపుల్, విజన్, నేచర్, అంశాలకే ప్రాధాన్యత

- నాణ్యమైన జీవన ప్రమాణాల లక్ష్యంగా ప్రణాళికలు
- ప్రతీ విభాగానికి ఓ ఇండికేటర్ ఉండాలి.. అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలం
- నీతి ఆయోగ్ తరహాలో ప్రణాళికా విభాగం డ్రైవ్ చేయాలి
- ఆగస్టు 15 నుంచి ఆన్‌లైన్‌లో 700 ప్రభుత్వ సేవలు
- రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై ప్రణాళికా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇచ్చి పాలన చేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమా ణాలను సాధించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించు కోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళికా శాఖతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సచివాల యంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని సీఎం అన్నారు. 2025–26 ఆర్థిక సంవత్స రంలో తలసరి ఆదాయం రూ. 3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ తో పనిచేయాలి. ప్రపంచం పోకడలను గమనిస్తూ అవకాశాలను అందుకోవాలి. ప్రజలను, సమాజాన్ని, కుటుంబాలను, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు అమలు చేయాలి. ఫ్యామిలీ ఒక యూనిట్ గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొంది ంచాలి... కనీస అవసరాలు అందించాలి. పథకాలతో పాటు వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి. పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్రభుత్వ విధానాలు, ప్రజల ఆలోచనలు ఉండాలి. సహజ వనరులను రక్షించుకుంటూ ప్రకృతిని కాపాడుకోవాలి. ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరుకు అయ్యేలా చేసి సర్క్యులర్ ఎకానమీకి నాంది పల కాలి. సహజ వనరులను సమర్థ వంతంగా వినియోగించు కోవాలి. అత్యుత్తమ టెక్నాలజీని పాలనకు అనుసం దానించి మెరుగైన సేవలు అందించాలి. ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు టెక్నాలజీని భాగస్వామి చెయ్యాలి. ప్రజల కోసం.. విజన్ రూపొంది ంచుకుని పర్యావరణం దెబ్బతినకుండా చూసుకుంటూ టెక్నాలజీని అనుసం ధానం చేస్తూ పాలన సాగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అందుకే పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యం ఇస్తూ సమన్వయంతో పనిచేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ఆ దిశగా అధికారులు, ఆయా శాఖలు పనిచేయాలి. అని సీఎం సూచించారు.

**ఉత్పత్తులకు విలువ జోడింపే కీలకం**

వివిధ రంగాల్లో రోజువారీగా మారే పరిణామాలకు.. మార్పులకు అనుగుణంగా కార్యక్రమాలు ఉండాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న మార్పుల మేరకు ప్రణాళికలు రూపొందించుకోవాలి. మన ఉత్పత్తులకు విలువ జోడింపు అనేదే కీలకం. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధానమైన అంశం. జీఎస్డీపీ వృద్ధి అయితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించగలం. వివిధ రంగాల్లో ఉత్తమ ఫలితాలు వచ్చేలా కార్యాచరణ చేయాలి. అని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం ఉద్యాన పంటల ద్వారా రూ. 1,26,098 కోట్ల రూపాయల జీవీఏ వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆక్వా అనుబంధ పరిశ్రమ ద్వారా రూ. 1.12 లక్షల కోట్ల మేర జీవీఏ జోడించినట్టు అధికారులు వెల్లడించారు.

**రాష్ట్రంలో మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం**

ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలి. బెటర్ సొసైటీ, బెటర్ లివింగ్ స్టాండర్డ్స్ తీసుకువచ్చేలా ప్రభుత్వ శాఖలు పని చేయాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు ఎలా నిర్దేశిస్తున్నారో పరిశీలించండి. ప్రతీ రంగంలోనూ ఏపీ ముఖ్య భూమిక పోషించాలి. గ్రామస్థాయి నుంచి కుటుంబం వారీగా పర్యవేక్షణ జరగాలి. లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం ఇచ్చే నిధులకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించండి. ప్రతీ కుటుంబం తాలూకు ఆర్థిక, ప్రజారోగ్య వివరాలు నమోదు కావాలి. ఫారెస్టు గ్రీన్ కవర్, ఎయిర్ క్వాలిటీ, తలసరి విద్యుత్ వినియోగం ఇలా అన్ని అంశాలను ఆయా శాఖలు నమోదు చేయాలి. కేవలం ఆదాయం, సంపద సృష్టికి మాత్రమే పరిమితం కావొద్దు. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ప్రతీ విభాగానికీ ఓ ఇండికేటర్**

వివిధ రంగాల్లో ఫలితాలను సాధించేందుకు ఏ ప్రమాణాల్ని నిర్దేశించుకున్నారనేది కూడా కీలకం. ప్రస్తుతం అవేర్ ద్వారా 42 అంశాలను కొలుస్తున్నాం... వివిధ ప్రభుత్వ శాఖలు కూడా ఇదే స్థాయిలో ప్రమాణాలు నిర్దేశించుకుని ఇండికేటర్లు ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్, రవాణా, జలవనరులు, పరిశ్రమలు, స్వచ్ఛాంధ్ర ఇలా అన్ని విభాగాలూ ఇండికేటర్లను నిర్దేశించుకోవటం ద్వారా మెరుగైన జీవన ప్రమాణాల్ని సాధించే అవకాశం ఉంటుంది. ఈ ప్రమాణాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలా ఉందో కూడా ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. ఆగస్టు 15 నుంచి ప్రభుత్వం అందించే 700 సేవలు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచాలి. కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్ధ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి. అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### బనకచర్లపై తెలంగాణవి

## అర్థం లేని అభ్యంతరాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలంగాణలోని కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సాగర్, గౌరవెల్లి, సంగమేశ్వర– బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతులూ లేవని వీటిపై ఏపీ ఎప్పుడూ అభ్యంతరాలు పెట్టకున్నా ఏపీ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ అభ్యంతరాలు వ్యక్తం చేస్తుడటం సబబు కాదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గోదావరి నీటి సద్వినియోగం చేసుకునే విషయంలో తెలంగాణకో ఓ న్యాయం, ఏపీకి ఓ న్యాయం అని, ద్వంద ప్రమాణాలు ఎంతవరకు సమంజసమన్నది తెలంగాణ ఆలోచించాలని సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. గోదావరి నుంచి ఏటా సగటున 3000 టీఎంసీల వరద నీరు సముద్రంలో కలుస్తోందన్నారు. 2025 సీజన్ ఆరంభంలోనే ఇప్పటి వరకూ 813 టీఎంసీల నీరు దిగువన సముద్రంలో కలిసిపోయిందని వెల్లడించారు. ప్రపంచంలోనే 50 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించే అవకాశం ఉన్న నదిగా గోదావరి విశిష్టమైన ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. గోదావరి నదికి దిగువ రాష్ట్రంగా సముద్రంలో కలిసే నీటిని వినియోగించుకునేందుకు ఏపీ సర్వహక్కులూ కలిగి ఉందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. పోలవరం– బనకచర్ల లింకు ప్రాజెక్టుతో సముద్రంలోకి వృధాగా కలిసే జలాలను మాత్రమే రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం ప్రణాళికకు శ్రీకారం చుట్టిందన్నారు.సాగునీటి అవసరాలకు కూడా ఆ నీటిని వినియోగించుకునే అవకాశం ఉందన్నారు.తెలంగాణా సరిహద్దు తర్వాత భద్రాచలం దిగువన ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉన్న శబరి, సీలేరు, తాలిపేరు నుంచి పెద్ద ఎత్తున నీటి ప్రవాహాలు ప్రధాన నదిలో కలుస్తున్నాయన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.ముఖ్యంగా రుతుపవనాల సీజన్ లో నవంబరు వరకూ 100 రోజుల పాటు డిస్ట్రిబ్యూటరీస్ నుంచి గోదావరిలోకి వరద ప్రవాహాలు కొనసాగుతాయని అన్నారు. ఒడిశా నుంచి శబరీ నది కూనవరం వద్ద గోదావరిలో కలుస్తోందని,సీలేరు, పొట్టేరుల నుంచి శబరి ఉపనదికి వచ్చే ప్రవాహాలు భారీగానే ఉంటాయన్నారు.శబరి నుంచి ఏటా దాదావు 270 టీఎంసీల నీటి ప్రవాహం గోదావరిలో కలుస్తోందని తెలిపారు.సీలేరు నుంచి వచ్చే వరద నీటి ప్రవాహం కూడా భారీగానే ఉంటుందన్న విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. గోదావరి నదిపై కాళేశ్వరం ప్రాజెక్టును కట్టుకున్న తెలంగాణా పూర్తిగా ప్రాణహిత నుంచి వచ్చే నీటిని మళ్లించుకుంటోందని మంత్రి ఫరూక్ అన్నారు.కేంద్రం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా కాళేశ్వరం, సీతారామ సాగర్, ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా 296 టీఎంసీలను తెలంగాణా తన అవసరాల కోసం తరలించుకుంటోందని మంత్రి విమర్శించారు.గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగా కలుస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేందుకే పోలవరం–బనకచర్ల లింకు ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించిందని ఈ విషయంపై తెలంగాణ విమర్శలు సరికాదన్నారు.

# సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ

- మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా కొత్త బార్ పాలసీ
- మద్యం పాలసీ అంటే ఆదాయం కాదు... ప్రజల ఆరోగ్యం ముఖ్యం
- ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉండే మద్యం అమ్మకాలతో నష్టం తగ్గించవచ్చు
- మద్యం కారణంగా పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాలి
- బార్లలో కూడా గీత వర్గాలకు 10 శాతం షాపులు : సిఎం చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో... అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు. పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

### దేశంలోనే అత్యధిక సంక్షేమం

## అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ



ప్రకాశం / గిద్దలూరు, ఆగస్టు 04 : దేశంలోనే అత్యధిక సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా బేస్వారిపేట్లో రూ.1.83 కోట్లో చేవ్తున్న వివిధ అభివృద్ధి వ్నులు శంకుస్థావ్న చేశారు. ఆ త్రువాత కొమ్రోలు క్స్నిలో రూ.3.60 కోట్లో నిర్మించ్నున్న 3311 కేవీ స్బ్ స్టేష్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం రాచ్చ మేడంవారి ప్లెలో రూ.3.90 కోట్లో నిర్మించిన 3311 కేవీ విద్యుత్ స్బ్ స్టేష్న్ ను మంత్రులిద్దూ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ..... దేశంలో ఏ రాష్ట్రం ప్రభుత్వం అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. ఫించన్ రూ. 200 నుంచి రూ. 2 వేలకు పెంచినా, రూ.2 వేల నుంచి రూ. 4వేలకు పెంచినా అది టీడీపీ ఘనతే. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నా అమ్మఒడి ఇస్తానని చెప్పి జగన్ మోసం చేశాడు, మేము చెప్పిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం ఇచ్చాము. ఆగస్టు 15 నుంచి మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కూడా త్వరలో ఇస్తాం. రూ.4 వేల కోట్లతో గిద్దలూరు, బనగానపల్లె కు 4 లైన్లు రోడ్డు నిర్మిస్తున్నాం, బేస్తవారిపేట నుంచి ఒంగోలుకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మిస్తున్నాం. సీఎం చంద్రబాబు నాయుడు దర్శి పర్యటన సెట్టింగ్ అని వైసిపి నేతలు మాట్లాడటం సిగ్గుచేటు, చంద్రబాబు నాయుడు ఎర్రటి ఎండలో రెండు గంటలపాటు రైతులు మధ్య గడిపారు, వైసీపీ నేతల కళ్ళకు పొరలు గమ్మి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ప్రకాశం జిల్లాలో గెలిచిన ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు ఏనాడు అసెంబ్లీకి రాలేదు, వారికి ప్రజా సమస్యలు పట్ల చిత్తశుద్ధి లేదు. వెలుగొండ పూర్తికాకుండానే జగన్ జాతికి అంకితం చేసి జిల్లా ప్రజలను మోసం చేశాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అశోక్ రెడ్డి, కందుల నారాయ్ణ రెడ్డి, ఉగ్రన్సింహ్ రెడ్డి, య్రగ్గొండ్పాలెం టీడీపీ ఇన్చార్జ్ ఎరిక్ష్న బాబు, ప్లువురు కూట్మి నేత్లు పాల్గొన్నారు.

# పి.జి.వైద్య విద్య ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్

- 7 క్లినికల్ సబ్జెక్టుల్లో 15%, నాన్ క్లినికల్ సబ్జెక్టుల్లో 30% రిజర్వేషన్
- స్పెషలిస్టుల అవసరాలు, పి హెచ్ సీ వైద్యుల ఆకాంక్షల ఆధారంగా సిఎం నిర్ణయం
- వైద్యరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్



అమరావతిః 2025–26 విద్యా సంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి) వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యుల రిజర్వేషన్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ ప్రతిపా దనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆమోదించారని వైద్యరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ తెలిపారు. 2028–29 సంవత్సరంలో ప్రభుత్వాసు పత్రుల్లో క్లినికల్ మరియు నాన్ -క్లినికల్ స్పెషలిస్టుల అవసరాలను మదింపు చేసి ప్రభుత్వం రిజర్వేషన్ కోటాపై నిర్ణయం తీసుకొంది. దీంతో పాటు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పి హెచ్ సీలు ) పనిచేసే వైద్యుల ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని రిజర్వేషన్ కోటా విషయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైద్యరోగ్య శాఖా మంత్రి తెలిపారు.

**7 క్లినికల్ కోర్సుల్లో 15%రిజర్వేషన్**

2025–26 సంవత్సరంలో జరిగే పి. జి. వైద్య విద్య కోర్సుల్లో జరిగే ప్రవేశాలల్లో 7 క్లినికల్ సబ్జెక్టుల్లో ప్రభుత్వ పిహెచ్ సీ వైద్యులకు 15%రిజర్వేషన్ కల్పించాలని ప్రభు త్వం నిర్ణయించింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనకాలజీ, ఎనస్తీషియా, ఎమర్జెన్సీ మెడి సిన్ మరియు రైడియాలజీ కోర్సుల్లో ఈ మేరకు రిజర్వేషన్ కల్పించారు. మొత్తం 17 కోర్సుల్లో పి. జి ప్రవేశాలు జరుగుతాయి.

**9 నాన్ -క్లినికల్ కోర్సుల్లో 30% రిజర్వేషన్**

ప్రవేశాలు జరిగే మొత్తం 9నాన్ - క్లినికల్ కోర్సులో 30%రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విభాగాలు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, బయో కెమిస్ట్రీ, ఏనాటమీ, ఫిజీయాలజీ, ఫొరెన్సిక్ మెడిసిన్, మైక్రోబ యాలజీ, పాథాలజీ, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్. 1144 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే 2288 వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంత్రిత్వ శాఖ కార్యదర్శి తో కూడిన ఆరుగురు ఉన్నతాధికారుల కమిటీ 2028–29 సంవత్సరంలో స్పెషలిస్ట్ ల అవసరం పై మదింపు చేసి వివిధ విభాగాల్లో అవసరాలను గుర్తిస్తూ నివేదిక ఇచ్చిందని మంత్రి వివరించారు. ఉన్నత విద్య పొందాలనే ప్రభుత్వ వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని అవసరాల కంటే ఎక్కువగా ప్రభుత్వ వైద్యులకు పి.జి కోర్సుల్లో రిజర్వేషన్లు కల్పిం చాలని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రవేటు వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా (ప్రభుత్వ కోటా ) కింద లభించే 50% పి.జి కోర్సుల్లో ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ కోటా మేరకు ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలు లభిస్తాయి. 15%రిజర్వేషన్ ప్రకారం 7 క్లినికల్ విభాగాల్లో 154 సీట్లు, 9 నాన్ -క్లినికల్ విభా గాల్లో 30%రిజర్వేషన్ మేరకు 118 సీట్లు ప్రభుత్వ వైద్యు లకు అందుబాటులో ఉంటాయి. ఈ విధంగా మొత్తం 272 సీట్లను ప్రభుత్వం పీ హెచ్ సి వైద్యులకు కేటాయి ంచింది. 2024–25 విద్యా సంవత్సరంలో జరిగిన పిజి వైద్య విద్య ప్రవేశాల్లో 312 మంది ప్రభుత్వ వైద్యులు ప్రవేశాలు పొందారు.

**వైద్యుల డిమాండ్ కు అంగీకారం**

ప్రభుత్వ వైద్యుల డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరి ంచింది. గతానికి భిన్నంగా మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయ్యేవరకు పజి కోర్సుల్లో ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలను కల్పించాలన్న డిమాండ్ కు ప్రభు త్వం అంగీ కరించింది. ఇప్పటి వరకు.. రెండవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత ప్రభుత్వ వైద్యులకు కేటాయించిన సీట్లలో మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయించేవారు. ఈ సంవత్సరం జరిగే ప్రవేశాల్లో.. మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

### ఆపరేషన్ కుంకీతో

## సరిహద్దు ప్రాంత రైతులకి భరోసా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఆపరేషన్ కుంకీ మొదలయ్యింది. కుంకీ ఏనుగులు ద్వారా చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశాయి. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న అటవీ ఏనుగుల గుంపుని కుంకీలు విజయవంతంగా దారి మళ్లించి అడవిలోకి తరిమికొట్టినట్టు అటవీ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారం ద్వారా తెలియవచ్చిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ తెలిపారు. కృష్ణ, జయంత్, వినాయక అనే కుంకీలు ఆ ఆపరేషన్ లో పాల్గొని అడవి ఏనుగులను పంటల వైపు రాకుండా అడ్డుకుని తిరిగి అడవిలోకి మళ్లించాయని చెప్పారు.. శనివారం రాత్ర నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన ఈ ఆపరేషన్ లో కర్ణాటక నుంచి తీసుకువచ్చిన కృష్ణ అనే కుంకీ ఏనుగు చాలా చురుకుగా పాల్గొన్నట్టు అటవీ అధికారులు తెలియజేశారన చెప్పారు. మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చిందని చెప్పారు. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుంది అనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకి మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు..

# 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

- మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఉచిత బస్సు సూకర్యం
- పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లలో ప్రయాణించేందుకు అవకాశం
- ఐ.డి. ప్రూఫులుగా ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను చూపించాలి
- 6వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో ఆమోద ముద్ర
- రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



అమరావతి : కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ నెల 15 న తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకం అమల్లో ఎటు వంటి లోటుపాట్లు, విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. వారి ఆదేశాల మేరకు ఇటువంటి పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్న కర్ణాటక, తమిళనాడు మరియు తెలంగాణా రాష్ట్రాల్లో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. ఈ నెల 6 వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్ర లభించనుందని మంత్రి తెలిపారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్ధ వంతంగా అమలు పర్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అయితే ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74 శాతం బస్సులు అంటే 6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. తద్వారా ఏడాదికి దాదావు రూ.1,950 కోట్ల వ్యయం అవుతుందన్నారు. ఈ ఏడాది అదనంగా 3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని, వచ్చే రెండేళ్లలో మరో 1,400 ఎలక్ట్రిక్ బస్సులో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. డిమాండుకు తగ్గట్టుగా డ్రైవర్లు, మెకానిక్ ల నియామకాలను కూడా చేపడతామన్నారు.



# అనాథ విద్యార్థులకు పవన్ ఆర్థిక సాయం

● జీతభత్యాల నుంచి ఇవ్వాలని నిర్ణయం ● 42 మందికి అయిదువేల రూపాయల చొప్పున చెక్కులు ● త్వరలో అందించ నున్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

అమరావతిః ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గొప్ప మనసు చాటుకున్నారు. అనాథ విద్యార్థినీ విద్యార్థులకు పవన్ కళ్యాణ్ ఆర్థిక సహాయం అందించనున్నారు. డిప్యూటీ సీఎం పవన్ తనకు అందుతున్న జీతభత్యాల నుంచి పిఠాపురంలో అనాథ విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఈ నెల కూడా చెక్కుల రూపంలో ఆర్థిక సహాయం అందచేయడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. 42 మందికి అయిదువేల రూపాయల చొప్పున చెక్కులను అందజేయనున్నారు. ఈ చెక్కులను జనసేన క్రియాశీలక కార్యకర్తలు బుధవారం పిఠాపురంలో పంపిణీ చేయనున్నారు.

# పాఠశాలల్లో ఆరోగ్య రాయబారులు

**తేదేపా ఎంపీ బాలశౌరి ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ మంత్రి సమాధానం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సోమవారం జరిగిన పార్లమెంట్ సమావేశాలలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ని ఎంపీ బాలశౌరి పాఠశాలల్లో ఆరోగ్య రాయబారులకు పలు ప్రశ్నలు అడిగారు. వాటిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను వివరాలను కూడా సమావేశంలో వివరించాలన్నారు. ముఖ్యంగా బాల్య ఊబకాయాన్ని దృష్టిలో ఉంచుకుని వంటలో 10 శాతం నూనెను తగ్గించాలని ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు ఏదైనా సలహా జారీ చేసిందా మరియు అలా అయితే, దాని వివరాలుబీ విద్యార్థులలో ఊబకాయాన్ని గుర్తించడానికి, తల్లిదండ్రులు తగిన పరిష్కార చర్యలు తీసుకోవడానికి మార్గనిర్దేశం చేయడానికి ఉపాధ్యాయులకు ఏదైనా శిక్షణ ఇవ్వాలని ప్రతిపాదించబడిందా, అలా అయితే, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల వారీగా విద్యార్థి ఆరోగ్య రాయబారులను నియమించిన పాఠశాలల సంఖ్య ఎంత? అని ప్రశ్నించారు. ఇందుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖలో సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం వివరాలు ఇచ్చారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ మార్చి 15, 2025న ప్రైవేట్ పాఠశాలలతో సహా దేశంలోని అన్ని పాఠశాలలకు విద్యార్థుల ఊబకాయాన్ని పరిష్కరించడానికి ఆహారాలలో నూనె వినియోగాన్ని 10% తగ్గించాలని ప్రోత్సహించాలని ఒక సలహాను జారీ చేసింది.నూనె వినియోగాన్ని తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన పెంచడానికి, పాఠశాలలు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, పోషకాహార నిపుణులను ఆహ్వానించాలని మరియు ఆరోగ్యకరమైన ఆహారంపై క్విజ్లు నిర్వహించాలని సలహా సలహా సిఫార్సు చేస్తుంది. ఎకో-క్లబ్ చర్చలు, యోగా మరియు వ్యాయామ సెషన్లు వంటి కార్యకలాపాలు శ్రేయస్సును ప్రోత్సహించడానికి పాఠశాలల్లో నిర్వహించబడవచ్చు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు ఊబకాయాన్ని నిర్వహించడంపై మార్గనిర్దేశం చేయవచ్చు, విద్యార్థులు తక్కువ నూనె వంట, రెసిపీ షేరింగ్ మరియు ఆరోగ్య ట్రాకింగ్ ప్రాజెక్టులలో పాల్గొంటారు. మెరుగైన వంట పద్ధతులు, పోర్షన్ కంట్రోల్ మరియు ప్రాసెస్ చేసిన ఆహారాలను పరిమితం చేయడం సమతుల్య ఆహారాన్ని ప్రోత్సహిస్తుంది.

ఈ ప్రయత్నాలను కొనసాగించడంలో పాఠశాల నిర్వహణ కమిటీలు తల్లిదండ్రులు మరియు సంఘాలను భాగస్వామ్యం చేయవచ్చు. పోషకాహార ఎంపికలను శారీరక దృఢత్వంతో సమలేఖనం చేయడం ద్వారా, స్వస్థ భారత్ యొక్క విస్తృత దృక్పథంలో భాగంగా చురుకైన మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించే 'ఫిట్ ఇండియా ఉద్యమం' ప్రధాన సందేశాన్ని సలహా బలోపేతం చేస్తుంది. విద్యార్థులలో దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలను ప్రోత్సహించడానికి, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ దాని అనుబంధ పాఠశాలలను షుగర్ బోర్డుల ను ఏర్పాటు చేయాలని కోరింది, ఇక్కడ అధిక చక్కెర తీసుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు



అవగాహన కల్పించడానికి జంక్ ఫుడ్, శీతల పానీయాలు మొదలైన అనారోగ్యకరమైన భోజనం ఆరోగ్యకరమైన ఆహార ప్రత్యామ్నాయాలు వంటి ముఖ్యమైన సమాచారాన్ని అందించాలి.ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, మరియు విద్యా మంత్రిత్వ శాఖ సంయుక్తంగా 2020 నుండి ఆయుష్మాన్ భారత్ - స్కూల్ హెల్త్ అండ్ వెల్నెస్ ప్రోగ్రాం ను అమలు చేస్తున్నాయి. దీని కింద, హెల్త్ అండ్ వెల్నెస్ అంబాసిడర్లు గా శిక్షణ పొందిన ప్రతి పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు పోషకాహారం, ఆరోగ్యం మరియు పారిశుధ్యం, ఆరోగ్యంగా పెరగడం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం వంటి 11 అంశాలపై క్రమం తప్పకుండా సెషన్లు నిర్వహిస్తారని మంత్రి తెలిపారు.

## గోవా గవర్నర్‌ను కలిసిన అనంతపురం ఎంపీ

**గవర్నర్‌ను ఘనంగా సన్మానించిన ఎంపీ అంబికా**



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజును అనంతపురం పార్లమెంటు సభ్యుడు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సోమవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల గోవా గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన ఢిల్లీకి చేరుకున్న నేపథ్యంలో ఆయనను న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : రాష్ట్రవ్యాప్తంగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకాలక సంబంధించి దరఖాస్తులను కోరుతున్నట్లు స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అభ్యర్థులు ఈనెల 11వ తేదీ నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను అందించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తులను ఎస్ఎల్పిఆర్బి. ఏపీ. జీవో వి.ఇన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్హతలు ఇతర వివరాలని వెబ్సైట్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీలు 300, ఇతర వర్గాల వారు 600 రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు అక్టోబర్ 5వ తేదీ పరీక్ష ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 5వ తేదీ పేపర్ 1 ఉదయం 10 గటల నుంచి 1:00 వరకు పేపర్ 2 మధ్యాహ్నము రెండున్నర గంటల నుంచి ఐదున్నర గంటల వరకు ఉంటుందని తెలిపారు.



# మళ్లీ రాజకీయాల్లోకి గల్లా జయదేవ్..!

● దేవుడు కరుణిస్తే మళ్లీ తెదేపాలోకి..● రాజ్యసభకు వెళ్లాలనే ఆలోచన ● తెదేపా అధిష్టానంతో చర్చలు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు మాజీ ఎంపీ, అమరరాజా సంస్థల అధిపతి గల్లా జయదేవ్ యూటర్న్ తీసుకున్నారు. గుంటూరు మాజీ ఎంపీ, అమరరాజా సంస్థల అధిపతి గల్లా జయదేవ్ యూటర్న్ తీసుకున్నారు. తన పరిశ్రమ అభివృద్ధి కోసం రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఏడాదిన్నర క్రితం జయదేవ్ ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పట్లో గుంటూరులో భారీ బహిరంగ సభ నిర్వహించిన జయదేవ్ స్నేహితులు అందరినీ పిలిచి విందు ఇచ్చి రాజకీయాల నుంచి వీడ్కోలు తీసుకున్నారు. అయితే ఆ సమయంలోనే భవిష్యత్తులో మళ్లీ అవసరం అనుకుంటే తిరిగి యాక్టివ్ పాలిటిక్స్ కు వస్తానని వెల్లడించారు. కానీ, ఇంత తక్కువ సమయంలో కేవలం ఏడాదిన్నర వ్యవధిలోనే ఆయన మనసు మార్చుకోవడం చర్చనీయాంశం అవుతోంది. తాజాగా కాణిపాకంలో వినాయకుడిని దర్శించుకున్న జయదేవ్ గల్లా.. దేవుడు కరుణిస్తే మళ్లీ టీడీపీలో జాయిన్ అవుతానని ప్రకటించారు. నలుగురికి గాయాలు.. వీడియో వైరల్! తాను తిరిగి టీడీపీలో జాయిన్ అయ్యేందుకు పార్టీ అధిష్టానంతో చర్చిస్తున్నట్లు గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ ప్రకటించారు.

2014లో తొలిసారి ఎంపీగా గెలిచిన జయదేవ్.. 2019లో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ హవా సాగినా, గుంటూరులో మాత్రం తిరుగులేని ఆధిక్యంతో గెలిచారు. అయితే ఏడాదిన్నర క్రితం రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన జయదేవ్.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి మళ్లీ యాక్టివ్ అయ్యారు. అయితే ప్రత్యక్షంగా ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లో ఆయన పాల్గొనకపోయినా, టీడీపీ హైకమాండుకు అందుబాటులో ఉంటూ అన్ని రకాలుగా సేవ చేస్తున్నారని అంటున్నారు. దీంతో ఆయన రాజకీయ పునరాగమనంపై చాలా రోజుల నుంచి చర్చ జరుగుతోంది ఇంతలో ఆయనే స్వయంగా తన రీ ఎంట్రీపై ప్రకటన చేయడం ఆసక్తికరంగా మారింది. రెండు సార్లు ఎంపీగా పనిచేసిన జయదేవ్.. ఈ సారి రాజ్యసభకు వెళ్లాలని అనుకుంటున్నట్లు మీడియాకు వెల్లడించారు. 'దేవుడు కరుణిస్తే మళ్లీ రాజకీయాలకు వస్తా.. రాజ్యసభకు వెళతా' అంటూ ఆయన కాణిపాకంలో ప్రకటించారు.

తన రీ ఎంట్రీపై టీడీపీ అధిష్టానంతో సంప్రదింపులు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా, జయదేవ్ తిరిగి టీడీపీలో యాక్టివ్ అవ్వడంపై ఎవరికీ పెద్దగా అభ్యంతరం కాదని అంటున్నారు. ఆయన ఖాళీ చేసిన స్థానంలో ప్రస్తుతం గుంటూరు ఎంపీగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే జయదేవ్ కు మళ్లీ పార్లమెంటుకు పోటీచేసే ఆలోచన లేదని, అందుకే రాజ్యసభ సభ్యత్వాన్ని ఆశిస్తున్నారని అంటున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్

**రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా**



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పెద్ద ఎత్తున స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ప్రధానంగా ద్విచక్ర వాహనాల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.సోమవారం నుంచి ఈ స్పెషల్ డ్రైవ్ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈనెల 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కు వ్యతిరేకంగా, 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు అధిక స్పీడుపై, 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు హెల్మెట్ వినియోగంపై, 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు బ్లాక్ స్పాట్ గుర్తింపు ఆయా ప్రాంతాల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలను ఈ నెల నాలుగవ తేదీ నుంచి 31వ తేదీ వరకు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న ఆప్కాబ్

● సహకార వ్యవస్థను మరింత శక్తివంతం చేసి..ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే లక్ష్యం
● సాంకేతిక ప్రగతితో సహకార బ్యాంకుల సేవలను ప్రజలతో మమేకం చేసే దిశగా అడుగులు ● ఘనంగా ఆప్కాబ్ 62వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ● ముఖ్య అతిథిగా హజ రైన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆప్కాబ్ రాష్ట్రంలోని సహకార రంగాన్ని బలోపేతం చేస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నాడి వంటి సేవలందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. విజయవాడలో గవర్నర్ పేటలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ 62వ స్థాపన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా ప్రయోజనం పొందుతున్న రైతులకు, మహిళా సమాఖ్యలకు, యువతకు, సహకార సంఘాల సభ్యులకు, అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు త్తనాలు, ఎరువులు, పెట్టుబడుల కోసం సకాలంలో రుణాలు అందిస్తూ, వ్యవసాయ అభివృద్ధికి ముఖ్య భుజంగా ఆస్కాబ్ నిలుస్తోందని తెలిపారు. సహకార వ్యవస్థను మరింత శక్తివంతం చేసి, ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ బ్యాంకు వ్యవస్థ పట్ల ప్రభుత్వం సంపూర్ణ నిబద్ధతతో ఉందని, సాంకేతిక ప్రగతితో సహకార బ్యాంకుల సేవలను మరింత ప్రజలతో మమేకం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. డీసీసీబి, పిఏసిఎస్, ఆప్కాబ్లు వంటి సంస్థలు కమర్షియల్ బ్యాంకులు రాని గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నాయని కొనియాడారు.

**పేద వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ**

గ్రామాల్లో పేదవారికి ఆర్థిక తోడ్పాటు ఇవ్వడం, వారి అభివృద్ధికి ఆప్కాబ్ వ్యవస్థ ఎంతో దోహదం చేసిందన్నారు. ఈ విషయాన్ని మనందరం గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ఒకప్పుడు కేంద్రంలో ఈ వ్యవస్థకి వీడిగా మంత్రిత్వ శాఖ ఉండేది కాదని, 2014లో మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ శాఖ యొక్క విలువలను తెలుసుకొని ఒక ప్రత్యేకమైనటువంటి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాలు వ్యవసాయం, కోపరేటివ్ అని ఈ రెండు రంగాలను అభివృద్ధి చేయాలంటే ఆర్థికంగా వారికి సహాయం చేయాలని, ఆర్థికంగా సహాయం చేయాలంటే ఆప్కాబ్ చాలా ముఖ్యమైనటువంటి వ్యవస్థగా రూపుదిద్దుకోందని తెలిపారు. ఒకప్పుడు రుణాలు ఇవ్వడానికి మాత్రమే ఉపయోగించుకునే ఆప్కాబ్ నేడు రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందిస్తూ మరొక ముందడుగు వేసి మెడికల్ షాపులు, పెట్రోల్ బంకులు నిర్వహణ వలన ఈ వ్యవస్థ బోలోపేతానికి చాలా ఎక్కువగా కృషి చేస్తున్నామని అన్నారు.

**విజనరీ నేత చంద్రబాబుతోనే టెక్నాలజీ సాకారం**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడైనా సరే టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలు చేయాలన్నా, సరికొత్త టెక్నాలజీని ప్రజలకు పరిచయం చేయాలంటే విజనరీ నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అమలు జరిగిందన్నారు. గతంలో పేదవాడికి సహాయపడినటువంటి ఈ వ్యవస్థకు జవాబుదారీతనం లేక, సరైన రికార్డ్స్ లేకపోవడం వల్ల పలు అవినీతి కార్యకలాపాలు జరిగాయని, అందుకే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ మూడు వ్యవస్థల్ని కంప్యూటరైజేషన్ చేయాలని నిర్ణయం తీసుకుని సీఎంగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే పీఏసీఎస్ లను కంప్యూటరైజేషన్ చేయడం జరిగిందన్నారు. కమర్షియల్ బ్యాంక్స్ అన్నీ కూడా నేడు కంప్యూటరైజేషన్ అయిన కారణంగా మనం ఎందుకు చేయలేకపోతున్నామని భావించి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ మహాయజ్ఞాన్ని పూర్తిచేసామన్నారు. ప్రస్తుతం జరుగుతున్నటువంటి ఆడిటింగ్ పని పూర్తవ్వగానే ఆన్లైన్లో ట్రాన్సాక్షన్స్ అదే విధంగా కొత్తగా మెంబర్స్ ను చేర్చుకునే కార్యక్రమాన్ని డీసీసీబీ, పీఏసీలు మొదలుపెట్టాలని సూచించారు. ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా ఒక మెంబర్ గా సొసైటీలో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.



**డ్రాక్రా గ్రూప్ లావాదేవీలు జరిగేలా ప్రత్యేక చర్యలు**

రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక భరోసాను ఇచ్చేందుకు డ్వాక్రా వ్యవస్థని సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టారని నేటికి ఆ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందన్నారు. దేశానికి ఒక ఆదర్శవంతమైనటువంటి వ్యవస్థగా తయారు చేసి, దాదాపుగా కోటి మంది మహిళలు ఈ వ్యవస్థలో భాగస్వామ్యులుగా ఉంటూ 42 వేల కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని తెలిపారు. అయితే ఈ లావాదేవీలు ఎక్కువగా ప్రైవేట్ బ్యాంక్స్ లో జరుగుతున్నాయని, ఆప్కాబ్ బ్యాంకులలో మరింత వేగంగా ట్రాన్స్ఫర్స్ అయ్యేలా, డ్రాక్రా లావాదేవీలు జరిగేలా చర్యలు చేపట్టేందుకు సీఎం చంద్రబాబు తో మాట్లాడి ప్రణాళిక రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ బ్యాంక్ ల కంటే తక్కువగా మహిళలకు తక్కువ వడ్డీకి రునాలు అందేలా పూర్తిస్థాయిలో కృషి చేద్దామని అన్నారు. అందరం కలిసికట్టుగా ఈ రంగాన్ని పూర్తిగా ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సేవలు రాష్ట్ర అభివృద్ధిలో అమూల్యమైనవని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ జీ వీరాంజనేయులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ బీ. రాజశేఖర్, ఆర్పీఎస్ అమర్ బాబు, ఆప్కాబ్ ఎండీ శ్రీనాథ్ రెడ్డి , నాబార్డ్ సీజీఎం గోపాల్ , జిల్లాల డిసిసిబి చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

## దివి సీమ గాంధీ మండల వెంకట కృష్ణారావు

● ప్రజల గుండెల్లో ఆతనిది శాశ్వత స్థానం ● ఆయనతో కలిసి తాను ఎమ్మెల్యేగా పని చేయటం నా అదృష్టం ●శతజయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించిన సీఎం చంద్రబాబు
● లైట్ హౌస్ ఇన్‌ది స్ట్రామ్ పుస్తకం ఆవిష్కరణ




అమరావతి : ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశానని.. కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దివి సీమ గాంధీగా మండల వెంకట కృష్ణారావు ప్రజల గుండెల్లో ఉండిపోయారన్నారు. మండల వెంకట కృష్ణారావుతో కలిసి తాను ఎమ్మెల్యేగా పని చేశానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా ఆచరించిన వ్యక్తి మండల కృష్ణారావు అని ఆయన పేర్కొన్నారు.ఎందరో మహానుభావులకు నిలయం కృష్ణాజిల్లా అని చెప్పారు. సమాజానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా తనకు వచ్చిన ఇబ్బందిగా భావించి పని చేసిన వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు అని తెలిపారు. విద్య శాఖ మంత్రిగా పని చేసే సమయంలో.. అనేక సంస్కరణలకు మండలి కృష్ణారావు ఆద్యుడని పేర్కొన్నారు.తెలుగు భాషా సంస్కృతికి పని చేసిన వ్యక్తి ఆయన అని చెప్పారు. ప్రపంచ తెలుగు మహాసభలను తెలుగు వారికి పరిచయం చేసిన వ్యక్తి కూడా మండల కృష్ణారావేనని పేర్కొన్నారు. మండల కృష్ణారావు లక్షణాలు కుమారుడు మండల బుద్ధ ప్రసాద్కి కూడా వచ్చాయని ప్రశంసించారు. దేశంలో కుటుంబ వ్యవస్థ ఉన్న ఏకైక దేశం భారత్ అని అన్నారు.అమెరికాలో తెలుగు వారి తలసరి ఆదాయం ఆ దేశం కంటే ఎక్కువ వస్తుందని చెప్పారు. అమెరికాలో ఇండియన్స్కి ఉద్యోగాలు ఇవ్వొద్దంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాత్కాలింగా చెప్పినా.. మనం లేకపోతే వాళ్లకి పనులు జరగవని వివరించారు. మన అవసరాలు వాళ్లకు ఉన్నాయి ఇవి మర్చిపోతున్నారన్నారు.ఒకప్పుడు బిల్ గేట్స్ ఒక మాట అన్నారు... ప్రభుత్వం ఆంక్షలు పెడితే తాను ఇండియా వెళ్లి కంపెనీ పెడతానని చెప్పి.. హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ కంపెనీ స్థాపించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.



# లక్ష కోట్లతో జాతీయ రహదారులు

**రాష్ట్ర రహదారులు, భవనాలు, మౌలిక వసతులు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి.జనార్ధన రెడ్డి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో రానున్న రెండేళ్లలో లక్ష కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణాల పనులను పూర్తి చేయడం జరుగుతుందని రాష్ట్ర రహదారులు, భవనాలు, మౌలిక వసతులు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి.జనార్ధన రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ నెల 2 వ తేదీన కేంద్రమంత్రి నితిన్ గడ్కరి తో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కు ప్రస్తుతం జరుగుతున్న పనులతో పాటు మొత్తం రూ. లక్ష కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రూ.70 వేల కోట్లు పనులు జరుగుచున్నాయని, వాటి సంబందించిన భూసేకరణ, అటవీ క్లియరెన్సుల్లో 80 శాతం మేర టాస్కుఫోర్సు కమిటీ ఇప్పటికే మంజూరు చేయడం జరిగిందన్నారు. దాదాపు 9 జాతీయ రహదారుల విస్తరణ ప్రాజెక్టులను కేంద్రం ప్రకటించడం జరిగిందని, వీటిలో హైదరాబాద్ - విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టు, రూ.6,700 కోట్ల విలువైన హైదరాబాద్ - విజయవాడ (6వరుసలు) ప్రాజెక్టు , రూ.2,600 కోట్ల విలువైన విజయవాడ-మచిలీపట్నం (6వరుసలు) ప్రాజెక్టు, రూ.2,605 కోట్ల విలువైన వినుకొండ-గుంటూరు (4వరుసలు) ప్రాజెక్టు, రూ.2,000 కోట్ల విలువైన గుంటూరు- నిజాంపట్నం (4వరుసలు) ప్రాజెక్టు, రూ.4,200 కోట్ల విలువైన బుగ్గ-కైప-గిద్దలూరు (4వరుసలు) ప్రాజెక్టు, రూ. 2,500 కోట్లు విలువైన ఆకివీడు-దిగమర్రు (4వరుసలు) ప్రాజెక్టు, రూ.4,200 కోట్లు విలువైన పెడన-లక్ష్మీపురం (4వరుసలు) ప్రాజెక్టు మరియు రూ.1,182 కోట్లు విలువైన ముద్దనూరు-కడప (4వరుసలు) ప్రాజెక్టు ఉన్నట్లు మంత్రి తెలిపారు. వీటికి సంబందించి డిపిఆర్ లను త్వరలో రూపొందించి కేంద్రానికి నివేదించనున్నన్నామన్నారు.

2019 - 2024 మధ్య గత ప్రభుత్వం పోతూపోతూ రూ. 2300 కోట్ల బకాయిలు మా ప్రభుత్వంపై భారం పెట్టడం జరిగిందని, తమ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే రూ. 922 కోట్ల బకాయిలు కాంట్రాక్టర్లకు పార్టీలకు అతీతంగా చెల్లించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా రూ. 861 కోట్లతో గత సంవత్సరం నవంబర్ లో గుంతల రహిత రహదారుల మిషన్కి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాదాపు 171 నియోజకవర్గాల్లో 20,000 కి.మీ రహదారులు గుంతల రహిత రహదారులుగా మార్చడము జరిగిందన్నారు. మరమ్మత్తులకు ప్రాధాన్యత నిస్తూ ప్లాన్ పథకం మద్దతుతో రహదారుల అభవృద్ది పనులను చేపట్టడం జరిగిందన్నారు. ప్లాన్ పథకం కిందరూ. 600 కోట్లు ఖర్చు చేసి, 128 నియోజకవర్గాల్లో 1433 కి.మీ కేటగిరీ రహదారుల అభివృద్ది చేపట్టామని, ఈ పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అదే విధంగా నిధుల కింద రూ. 400 కోట్లతో 114 నియోజకవర్గాల్లో 1250 కి.మీ రహదారుల నిర్మాణ పనులకు సంబందించి టెండర్లు ప్రక్రియ పూర్తిచేసి పనులను కుడా ప్రారంభించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిన 87 రహదారుల పనులను రూ. 1680 కోట్లతో మళ్లీ ప్రారంభించడం జరిగిందన్నారు. వీటిలో ఇప్పటి వరకు రూ. 637.76 కోట్ల విలువైన పనులను పూర్తి చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది డిసెంబర్ కు అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవడము జరిగిందని, ఆ దిశ గా ముందుకు వెళ్తున్నామన్నారు. రాయలసీమ ప్రాంతాన్నిరతనానసీమగా అభివృద్ది పర్చేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్న డెంగ్యూ జ్వరాలు !

అమరావతిః వర్షాకాలం అంటేనే సీజనల్ వ్యాధులు భయపెడుతుంటాయి. వర్షాలతో కొత్త నీరు రాక, దోమల కారణంగా ప్రజలు ఎక్కువగా వ్యాధుల బారినపడుతుంటారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఇప్పటికే పలు ఆసుపత్రుల్లో అధికారికంగా వందల కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా హైదరాబాద్ పరిధిలో అత్యధిక కేసులు నమోదవుతున్నట్లు నిర్ధారణ అయింది.దోమ కాటువల్ల వచ్చే డెంగ్యూ జ్వరం సోకితే అప్రమత్తత చాలా అవసరం అంటున్నారు నిపుణులు. డెంగ్యూ వ్యక్తులు సరైన వైద్య పరీక్షలు చేయించుకుని, సమయానుకూలంగా చికిత్స తీసుకోవాలని చెబుతున్నారు. డెంగ్యూ జ్వరం ఎడిస్ ఈజిప్టి అనే దోమ కాటు ద్వారా వ్యాపించే వైరల్ ఇన్ఫెక్షన్. ఈ దోమలు ఎక్కువగా ఉదయం, సాయంత్రం సమయంలో దాడి చేస్తాయి. ఈ దోమలు నీరు నిల్వ ఉన్న స్థలం, చెత్త, డ్రైనేజీ ప్రాంతాల్లో ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. డెంగ్యూ జ్వరం సాధారణ జ్వరంతో పాటు తీవ్రమైన డెంగ్యూ హెమరాజిక్ ఫీవర్గా మారే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.. ఇది ప్రాణాంతకమవుతుంది కాబట్టి, తగు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచిస్తున్నారు. డెంగ్యూ జ్వరం సోకిన తర్వాత నాలుగు నుంచి 10 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. ఇందులో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పి, కళ్ల వెనుక నొప్పి, చర్మంపై దద్దుర్లు, వాంతులు, వికారం వంటి లక్షణాలు కనిపిస్తాయి. లక్షణాలు కనిపించిన వారు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని కోరుతున్నారు.డెంగ్యూ నిర్ధారణకు ఎన్ ఎస్ 1 యాంటిజెన్ టెస్ట్, ఐజిఎం యాంటీబాడీ టెస్ట్ చేయిస్తారు. ఓఆర్ ఎస్ వంటి ద్రవణాలు తీసుకుంటూ ఉండాలి. వైద్యుల సలహా మేరకు జ్వరం, నొప్పి ఉన్నప్పుడు సూచించిన మాత్రలు తప్పనిసరిగా వాడాలి.

# పల్నాడులో పెరిగిన ఆర్థిక నేరాలు

● స్మార్ట్ మోసాలతో నష్టపోతున్న సామాన్యులు
● తాజాగా రూ.70 కోట్లతో వ్యాపారి పరారీ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పల్నాడు జిల్లా ఆర్థిక నేరాలకు కేంద్రంగా మారుతోంది. చిట్ఫండ్ కుంభకోణాలు, దొంగ బంగారం మోసాలు, నెట్వర్క్ బిజినెస్ దోపిడీలు, యానిమేషన్ స్కామ్లు, ఇన్వెస్ట్మెంట్ ప్రామిస్ల పేరుతో కోట్ల రూపాయలు ఎగగొట్టే సంఘటనలు ఇక్కడ సర్వసాధారణంగా మారాయి. ఈ నేరాల బాధితుల్లో సామాన్య కార్మికుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు ఉన్నారు. అయితే ఈ మోసాలను అరికట్టడంలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం విఫలమవుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**యానిమేషన్ స్కామ్**

జిల్లాలో యానిమేషన్ కుంభకోణం మరో ఆందోళనకర అంశం. నరసరావుపేటలోని ఓ యానిమేషన్ కంపెనీ, అధిక లాభాల వాగ్దానంతో సుమారు 150 కోట్ల రూపాయల పెట్టుబడులను సేకరించింది. ఈ స్కామ్లో సామాన్యులతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు కూడా నష్టపోయారు. ఈ కేసులో ప్రధాన నిందితులు పరారీలో ఉన్నారని, పోలీసులు ఇప్పటివరకు కేవలం 10శాతం మొత్తాన్ని మాత్రమే రికవరీ చేయగలిగారని తెలుస్తోంది. ఈ స్కామ్ కారణంగా నరసరావుపేటకు చెందిన ఓ వ్యాపారి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లాను కలవరపరిచింది.

**దొంగ బంగారం కేసులు**

పల్నాడు జిల్లాలో దొంగ బంగారం కేసులు అనేకం నమోదవుతున్నాయి. నరసరావుపేట, పిడుగురాళ్లలో దొంగలు నకిలీ బంగారాన్ని తక్కువ ధరకు విక్రయిస్తామని చెప్పి, వ్యాపారులను మోసం చేస్తున్నారు. పిడుగురాళ్లలో ఓ గోల్మాల్ వ్యాపారి ఈ విధంగా 50 కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసినట్లు గుర్తించారు. 2024-25లో జిల్లాలో దాదాపు 30కి పైగా దొంగ బంగారం కేసులు నమోదైనట్లు పోలీసు రికార్డులు తెలియజేస్తున్నాయి. బాధితులు న్యాయం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, నిందితులు పరారీలో ఉండటంతో పురోగతి కనిపించడం లేదు.

**ప్రభుత్వ నిర్లక్ష్యం**

ఈ ఆర్థిక నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం, పోలీసు శాఖలు తీవ్రంగా విఫలమవుతున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. ఆన్లైన్ నెట్వర్క్ బిజినెస్లను నియంత్రించేందుకు సమర్థవంతమైన చట్టాలు, అమలు విధానాలు లేకపోవడం ఒక ప్రధాన సమస్య. ఏసీబీ, పోలీసు శాఖలు కొన్ని కేసుల్లో చర్యలు తీసుకున్నప్పటికీ, నిందితులు పరారీ కావడం, రికవరీ జరగకపోవడం వల్ల బాధితులకు న్యాయం దూరమవుతోంది. పల్నాడు జిల్లాలో నెట్వర్క్ బిజినెస్ పేరుతో జరుగుతున్న దోపిడీ మరో ప్రధాన సమస్యగా మారింది. ఆన్లైన్ మల్టీ-లెవెల్ మార్కెటింగ్ (ఎం ఎల్ ఎం) స్కీమ్లు, అధిక రాబడి వాగ్దానాలతో రోజువారీ కూలీలు, చిన్న ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలను ఆకర్షిస్తున్నాయి.

గత మూడేళ్లలో జిల్లాలో 10,000 మందికి పైగా ఈ స్కీమ్లలో పెట్టుబడులు పెట్టి నష్టపోయినట్లు అంచనా ఉంది.2024లో నరసరావుపేట, సత్తెనపల్లి ప్రాంతాల్లో ఇలాంటి ఆత్మహత్యలు 5 నమోదైనట్లు స్థానిక వర్గాల ద్వారా తెలిసింది.గత రెండేళ్లలో జిల్లాలో నమోదైన దాదాపు 1,200 ఆర్థిక నేరాల కేసుల్లో కేవలం 15శాతం కేసుల్లో మాత్రమే నిందితులకు శిక్ష పడినట్లు తెలిసింది. చిట్ఫండ్ కుంభకోణాలు, దొంగ బంగారం మోసాలు, నెట్వర్క్ బిజినెస్ దోపిడీలు జిల్లా ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. బాధితులకు న్యాయం చేయడంతో పాటు, ఆన్లైన్, ఆఫ్లైన్ మోసాలను అరికట్టేందుకు సమర్థవంతమైన చట్టాలు,వాటిని కఠినంగా అమలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# డైలమాలో ట్రంప్!

ప్రపంచ వాణిజ్య రంగంలో అనేక మార్పులు జరుగుతున్న సమయంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. ట్రంప్ తీసుకున్న తాజా దిగుమతి సుంకాల విధానం వలన ప్రపంచ దేశాలు కలవరం చెందుతున్నాయి. అమెరికా లో స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ట్రంప్ విదేశాల నుండి వచ్చే వస్తువులపై అధిక సుంకాలను విధించినాబీఇది కేవలం ఆర్థిక విధానమే కాక, ఇతర దేశాలపై ఒత్తిడి తేవడానికి ట్రంప్ అవలంబిస్తున్న వ్యూహంగా కూడా కనిపిస్తోంది. ఈ చర్యలు చాలా దేశాలపై ప్రభావం చూపడంతో పాటు, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితిని కలిగించాయి. చైనా, మెక్సికో, జర్మనీ, భారత్ వంటి దేశాలపై ట్రంప్ ప్రభుత్వం భారీ సుంకాలు విధించడం వలన ప్రపంచ వాణిజ్య సంబంధాలు సంక్లిష్టమయ్యే అవకాశం ఉంది. . స్వదేశీ పరిశ్రమల రక్షణ కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు, అంతర్జాతీయ స్థాయిలో ఒత్తిడి, వాణిజ్య యుద్ధాల భయాలను పెంచాయి. అమెరికా ఒంటరిగా నిలబడటం కష్టమైన పరిస్థితిగా మారింది.

అయితే, ఈ విధానాలు ట్రంప్కి కూడా ఒక పెద్ద డైలమాగా మారాయి. అమెరి కాలో ట్రంప్ సుంకాల విధానంపై అభిప్రాయాలు రెండు వర్గాలుగా విభజిం పబడ్డాయి. ఒకవైపు, ఆయన దేశీయ పరిశ్రమలకు మద్దతుగా, ఉ ద్యోగాలను కాపాడటానికి, అమెరికన్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగం పునరుత్థానం చెందాలనే లక్ష్యంతో ఈ విధానాలు చాలా మందికి ఆకర్షణీయంగా అనిపించాయి. ముఖ్యంగా, ఇంజినీర్లు, కార్మికులు, తక్కువ పది వేతన ఉద్యోగాలతో ఇబ్బంది పడుతున్న వర్గాలు ట్రంప్ విధానాలను గట్టిగా అనుకూలిస్తున్నారు. వారు విదేశాల నుంచి దిగుమతులపై పన్నులు పెరగడం వలన స్థానిక పరిశ్రమలకు ఉపశమనం కలుగుతుందని భావిస్తున్నారు.కానీ మరోవైపు, పెద్ద వ్యాపారాలు, దిగుమతులపై ఆధారపడిన సంస్థలు, రైతులు, వినియోగదారులు ఈ విధానా లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అధిక సుంకాలు వల్ల దిగుమతుల ధరలు పెరగడంతో, వ్యవసాయ ఉత్పత్తులు, యాంత్రిక వస్తువులు, ఉత్పత్తుల తయారీకి అవసరమైన భాగాలు ఖరీదైనవిగా మారిపోతున్నాయి. దీంతో తాము పొందే లాభాలు తగ్గిపోతున్నాయని, కొంతమందికి ఉద్యోగాల కోత సంభవించిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ట్రంప్కి దేశీయంగా, అలాగే అంతర్జాతీయంగా కూడా ఒత్తిడి పెరిగింది. ప్రపంచ వాణిజ్య సంస్థ ఈ చర్యల పట్ల తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేసింది. స్వేచ్ఛా వాణిజ్యానికి ప్రాధాన్యం ఇస్తూ, దేశాల మధ్య వ్యాపార సంక్లిష్టతలను తగ్గించాలని ప్రయత్నించే ఈ సంస్థ, ట్రంప్ చర్యలు వాణిజ్య యుద్ధాలకు దారితీస్తాయని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను హాని చేసే ప్రమాదముందని హెచ్చరించింది. దేశాల మధ్య సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని, ఒప్పందాలపైనే ఆధారపడాలని డబ్ల్యుటిఓ చెప్పింది.

సుదీర్ఘకాలం నుండి అమెరికాకు బలంగా ఉన్న నమ్మకమైన వాణిజ్య సంబంధా లు ఇప్పుడు సడలిపోవటంతో రాజకీయ, ఆర్థిక పరంగా ఈ పరిస్థితి ట్రంప్కు సవాలుగా నిలిచింది. ఇవి చూస్తే, ట్రంప్ సుంకాల విధానం అంతర్జాతీయంగా సవాలు, అసమర్థతలతో కూడుకున్నదనే స్పష్టమవుతుంది. కానీ ఆయన పక్షాన ఉన్నవారు, ఈ విధానాలు అమెరికా స్వయం పరిపాలన శక్తిని పెంచుతాయని, విదేశాలపై ఆధారపడకుండానే తన పరిశ్రమలను బలోపేతం చేసే దిశగా ఇది సరైన దిశ అని నమ్ముతున్నారు.భారత ప్రభుత్వం ట్రంప్ తాజా దిగుమతి సుంకాలపై పటిష్టంగా స్పందించింది. ఈ విధానాలు భారతదేశ ఆర్థిక వృద్ధికి, ముఖ్యంగా ఎగుమతుల రంగానికి ముప్పుగా ఉంటాయని ప్రభుత్వ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా, ఔషధ ఉత్పత్తులు, సమాచార సాంకేతిక సేవలు, వస్త్ర పరిశ్రమలపై ప్రభావం తీవ్రంగా ఉండొచ్చు. అందువల్ల, భారత ప్రభుత్వం విదేశీ వాణిజ్య విధానాలను పునఃసమీక్షిస్తూ, మరింత వ్యూహాత్మక దృష్టితో ముందుకు పోవాల్సిన అవసరాన్ని గ్రహించింది.

భారత్ తొందరపడకుండా, అంతర్జాతీయ వాణిజ్య వేదికలో బలోపేతం కావడానికి కొన్ని కీలక చర్యలు చేపట్టింది. ఉదాహరణకు, వాణిజ్య ఒప్పందాలు విస్తరించడం, ఇతర దేశాలతో ఉన్న భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, కొత్త మార్కెట్లను అన్వేషించడం మొదలైనవి. అలాగే, దేశీయ పరిశ్రమలకు సహకారం, సాంకేతిక మద్దతు, మినహాయింపులు వంటి విధానాలను పునఃసమీక్షిస్తూ, పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం కల్పించడం జరుగుతోంది.

ట్రంప్ సుంకాల కారణంగా ఇండియా అమెరికా మార్కెట్ లో కొంత ఒత్తిడి ఎదుర్కొంటున్నప్పటికీ, ఇది భారత పరిశ్రమలకు ప్రత్యామ్నాయ అవకాశాలను కూడా తెచ్చిపెట్టింది. ఉదాహరణకి, వియత్నాం, ఫిలిప్పీన్స్ లాంటి దేశాలతో పోలిస్తే, భారత్లో సాంకేతిక శక్తి, ఉత్పాదకత అధికంగా ఉండటంతో భారత కంపెనీలు మరింత గట్టి పోటీదారులుగా నిలవవచ్చు. అయితే, ఇది సాధించ డానికి భారత పరిశ్రమలు నాణ్యత, ధర పరంగా అంతర్జాతీయ ప్రమాణాలు తగిన విధంగా నిలబెట్టుకోవాలి.భారత్ ప్రభుత్వం దీర్ఘకాలంలో స్వదేశీ ఉత్పత్తులను మరింత బలోపేతం చేయడం, విదేశీ ఆధారాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతర్గతంగా వినియోగాన్ని పెంచే విధంగా అనేక పథకాలు అమలు చేస్తున్నారు. అంతేకాదు, రవాణా, మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ఉత్పత్తి ఖర్చులను తగ్గించడం, సరసమైన ధరల్లో ఉత్పత్తులు అందించడం వంటి చర్యలు జోరుగా తీసుకోబడుతున్నాయి.ఈ పరిణామాల వల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ఏ విధమైన దీర్ఘకాలిక ప్రభా వాలు ఉంటాయో అన్న ప్రశ్న కూడా ఉంది. ప్రపంచ వాణిజ్య విపణిలో మార్పు లు, ట్రంప్ విధానాలు, ఇతర దేశాల ప్రతిస్పందనలు బట్టి, భారత్కి కొత్త అవకాశాలు కూడా తలెత్తే అవకాశం ఉంది. అయితే, ఈ అవకాశాలను సద్విని యోగం చేసుకోవడానికి దేశం మరింత గట్టి వ్యూహాలతో ముందుకు సాగాలి.

ట్రంప్ సుంకాల విధానం దీర్ఘకాలంలో అమెరికాకు భారీ నష్టాన్ని కలిగించే అవకాశం ఉన్నది. మొదట్లో దేశీయ పరిశ్రమలకు కొంతమేర ఉపశమనం కలగవచ్చు, కానీ విదేశీ భాగస్వాములతో సన్నిహిత సంబంధాలు దెబ్బతినడం, వాణిజ్య యుద్ధాల వాతావరణం ఏర్పడటం వంటి పరిణామాలు అమెరికా ఆర్థిక వ్యవస్థను కాలక్రమేణా బలహీన పరుస్తాయి. దిగుమతులపై అధిక సుంకాలు పెట్టడం వలన ఉత్పత్తుల ధరలు పెరిగి వినియోగదారుల వ్యయం పెరుగుతుంది, తద్వారా వినియోగంలో కుదింపు, ఆర్థిక వృద్ధిలో మందగింపు వస్తుంది. అంతర్జాతీయంగా అమెరికా విశ్వసనీయత తగ్గి, వాణిజ్య ఒప్పందాల నుంచి విడిచిపోవడం, ఇతర దేశాలు ప్రత్యామ్నాయ మార్కెట్లను అభివృద్ధి చేసుకోవడం వల్ల, అమెరికా ఆర్థిక శక్తి క్షీణిస్తుంది. కొంత వీటి పట్ల మొండితనంతో దూసుకుపోతున్నా,ట్రంప్ కు కూడా కొంత డైలమా ఉంది. మరి ఈ విషయంలో ఎటువంటి వాణిజ్య సమీకరణలు చోటు చేసుకుంటాయో వేచి చూడాల్సిందే!

# న్యాయవ్యవస్థకు గౌరవ సూచికగా మూడు తీర్పులు!



తేజస్వి
హైదరాబాద్

- కోర్టులు చట్టాన్ని అమలు చేస్తూ ప్రజల హక్కులను రక్షించాలి
- తెలంగాణలో పార్టీ మార్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు తీర్పు
- ప్రజ్వల్ రేవన్నపై వచ్చిన అత్యాచార కేసు తీర్పు
- మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిర్దోషులుగా తేల్చిన తీర్పు
- సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చిన ఈ మూడు తీర్పులు

భారతదేశంలో న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి పునాదులాంటిది. భారతదేశంలో న్యాయవ్యవస్థ మన ప్రజాస్వామ్యానికి అతి ముఖ్యమైన భాగం. మనకు న్యాయం అందించడంలో కోర్టులు ప్రధాన పాత్ర పోషిస్తాయి. కోర్టులు చట్టాన్ని అమలు చేస్తూ ప్రజల హక్కులను రక్షించాలి. సమాజంలో న్యాయం లేకపోతే అభివృద్ధి కష్టమే. అందుకే కోర్టుల తీర్పులు ప్రజల జీవితాలపై చాలా ప్రభావం చూపుతాయి .ఇటీవల దేశంలో కొన్ని ముఖ్యమైన కోర్టు తీర్పులు వెలువడ్డాయి. అవి మన న్యాయవ్యవస్థ ఎంత సమర్థంగా పనిచేస్తుందో, ప్రజలకు న్యాయం ఎలా అందిస్తుందో చూపిస్తున్నాయి. ఆ మూడు కీలక తీర్పులు – మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిర్దోషులుగా తేల్చిన తీర్పు, ప్రజ్వల్ రేవన్నపై వచ్చిన అత్యాచార కేసు తీర్పు, తెలంగాణలో పార్టీ మార్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు తీర్పు.

**మాలెగావ్ కేసు:** మహారాష్ట్రలోని మాలేగావ్ పట్టణంలో 2008లో జరిగిన బాంబు పేలుళ్ల కేసులో ఏడుగురు వ్యక్తులను కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో మృతి చెందిన వారు ఆరుగురు కాగా, వంద మందికి పైగా గాయపడ్డారు. ఈ కేసులో ప్రధానంగా ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, లెఫ్టినెంట్ కల్నల్ పురోహిత్ లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. కోర్టు తీర్పు ప్రకారం, పేలుడు జరిగినదే తప్ప, అది ప్రజ్ఞా ఠాకూర్కు చెందిన బైక్పై జరిగినదని నిశ్చయించలేకపోయారు. పురోహిత్ ఉగ్రవాద చట్టం కింద ఆరోపణలు ఎదుర్కొన్నప్పటికీ, వారి ఇంట్లో పేలుడు పదార్థాలు దాచినట్టు నిర్ధారణ కాలేదు.దీనితో ఈ ఇద్దరినీ ,మిగిలినవారిని కూడా కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ప్రజ్ఞా సింగ్ రాజకీయ హోదా ఉన్నప్పటికీ, కోర్టు ఆమెను మినహాయించకుండా వ్యవహరించడమూ న్యాయ సమానత్వానికి నిదర్శనం.

**ప్రజ్వల్ రేవన్న కేసు:** ప్రజ్వల్ రేవన్న కేసు విషయానికి వస్తే, ఆయన జేడీఎస్ పార్టీలో ప్రముఖుడు, మాజీ ప్రధాని దేవెగౌడ గారి మనవడు. ఆయనపై యువతులను [illegible] వాడుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో బాధితుల వాంగ్మూలాలు, వీడియో ఆధారాలు, మరియు ఇతర డిజిటల్ ఆధారాలను విచారణలో సమర్పించడం ద్వారా కేసు బలంగా మారింది. ప్రజ్వల్ రేవన్న పరారీలో ఉన్నప్పటికీ, కోర్టు సీరియస్గా స్పందించి నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. ఇది రాజకీయ శక్తి ఉన్నవారైనా తప్పులను చేయగలరని కాదు, న్యాయం ప్రతి ఒక్కరికీ సమానమని నిరూపించే ఉదాహరణగా నిలిచింది.

ఈ కేసులో ఐటీ శాఖ దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, బాధితు ల వీడియో ఫుటేజీలు లాంటి అంశాలన్నీ కోర్టు పరిగణలోకి తీసుకుంది. ఈ కేసులో బాధితుల సంఖ్య ఎక్కువగా ఉండటం, వారు బయటకు వచ్చేందుకు ధైర్యం చేయడం, ఈ వ్యవహారం అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించడం న్యాయస్థానంపై మరింత ఒత్తిడిని కలిగించాయి. అయినా, న్యాయ వ్యవస్థ బలంగా నిలిచి, రాజకీయ ప్రాబల్యాన్ని పక్కనపెట్టి బాధితులకు న్యాయం చేయడానికి ముందుకు సాగింది. ఈ కేసులో బాధిత మహిళల ధైర్యం, కోర్టు తీర్పుతో వచ్చిన న్యాయం, సమాజానికి ఒక కొత్త ఆదర్శంగా మారింది. ఇది ఇతర బాధిత మహిళలకు భరోసా కలిగించే తీర్పు. "మీరు ధైర్యంగా ముందుకు వస్తే, న్యాయం మీవైపు ఉంటుందంటూ" న్యాయవ్యవస్థ చెప్పినట్టు అయ్యింది. ఇది దేశంలో మహిళా భద్రతపై విశ్వాసాన్ని పెంచుతుంది

**తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు:** తెలంగాణలో 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరిన అంశంపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం. 10వ షెడ్యూల్ ప్రకారం, ఇలా పార్టీ మారడం అక్రమం. ఈ విషయం రాష్ట్ర గవర్నర్ దృష్టికి వెళ్లినప్పటికీ, స్పీకర్ నుంచి చర్యలేవీ లేవు. దీనిపై కాంగ్రెస్ కోర్టును ఆశ్రయించగా, సుప్రీంకోర్టు అసాధారణ వేగంతో స్పందించింది. స్పీకర్ వ్యవహరించే తీరు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తోందని పేర్కొంది.మూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ తీర్పు ప్రామాణికంగా వ్యవహరించాల్సిన బాధ్యతను స్పష్టంగా చూపిస్తుంది.

బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి మారిన ఘటనపై కోర్టు స్పందన ప్రజాస్వామ్యాన్ని రక్షించేలా ఉంది. ఓటర్ల విశ్వాసాన్ని కాపాడే తీర్పు ఇది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే, చట్టం తగిన చర్యలు తీసుకుంటుందని కోర్టు స్పష్టం చేసింది.

**తీర్పుల ప్రభావం** :ఈ మూడు తీర్పులు సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చాయి. న్యాయవ్యవస్థ ఎంత బలంగా పనిచేస్తుందో ప్రజలకు నమ్మకం కలిగింది. ముఖ్యంగా ప్రజ్వల్ కేసులో బాధితులైన మహి ళల కు న్యాయం జరగడం వల్ల, మన దేశంలో మహిళలు తమ హక్కుల కోసం ధైర్యంగా పోరాడగలరన్న ధైర్యం ఏర్పడింది. ఇప్పుడు వారు న్యాయ స్థానాలు తమ పక్షాన నిలుస్తాయన్న నమ్మకంతో ముందుకు వస్తున్నారు.ప్రజాస్వామ్యంలో అధికారం ఉన్నవారు, రాజకీయ నాయకులు చట్టానికి అతీతులే కాదు అన్న నిజాన్ని కోర్టులు గుర్తు చేశాయి. ఎవరైనా తప్పు చేస్తే, వారు ఎక్కడి నుంచి వచ్చిన వారైనా, ఎంత శక్తివంతులైనా శిక్ష తప్పదు అని ఈ తీర్పులు వెల్లడించాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీని మార్చిన విషయాన్ని కోర్టు నిర్దాక్షిణ్యంగా చూసిన తీరు, ప్రజా ప్రతినిధులు బాధ్యతగా ప్రవర్తించాలన్న సంకేతం ఇచ్చింది.

మాలేగావ్ పేలుళ్ల కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు, బాంబు దాడుల కేసుల్లో దర్యాప్తు ఎంత ఖచ్చితంగా ఉండాలో గుర్తు చేసింది. ఆధారాలు, సాక్ష్యాలు, సాంకేతిక పరంగా పరిశీలన చేసి నిందితులపై నిర్ధారణతో ముందుకు వెళ్లే ధోరణిని సూచించింది. భవిష్యత్తులో పోలీస్ శాఖలు, దర్యాప్తు సంస్థలు బాధ్యతతో నడవాల్సిన అవసరం ఉందన్న స్పష్టతను ఈ తీర్పు కలిగించింది.

భారతదేశం లో కోర్టులపై, న్యాయవ్యవస్థపై ఎన్నో ఆరోపణలు, అనుమానాలు వినిపిస్తూ ఉంటాయి. కానీ ఈ మూడు తీర్పులు దేశ న్యాయవ్యవస్థ బలోపేతంగా ఉన్నదనే స్పష్టమైన సంకేతం ఇచ్చాయి. చట్టం ఎదుట ఎవరూ అతీతులు కారని ఈ తీర్పులు స్పష్టం చేశాయి. రాజకీయ శక్తులు ఎంతటి బలంగా ఉన్నా, కోర్టులు సాక్ష్యాధారాల ఆధారంగా మాత్రమే తీర్పు చెప్పగలవని ఇది నిరూపించింది. ఈ తీర్పుల ద్వారా బాధితులకు ధైర్యం కలిగే అవకాశం ఏర్పడింది. న్యాయం కోసం ఎదురుచూసే వారు ఇక నిరాశ చెందాల్సిన అవసరం లేదు అనే ఆశ వెలుగుతోంది.

ఇది కేవలం వ్యక్తిగతంగా న్యాయం జరిగిందనే విషయం మాత్రమే కాదు. ఇది సమాజానికి ఓ సందేశం. నేరం చేసేవారికి మద్దతు ఇచ్చే వ్యవస్థ కాదు న్యాయవ్యవస్థ. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటుకు, న్యాయానికి విలువ కల్పించే శక్తి కోర్టులదేనని ఈ తీర్పులు చెప్పారు. ఇవి న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను మరింత పెంచిన తీర్పులుగా నిలిచిపోయాయి.ఈ తీర్పులు భారత ప్రజాస్వామ్యానికి కొత్త బలాన్ని అందించాయి. భవిష్యత్తులో చట్టం ముందు అందరూ సమానమే అన్న తత్వాన్ని మరింత బలంగా నిలబెట్టాయి. న్యాయం ఆలస్యమవచ్చు కానీ తప్పదు అనే నమ్మకాన్ని మళ్లీ నిరూపించాయి. ప్రజల ఆత్మవిశ్వాసాన్ని పెంచిన ఈ తీర్పులు దేశ న్యాయవ్యవస్థను మరింత శక్తివంతంగా [illegible] తాను సంపన్న

# ఐరాస, డబ్ల్యూటిఓలను నిర్వీర్యం చేస్తున్న ట్రంప్ టారీఫ్ వార్

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

- దాదాపు 70 దేశాల దిగుమతులపై అధిక సుంకాల విధింపు
- ట్రంప్ ప్రతి చర్య స్వార్థపూరిత ధోరణి రుజువులు
- అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచి నిర్ణయాలు తీవ్ర సంచనాలు
- జెనీవాలో జరిగిన డబ్ల్యూటిఓ 30వ సమావేశం లో చర్చోప చర్చలు
- క్రియాశీలత కొరవడిన ఐరాస పేపర్ టైగర్స్ లా నిస్సహాయం

దిగుమతులపై అధిక సుంకాలు విధిస్తున్నట్లు రోజుకో ప్రకటన చేస్తూ, మతి భ్రమించినట్లు అవాకులు చెవాకులు విసురుతున్నారు. అమెరికా చేపట్టే ప్రతి చర్య తన స్వార్థపూరిత ధోరణిని రుజువు చేస్తున్నది. "మా ఇంటికి వస్తే ఏం తెస్తావు, మీ ఇంటికి వస్తే ఏం ఇస్తావు" అన్న చందంగా ఉన్నది నేటి అమెరికా డొనాల్డ్ ట్రంప్ ప్రవర్తన. ఇతర దేశాల నుంచి జరిగే దిగుమతులకు ఆ దేశం విధించే పన్నులను "టారీఫ్స్" లేదా "సుంకాలు"గా పేర్కొంటారు. విదేశీ వస్తువులు అమెరికాలో ప్రవేశించడానికి ఆ దేశం విధించే పన్నుల శాతాన్ని బట్టి ఇరుదేశాల మధ్య వస్తు వాణిజ్యాలు జరుగుతాయి. ఒక దేశ దిగుమతులపై 10 శాతం పన్ను విధించిన సందర్భంలో ప్రతి %వి%10డాలర్లకు %వి%1 డాలర్ పన్నును దిగుమతి చేసుకున్న కంపెనీ లేదా సంస్థ కట్టాల్సి ఉ ఒడడంతో ఆ వస్తువుకు ధర %వి%11 డాలర్లుగా నిర్ణయించడం జరుగుతుంది.

**నామమాత్రంగా, నిస్సహాయంగా నిలుస్తున్న ఐరాస, డబ్ల్యూటిఓ:** డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచి ఆయన మాటలు, కదలికలు, నిర్ణయాలు తీవ్ర సంచనాలుగా, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉంటున్నాయి. నేడు అమెరికా చేస్తున్న "సుంకాల యుద్ధం" లేదా "టారీఫ్ వార్" ప్రారంభం ఒక "అమెరికా విమోచన దినం" లేదా "లిబరేషన్ డే" అంటూ 100 రోజుల ట్రంప్ పాలన సందర్భంగా పిచ్చిపిచ్చి ప్రకటనలు చేస్తున్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ" లేదా "వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటిఓ)"ను నామమాత్రపు సంస్థగా కొట్టిపారేస్తూ, అంతర్జాతీయంగా పరువు తీసుకుంటున్నారు. ప్రపంచ వాణిజ్య అడ్డంకులను అధిగమిస్తూ ఎగుమతులు–దిగుమతులకు ఊతం ఇస్తూ, సుస్థిర అంతర్జాత వాణిజ్య విపణి స్వేచ్ఛను పరిరక్షించాలనే సదుద్దేశంతో 1995లో వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయబడింది. ఇటీవల జెనీవాలో జరిగిన డబ్ల్యూటిఓ 30వ సమావేశం జరగడం, పలు అంతర్జాతీయ వాణిజ్య అంశాలను చర్చించడం జరిగిన విషయం మనకు తెలుసు. డబ్ల్యూటిఓ సంస్థ "చైనా పక్షపాతి"గా పని చేస్తున్నదని ట్రంప్ కూతలు కూస్తున్నారు. నేడు కొనసాగుతున్న ఇజ్రాయిల్–గాజా యుద్ధం, ఉక్రెయిన్–రష్యా భీకర పోరాటం నేపథ్యంలో ఐక్యరాజ్యసమితితో పాటు ప్రపంచ వాణిజ్య సంస్థ కూడా నామమాత్రంగా, క్రియాశీలత కొరవడిన పేపర్ టైగర్స్ వలె నిస్సహాయంగా నిలుస్తున్నాయి.




అత్యంత ఇష్టమైన పదం "సుంకం" లేదా "టారీఫ్" అంటున్నారు షార్ట్ టెంపర్ ట్రంప్. పలు దేశాల దిగుమతులపై 10 శాతం సుంకాలు విధించడమే కాకుండా ఇండియా లాంటి దేశాలపై "రెసిప్రోకల్ టారీఫ్" లేదా "పరస్పర సహకార సుంకాలు" విధిస్తున్నది. రష్యా నుంచి రక్షణ సామాగ్రి, ముడి చమురులతో పాటు ఇతర దిగుమతులు చేసుకోవడాన్ని ఆపి వేయాలని అమెరికా ఇండియాకు సూచిస్తూ, వినని యెడల రెసిప్రోకల్ టారీఫ్స్ విధిస్తామని బెదిరిస్తున్నారు. "అమెరికాను సంపన్న దేశంగా తిరిగి నిలుపుతా" అంటూ వివిధ దేశాలపై (10 నుంచి 41 శాతం వరకు) సుంకాల కత్తులు దూస్తున్నారు. తాజాగా ఇండియా దిగుమతులపై 25 శాతం రెసిప్రోకల్ టారీఫ్ విధించినట్లు ట్రంప్ ప్రకటన చేయడంతో పాటు పాకిస్థాన్ దిగుమతులపై గతంలో విధించిన 29 శాతం సుంకాన్ని 19 శాతం వరకు తగ్గిస్తున్నట్లు తెలిపారు. ఇదే సందర్భంగా 01 ఆగష్టు 2025 నుంచి "హాటెస్ట్ కంట్రీలు" అయిన కెనడాపై 35 శాతం, బ్రెజిల్పై 50 శాతం, స్విట్జర్లాండ్పై 39 శాతం వరకు సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు.

**"మాకు లాభం – మీకు నష్టం" అంటూ అమెరికా నిర్ణయాలు:** డొనాల్డ్ ట్రంప్కు ఇష్టమైన నినాదంగా "సుంకాలతో అమెరికాను అత్యున్నత, సంపన్న దేశం"గా నిలుపుతానంటూ మతిభ్రమించినట్లు దేశంగా నిలవాలని అమెరికా కలలు కంటున్నది. అగ్రరాజ్యం పోకడలు అడుక్కుతినే బిచ్చగాళ్ల వలె, సుంకాల హెచ్చరికల రూపంలో దేశాలను తన ఆదీనంలోకి తెచ్చుకునే చావు తెలివిని ప్రదర్శిస్తున్నట్లు కనిపిస్తున్నది. తాను చేస్తున్న సుంకాల యుద్ధంతో అమెరికాలో ఉత్పత్తుల పెరుగుదల, ఉద్యోగ కల్పన, వాణిజ్య లోటు భర్తీ, పెట్టుబడులు పెంచుకోవడానికి ఉపయుక్తంగా ఉంటాయంటా ట్రంప్ అతి గర్వంగా ప్రకటనలు కుమ్మరి స్తున్నారు. సంపన్న అగ్రరాజ్యంగా అమెరికా నిత్యం స్వార్థమే పరమా వధిగా పావులు కదపడం కొత్తేమీ కాదు. అమెరికా తీసుకునే ప్రతి నిర్ణయం తనకు విజయాన్ని, పరాయి దేశానికి నష్టాన్ని కలిగించే విధంగా "విన్ – లూజ్ (యూఎస్ విజయం. – పొరుగు దేశ అపజ యం)" మంత్రాన్ని జపిస్తున్నది. ఒక అగ్రరాజ్యంగా లోక కళ్యాణానికి ఉపయుక్తంగా విన్ – విన్ (అమెరికాకు లాభం – పొరుగు దేశానికి లాభం) పరిస్థితులను కల్పించాల్సి ఉన్న తరుణంలో "విన్ – లూజ్ "నిర్ణయాలను అతి తెలివిగా ప్రయోగిస్తున్నది.

**ప్రపంచ నాయకుడిగా ట్రంప్కు 44 శాతం అమోదం, 50 శాతం అసమ్మతి:** అమెరికా నేడు అన్ని దేశాలను వినియోగదారుడిగా వ్యాపార దృష్టితో చూస్తున్నది. తన ప్రయోజనాలే ఊపిరిగా, అల్పాదాయ దేశాల నుంచి సహితం లాభం పొందడానికి సిద్ధంగా ఉన్నది. ప్రపంచ దేశాల నుంచి రక్తాన్ని పీల్చే జలగ వలె అమెరికా అవతరించింది. అంతర్జాతీయ విపణిలో చులకనై పోతున్నది. మానవత్వాన్ని, ప్రపంచ శాంతిని మరిచి తన లాభమే బ్రహ్మసూత్రంగా పావులు కదుపుతున్నది. ట్రంప్ ప్రకటించిన సుంకాల అస్త్రం తనకే కీడును చేయనుందని కూడా నిపుణు లు అంచనా వేస్తున్నారు. అందువల్లనే కాబోలు ఇటీవల ప్రకటించిన ప్రపంచ ప్రజాదరణ కలిగిన నాయకుల జాబితాలో ట్రంప్ 8వ స్థానంలో నిలుస్తూ, 44 శాతం ప్రజల ఆమోదాన్ని 50 శాతం అసమ్మతిని మూటగట్టుకున్నారు. అనగా, ఒకవేళ నేడు అమెరికాలో ఎన్నికలే జరిగితే ట్రంప్ ఓటమి ఖాయమని తెలుస్తున్నది.

నేడు అమెరికా చేస్తున్న సుంకాల యుద్ధంతో ప్రపంచ దేశాలన్నీ వ్యతిరేకం కావడం, అమెరికాను ఏకాకిని చేయడం జరిగే అవకాశాలు కూడా లేకపోలేదని నమ్మే ప్రజల సంఖ్య పెరుగుతోంది.

# భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శలు:వాస్తవమా, రాజకీయమా?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థను "డెడ్ ఎకానమీ"గా పేర్కొనడం అంతర్జాతీయ రాజకీయ వేదికపై తీవ్రంగా చర్చనీయాంశమైంది. ప్రపంచ ఆర్థిక రంగంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 5 ట్రిలియన్ డాలర్ల జీడీపీ లక్ష్యంతో దూసుకుపోతున్న భారత్ను ఇలా అవమానకరంగా వ్యాఖ్యానించడం ట్రంప్ రాజకీయ వైఖరిని, అమెరికా–భారత్ సంబంధాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ వ్యాఖ్యల వెనుక ఆధారాలు, ఉద్దేశ్యాలు, వాటి పరిణామా లను విశ్లేషించడం అవసరం.

**ట్రంప్ వ్యాఖ్యల వెనుక ఆధారాలు ఏమిటి? :** ట్రంప్ భారత్ను "డెడ్ ఎకానమీ"గా విమర్శిస్తూ ఎటువంటి ఆధారాలను సమర్పించలేదని విశ్లేషకులు గుర్తిస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థ 2024–25లో 7 శాతం వృద్ధి రేటును అంచనా వేస్తూ, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) లాంటి సంస్థలు సానుకూల దృక్పథాన్ని వ్యక్తం చేశాయి. భారత్లో విదేశీ పెట్టుబడులు 2024లో 600 బిలియన్ డాలర్లకు చేరాయి, డిజిటల్ ఎకానమీ 200 బిలియన్ డాలర్లను దాటింది. ఈ సంఖ్యలు భారత ఆర్థిక వ్యవస్థ బలంగా, డైనమిక్గా ఉందని సూచిస్తాయి. అయితే, ట్రంప్ ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా, భారత్పై 25 శాతం సుంకాలు విధిస్తూ, రష్యాతో వాణిజ్య సంబంధాలను విమర్శిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇది ఆర్థిక వాస్తవాల కంటే రాజకీయ ఒత్తిడి వ్యూహంగా కనిపిస్తోంది.

**రాజకీయ ఉద్దేశ్యాలు:** ట్రంప్ వ్యాఖ్యలు అమెరికా ఆర్థిక రాజకీయాల్లో "అమెరికా ఫస్ట్" విధానం యొక్క ప్రతిబింబంగా కనిపిస్తాయి. భారత్తో వాణిజ్య లోటును తగ్గించాలనే లక్ష్యంతో, అమెరికన్ వస్తువులకు భారత మార్కెట్ను మరింత తెరవాలని ట్రంప్ ఒత్తిడి చేస్తున్నారు. 2018లో భారత ఉక్కు, అల్యూమినియంపై సుంకాలు విధించినప్పుడు కూడా ఇలాంటి వ్యూహాన్నే అనుసరించారు. అయితే, భారత్ ప్రతీకార సుంకాలతో స్పందించి, సమతుల్యతను చూపించింది. ఈసారి, రష్యా–భారత్ వాణిజ్య సంబంధాలను లక్ష్యంగా చేసుకుని, ఇరాన్ నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత కంపెనీలపై ఆంక్షలు విధించడం ద్వారా ట్రంప్ ఒత్తిడిని పెంచారు. ఈ చర్యలు భారత్ను రాజకీయంగా, ఆర్థికంగా ఒత్తిడిలోకి నెట్టి, అమెరికాతో వాణిజ్య ఒప్పందాలకు లొంగమని బలవంతం చేయడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తాయి.

**అంతర్జాతీయ వేదికపై ట్రంప్ కామెంట్స్ :** ట్రంప్ వ్యాఖ్యలు భారత్కు అవమానకరమైనవి మాత్రమే కాక, అంతర్జాతీయ రాజకీయ సంబంధా లను సంక్లిష్టం చేస్తాయి. భారత్, అమెరికా మధ్య రక్షణ, సాంకేతిక, వాణిజ్య రంగాల్లో బలమైన సహకారం ఉంది. ఇండో–పసిఫిక్ వ్యూహంలో భారత్ కీలక భాగస్వామిగా ఉంది. ఇలాంటి సమయం లో,ట్రంప్ మిత్ర దేశాన్ని బహిరంగంగా కించపరచడం అమెరికా విదేశాంగ విధానంలో స్వీయ–విధ్వంసక ధోరణిని సూచిస్తుం ది. భారత విశ్లేషకులు ట్రంప్ చర్యలు అమెరికా–భారత్ సంబంధాలను దెబ్బతీస్తా యని, భారత్ను చైనా, రష్యా లాంటి దేశాలతో మరింత సన్నిహిత సంబంధాల వైపు నెట్టవచ్చని హెచ్చరిస్తున్నారు.

**ట్రంప్ క్షమాపణలు అవసరమా? :** ట్రంప్ వ్యాఖ్యలు ఆధారాలు లేని, రాజకీయ ప్రేరితమైనవిగా కనిపిస్తాయి కాబట్టి, భారత్కు క్షమాపణ చెప్పాలనే డిమాండ్ రావటం సహజం. అయితే, ట్రంప్ గత చరిత్రను పరిశీలిస్తే, ఆయన ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలకు క్షమాపణ చెప్ప డం అరుదు. 2019లో భారత్–పాకిస్తాన్ ఉద్రిక్తతలపై మధ్యవర్తిత్వం చేస్తానని చెప్పినప్పుడు కూడా, భారత్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ట్రంప్ వెనక్కి తగ్గలేదు. ఈ నేపథ్యంలో, క్షమాపణ ఆశించడం కంటే, భారత్ దౌత్యపరంగా గట్టిగా స్పందించడం అవసరం. భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ ఇప్పటికే అమెరికా సుంకాలపై సమీక్షిస్తున్నట్లు ప్రకటించింది, ఇది సరైన దిశలో అడుగు.

**భారత్ స్పందన ఎలా ఉండాలి? :** భారత్కు రెండు మార్గాలు ఉన్నాయి: దౌత్యపరంగా అమెరికాతో చర్చలు జరపడం లేదా ప్రతీకార చర్యలతో స్పందించడం. చరిత్రను గమనిస్తే, 1998లో పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను ధైర్యంగా ఎదుర్కొన్న భారత్, ఈసారి కూడా సమతుల్య వైఖరిని అవలంబించవచ్చు. అమెరికన్ ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలు విధించడం, రష్యా, చైనా, యూరోపియన్ యూనియన్తో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడం ద్వారా భారత్ తన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని ప్రదర్శించవచ్చు. అంతర్జాతీయ మీడియా వేదికలపై భారత ఆర్థిక వృద్ధి గణాంకాలను బలంగా వినిపించడం కూడా అవసరం.చివరిగా... ట్రంప్ "డెడ్ ఎకానమీ" వ్యాఖ్య ఆధారరహితమైన, రాజకీయ ఉద్దేశ్యంతో చేసినదిగా కనిపిస్తుంది. ఇది భారత్కు అవమానకరమే కాదు, అమెరికా–భారత్ సంబంధాలకు హానికరం. ట్రంప్ క్షమాపణ చెప్పడం ఆశించడం కంటే, భారత్ తన ఆర్థిక బలం, దౌత్య శక్తితో స్పందించాలి. ప్రపంచ ఆర్థిక వేదికపై భారత్ యొక్క ఆవిర్భావం ఆపలేనిది, ట్రంప్ లాంటి విమర్శలు దానిని ఆపలేవు. ఈ సందర్భంలో, భారత్ తన స్వాభిమానాన్ని, ఆర్థిక స్థిరత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

# బిజినెస్

## జిగ్లీ 'హ్యాపీ పెట్స్ డే'తో పెట్ బంధానికి ఘన

జిగ్లీ సంస్థ నిర్వహించిన రెండో 'ఇంటర్నేషనల్ హ్యాపీ పెట్స్ డే' దేశవ్యాప్తంగా ఘనంగా జరిగింది. 2200కిపైగా పెట్లు మరియు వారి పేరెంట్స్ ఈ వేడుకలో పాల్గొన్నారు. పెట్ ఫ్రెండ్‌షిప్ డే నేపథ్యంలో నిర్వహించిన ఈ వేడుక, పెట్ ప్రేమను ప్రోత్సహించడమే కాకుండా, బాధ్యతాయుత పెట్ పెరగడాన్ని కూడా పురస్కరించుకుంది. ఈ సందర్భంగా రూ. 3 లక్షలు జిగ్లీ ఫౌండేషన్‌కు దానం చేయడం ద్వారా జంతు సంక్షేమానికి మద్దతు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో 'జిగ్లీ కాయిన్స్' అనే ఇండస్ట్రీలోనే తొలి ఓమ్నిచానల్ లాయల్టీ ప్రోగ్రామ్ ప్రారంభించారు. ప్రతి ₹100 ఖర్చుపై ₹1 విలువైన ఒక కాయిన్ పొందే అవకాశం వినియోగదారులకు లభిస్తుంది. అలాగే, జిగ్లీ లైఫ్‌స్టైల్, అవ్‌లోర్, ఫర్ ప్రో లాంటి ఇన్-హౌస్ బ్రాండ్ క్రింద ప్రత్యేక పెట్ ఉత్పత్తులను ఆవిష్కరించారు. ఇందులో వెట్ ఫుడ్, యాక్ చ్యూస్, ట్రావెల్ మ్యాట్స్, గ్రూమింగ్ టూల్స్ వంటివి ఉన్నాయి.

వివిధ గేమ్స్, ఫ్యాషన్ షోలు, ఫోటోబూత్‌లు, ప్రొఫెషనల్ పెట్ ఫోటోగ్రఫీ వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున ఆకర్షించాయి. 'ఓ మేరే యారా' పాటతో వేడుకకు ప్రత్యేక శోభ అందింది. ఈ వేడుకలో 150కు పైగా పెట్ ఇన్‌ఫ్లుయెన్సర్లు పాల్గొన్నారు. 'ఇన్‌ఫ్లుయెన్సర్ ఆఫ్ ది ఇయర్', 'ఇన్‌ఫ్లుయెన్సర్ ఆఫ్ ఎంపథీ', 'పెట్స్ గాట్ టాలెంట్' వంటి అవార్డులు ప్రదానం చేశారు.




## కాన్వా ఇండియా 'దిల్ సే, డిజైన్ తక్' రెండవ ఎడిషన్

కాన్వా ఇండియా 'దిల్ సే, డిజైన్ తక్' రెండవ ఎడిషన్‌ను ప్రారంభించింది. ఈ ప్రచారంలో కుటుంబం నుండి కార్యాలయాల వరకు ప్రతి ఒక్కరిలో ఉన్న సృజనాత్మకతను ప్రదర్శిస్తూ, భావోద్వేగాలు మరియు సాంస్కృతిక మూలాలను ప్రాముఖ్యతనిచ్చే కథలతో ముందుకొస్తుంది. ప్రముఖ నటుడు దలీప్ తాహిల్ నటించిన 'జాదూ దాదు' కథ, కుటుంబ సంబంధాలను క్రియేటివ్ డిజైన్‌తో ఎలా మలచుకోవచ్చో చూపిస్తుంది. మల్టీలింగ్వల్ రూపాంతరాలు ప్రచారాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి చేర్చేలా చేశాయి. ప్రచారంలో భాగంగా త్వరలో విడుదల కానున్న రెండవ కథనంలో మిలెనియల్ మేనేజర్ అలియా మరియు ఆమె జెన్-జెడ్ సహచరులు సియా మధ్యలో ఉన్న తరం తేడాలను క్యాన్వా ఎలా కలిపిందో చూపించనుంది. వీటితో పాటు, క్యాన్వా వినూత్న టూల్స్ అయిన మ్యాజిక్ డిజైన్, మ్యాజిక్ మీడియా వంటివి ఎలా ఉపయోగించాలో ప్రదర్శించడంలో సహాయపడుతున్నాయి. భారతదేశంలోని నాల్గవ అతిపెద్ద మార్కెట్‌గా అభివృద్ధి చెందిన భారత క్యాన్వా, దేశవ్యాప్తంగా డిజైన్‌ను ప్రతి ఒక్కరి గుండెల్లోకి తీసుకెళ్లేందుకు ఈ ప్రచారాన్ని వినియోగిస్తుంది.

## వివో వై400 5జి - శక్తివంతమైన, స్టైలిష్ స్మార్ట్‌ఫోన్ విడుదల




వివో తన తాజా స్మార్ట్‌ఫోన్ వై400 5జి ను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. ఈ ఫోన్ 6000 ఎంఏహెచ్ బ్యాటరీ, 90వా ఫ్లాష్ ఛార్జ్, మరియు ఐపి68/ఐపి69 వాటర్ డస్ట్ రెసిస్టెన్స్‌తో వస్తుంది. ఇది 6.67-అంగుళాల ఎఫ్‌హెచ్‌డి+ 120హెర్ట్జ్ అమోలెడ్ డిస్ప్లేను కలిగి ఉంది. ఎయిర్ ట్రాన్స్‌లేషన్, సర్కిల్ టు సర్చ్, డాక్యుమెంట్ స్కాన్ వంటి ఏఐ ఫీచర్లు యువతకు మరింత సరళమైన జీవనశైలిని అందించేందుకు రూపొందించబడ్డాయి. వెట్-టచ్ మోడ్, అండర్‌వాటర్ ఫోటోగ్రఫీ, ఏఐ ఫోటో ఎన్హాన్స్ వంటి వినూత్న ఫీచర్లతో ఇది అందరినీ ఆకట్టుకుంటోంది. స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 2 5 జి ప్రాసెసర్, 8 జిబి ం 8 జిబి ఎక్స్‌టెండెడ్ ర్యామ్, 256జిబి స్టోరేజ్, 50ఎంపి సోనీ ప్రధాన కెమెరా, మరియు 32 ఎంపి సెల్ఫీ కెమెరాతో ఈ ఫోన్ అత్యుత్తమ పనితీరును అందిస్తుంది. డిజైన్ పరంగా గ్లామ్ వైట్ మరియు ఆలివ్ గ్రీన్ రంగులలో అందుబాటులో ఉండే ఈ ఫోన్ ధరలు రూ.21,999 (128జిబి) మరియు రూ.23,999 (256జిబి). ఆగస్ట్ 7 నుంచి ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, వివో స్టోర్‌లు మరియు రిటైల్ షాపుల్లో అందుబాటులో ఉంటుంది. ప్రీబుకింగ్ ద్వారా క్యాష్‌బ్యాక్, ఈఎంఐ, టిడబ్ల్యుఎస్ 3ఇ ఎఎన్‌సి ఆఫర్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

## వార్షిక సేల్ 2025: హోమ్ డెకర్ ప్రత్యేక రాయితీలు



హైదరాబాదులోని ది పర్పుల్ టర్టిల్స్, బెరురు మరియు ఊర్జా సంస్థలు కలిసి వార్షిక సేల్ 2025 ప్రకటించాయి. లైటింగ్, ఫర్నిచర్, హోమ్ యాక్సెంట్లు మరియు గార్డెన్ డెకర్‌పై 30% రాయితీ అందుబాటులో ఉంది, కొన్ని ఎంపిక చేసిన ఉత్పత్తులపై 50% వరకు తగ్గింపు లభిస్తుంది. ఈ రిటైల్ సేల్ ఆగస్ట్ 7 నుండి 10 వరకు జూబ్లీహిల్స్‌లోని రోడ్ నం. 45, మస్సాబ్ నగర్‌లో ఉన్న ది పర్పుల్ టర్టిల్స్ - బెరురు షోరూంలో జరుగుతుంది. ఆన్‌లైన్ కొనుగోళ్లకు ఆగస్ట్ 11 నుండి 13 వరకు www.thepurpleturtles.com, www.beruru.com మరియు www.oorjaa.in వెబ్‌సైట్లలో ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఇంటి అందాన్ని పెంచే శాశ్వతమైన డిజైన్‌లను ఈ సేల్‌లో మరింత తక్కువ ధరకే పొందవచ్చు.

## జులైలో మారుతీ సుజుకి అమ్మకాలు 1.8 లక్షలు

మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ జులై 2025లో మొత్తం 1,80,526 యూనిట్లు విక్రయించినది ప్రకటించింది. ఇందులో 1,40,570 యూనిట్లు దేశీయంగా, ఇతర ఓఈఎమ్ లకు 8,211 యూనిట్లు మరియు 31,745 యూనిట్లు ఎగుమతులుగా ఉన్నాయి. చిన్న కార్ల (ఆల్టో, ఎస్-ప్రెస్సో) అమ్మకాలు తగ్గగా, కాంపాక్ట్ సెగ్మెంట్ (బలెనో, స్విఫ్ట్, వాగన్‌ఆర్ తదితరాలు) అమ్మకాలు మెరుగయ్యాయి. మిడ్-సైజ్ మోడల్ సియాజ్ అమ్మకాలు గత ఏడాదితో పోలిస్తే తగ్గిపోయాయి.

యుటిలిటీ వాహనాలు (బ్రెజ్జా, ఎర్టిగా, గ్రాండ్ విటారా తదితరాలు) అమ్మకాలు 52,773 యూనిట్లుగా నమోదయ్యాయి. ఎకో వాన్ అమ్మకాలు 12,341గా ఉండగా, కమర్షియల్ వాహనంగా సూపర్ క్యారీ 2,794 యూనిట్లు విక్రయమయ్యాయి. మొత్తం దేశీయ అమ్మకాలు (పివి ం ఎల్‌సివి ం ఓఇఎమ్) 1,48,781గా నమోదవ్వగా, ఎగుమతులు భారీగా పెరిగి 31,745 యూనిట్లు అయ్యాయి. ఏప్రిల్-జులై కాలానికిగాను మొత్తం అమ్మకాలు 7,08,387గా ఉండగా, గత ఏడాది ఇదే కాలంలో 6,96,909గా ఉన్నాయి.

## చెన్నైలో మాక్సివిజన్ 10 కొత్త కంటి ఆసుపత్రులు



భారతదేశంలో ప్రముఖ కంటి చికిత్సా సంస్థగా నిలిచిన మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్ చెన్నై నగరంలో 10 కొత్త సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రులను ప్రారంభించింది. ఈ విస్తరణ కోసం సంస్థ రూ.100 కోట్లు పెట్టుబడిని కేటాయించింది. చెన్నైతో పాటు తమిళనాడు రాష్ట్రంలోని పలు పట్టణాలు, జిల్లాల్లో ఆధునిక కంటి సేవలను అందించడమే లక్ష్యంగా మాక్సివిజన్ పని చేస్తోంది. ఇప్పటికే మధురై, తిరుచ్చి, తంజావూరు, కుంభకోణం వంటి ప్రదేశాల్లో మాక్సివిజన్ ఆసుపత్రులు పనిచేస్తున్నాయి.

చెన్నైలో తొలిసారిగా మాక్సివిజన్ ఎస్ఐఎల్‌కే ఎలెటా అనే నొప్పిలేని, బ్లేడ్ రహిత లేజర్ విజన్ కరెక్షన్ టెక్నాలజీని పరిచయం చేసింది. ఇది ఫ్లాప్‌లెస్ టెక్నిక్‌గా ఉండి, కంటికి కోత లేకుండా చికిత్సను అందించడమే కాకుండా, రోగులు త్వరగా కోలుకునేలా చేస్తుంది. డ్రై-ఐ వంటి సమస్యలు తగ్గే అవకాశాలు ఉన్న ఈ విధానం, కంటి చికిత్స రంగంలో కీలకమైన పురోగతిగా భావించబడుతోంది.

## రివర్సల్ క్లారిటీ: రిలయన్స్ ఇన్‌ఫ్రా వివరణ ఇచ్చింది

రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ తనపై వచ్చిన మీడియా కథనాలపై స్పందిస్తూ, రూ.10,000 కోట్ల నిధుల మళ్లింపుకు సంబంధించిన అసత్య ప్రచారం జరుగుతోందని స్పష్టం చేసింది. కంపెనీ ప్రకారం, వాస్తవిక ఎక్స్‌పోజర్ సుమారు రూ.6,500 కోట్లు మాత్రమేనని, ఈ వివరాలు గత నాలుగేళ్లుగా ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్‌లో స్పష్టంగా పేర్కొన్నామని తెలిపింది. ఇదే విషయాన్ని కంపెనీ 2025 ఫిబ్రవరి 9న ప్రజలెదుట ఉంచిందని వెల్లడించింది. ఈ మొత్తం రికవరీ కోసం, రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో నిర్వహించిన తప్పనిసరి మధ్యవర్తిత్వ ప్రక్రియలో పూర్తి పరిష్కారం కుదిరిందని, మొత్తం రికవరీపై సెటిల్మెంట్ బాంబే హైకోర్టులో సమర్పించబడిందని వివరించారు. అదనంగా, శ్రీ అనిల్ అంబానీ గత మూడు సంవత్సరాలుగా రిలయన్స్ ఇన్‌ఫ్రా బోర్డులో లేరని (మార్చి 2022 నుంచి) స్పష్టంగా పేర్కొన్నారు.

## లాభాల్లో ముగిసిన సూచీలు..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలుబీ మెటల్, ఐటీ, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా జులై నెలకు సంబంధించి అమెరికా జాబ్స్ డేటా ఊహించిన దానికంటే తక్కువగా వచ్చింది. దీంతో అమెరికా ఫెడ్ సెప్టెంబర్‌లో వడ్డీ రేట్లలో కోత విధిస్తుందన్న అంచనాలు మన మార్కెట్లలో జోష్ నింపాయి. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే ఆ మేర అక్కడి బాండ్లపై రాబడి తగ్గడంతో పాటు, డాలర్ కూడా బలహీన పడుతుంది. ఇది భారత్ వంటి వర్ధమాన మార్కెట్లకు లాభించే అంశం. ఈ క్రమంలోనే మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4.5 లక్షల కోట్లు పెరిగి రూ.449 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 80,765.83 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,599.91) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,093.19 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 418.81 పాయింట్ల లాభంతో 81,018.72 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 157.40 పాయింట్ల లాభంతో 24,722.75 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.70గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టాటా స్టీల్, బీఈఎల్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.84 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3406 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఏఐ శతాబ్దంలో పియర్సన్-హెచ్సీఎల్‌టెక్ భాగస్వామ్యం




పియర్సన్ మరియు హెచ్‌ఎల్సీటెక్‌లు మల్టీ-ఈయర్ భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం, అభ్యాసం, నైపుణ్యాల అభివృద్ధి, ఉద్యోగానికి సిద్ధత వంటి అంశాల్లో వేగవంతమైన మార్పులను తీసుకురావడానికి లక్ష్యంగా పెట్టుకుంది. రెండూ కలిసి, ఏఐ ఆధారిత అభ్యాస పద్ధతులను అభివృద్ధి చేయాలని సంకల్పించాయి.

హెచ్‌ఎల్సీటెక్ యొక్క జెన్‌ఏఐ, ఏఐ ఫోర్స్, మరియు కెరీర్ షేపర్ ప్లాట్‌ఫారాల సాయంతో పియర్సన్, అభ్యాస ప్రోగ్రాములు, మూల్యాంకనాలు మరియు ఉద్యోగ విశ్లేషణలను మెరుగుపరచనుంది. ఇది విద్యారంగం, సంస్థలు మరియు ప్రభుత్వ విభాగాలలో భవిష్యత్ ఉద్యోగాల కోసం ప్రజలను సిద్ధం చేయడంలో దోహదపడుతుంది.

ఇక హెచ్‌ఎల్సీటెక్ సంస్థలో పియర్సన్ టూల్స్‌ని వినియోగించనున్నారు. ఇందులో క్రెడ్లీ ఆధారిత ధృవీకృత సర్టిఫికెట్లు, ఫైతమ్ ఏఐ ప్లాట్‌ఫారమ్ ద్వారా ప్రతిభా అభివృద్ధి, కెరీర్ పురోగతి వంటి అంశాలుంటాయి. మూడు వ్యూహాత్మక మార్గాల్లో భాగస్వామ్యం సాగుతుంది: ఉత్పత్తుల వేగవంతమైన అభివృద్ధి, ఏఐ ల్యాబ్‌తో కొత్త ఉత్పత్తుల అభివృద్ధి మరియు నైపుణ్యాలపై సుదీర్ఘ దృష్టితో ప్రతిభా రూపకల్పన.

పియర్సన్ మరియు హెచ్‌ఎల్సీటెక్ ఈ భాగస్వామ్యంతో ప్రపంచవ్యాప్తంగా విద్యా రంగాన్ని ఆధునీకరించేందుకు సిద్ధమయ్యాయి. ఉద్యోగులు ఏఐ మార్పులకు తగినట్లు తయారయ్యేలా చేయడం, సంస్థలకు నైపుణ్యాల పెట్టుబడిలో స్పష్టత ఇవ్వడం, తద్వారా విజయవంతమైన కెరీర్‌లు నిర్మించడమే లక్ష్యం. ఇది ఇద్దరి వ్యూహాలను ముందుకు నడిపే కీలక మెట్టు.

## ఫోన్‌పే ఆఫ్‌లైన్ భాగస్వామ్యంతో మర్చంట్ బలోపేతం ప్రారంభం



ఫోన్‌పే సంస్థ, భారతదేశ మర్చంట్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడానికై 'ఆఫ్‌లైన్ భాగస్వామి కార్యక్రమం'ని ప్రారంభించింది. ఇందులో పిఓఎస్, ఇఆర్‌పి, వెండింగ్ మెషీన్లు, కియోస్క్‌ల సేవలందించే ప్రొవైడర్లు పాల్గొనవచ్చు. వీరు తమ క్లయింట్లను ఫోన్‌పే ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్స్‌కు సూచించి ప్రత్యేక రెఫెరల్ కమీషన్లు పొందగలుగుతారు.

ఈ కార్యక్రమం ద్వారా భాగస్వాములు తమ క్లయింట్లకు సమగ్ర బిల్లింగ్ మరియు డిజిటల్ పేమెంట్స్ పరిష్కారాలను అందించగలుగుతారు. దీంతో వ్యాపారుల రోజువారీ కార్యకలాపాలు సులభతరం అవుతాయి. అదే సమయంలో భాగస్వాములపై వ్యాపారుల నమ్మకం పెరుగుతుంది, ఎందుకంటే వారు వారి అవసరాలను బాగా అర్థం చేసుకునే భాగస్వాములుగా మారతారు.

ఫోన్‌పే యొక్క ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్స్‌ను వినియోగదారులు వేగంగా అమలు చేయవచ్చు. ఇందులో డైనమిక్ క్యూఆర్ కోడ్‌లు, ఇంటిగ్రేటెడ్ పిఓఎస్ పరికరాలు, ఎస్ఎంఎస్ ద్వారా పంపే పేమెంట్ లింక్‌లు ఉన్నాయి. ఇవన్నీ వ్యాపార కస్టమర్లకు సౌకర్యవంతమైన చెల్లింపు అనుభవాన్ని కలిగిస్తాయి.

ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే సర్వీస్ ప్రొవైడర్లు ప్రత్యేక వెబ్‌పేజీని సందర్శించవచ్చు లేదా ఇమెయిల్ ద్వారా నమోదు కావచ్చు. వారి ఆన్‌బోర్డింగ్‌కు ఫోన్‌పే సహాయం అందిస్తుంది. ఈ ప్రోగ్రామ్‌తో ప్రొవైడర్లు, తమ సేవల పరిధిని విస్తరించడంతో పాటు, లక్షలాది మర్చంట్లకు డిజిటల్ పేమెంట్ పరిష్కారాలు అందించే అవకాశాన్ని పొందుతారు.

## హైదరాబాద్‌లో స్టెర్లింగ్ రిజర్వ్ బి7 మాయాజాల ప్రారంభం



అలైడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ (ఎబిడి) సంస్థ, స్టెర్లింగ్ రిజర్వ్ బి7 అనే తన ప్రసిద్ధ విస్కీని మరింత మెరుగైన రుచితో, నూతన బ్లెండ్‌తో హైదరాబాద్ మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. భారతీయుల అభిరుచులలో చోటుచేసుకుంటున్న మార్పును దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ సెమీ ప్రీమియం విస్కీ, మృదువైన మరియు సమతుల్య రుచి అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా ఉంది.

ఈ బ్లెండ్ ప్రమోషన్ భాగంగా, 'బి7 మ్యాజిక్ బార్ టూర్' పేరుతో హై ఎనర్జీ ప్రచారం ప్రారంభమైంది. ఇది పాప్-అప్ బార్‌లు, స్ట్రీట్ మ్యాజిషియన్ల ప్రదర్శనలు, అద్భుత అనుభవాలతో వినియోగదారులను ఆకట్టుకుంటోంది. 'సో స్మూత్, మస్ట్ బి మ్యాజిక్' అనే థీమ్‌తో కొనసాగుతున్న ఈ ప్రచారం ద్వారా వినియోగదారులకు మాయాజాలపు అనుభూతిని కలిగించే ప్రయత్నం జరుగుతోంది.

హైదరాబాద్, సంప్రదాయాలకూ ఆధునికతకూ సమతుల్యత కలిగిన నగరంగా ఈ ప్రచారానికి సరిగ్గా సరిపోయింది. బ్రాండెడ్ బార్ అనుభవాలు, ప్రత్యక్ష మ్యాజిక్ ప్రదర్శనలు, ప్రత్యేకమైన కమ్యూనిటీ ఇంటరాక్షన్లతో వినియోగదారులలో ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నారు. ఎస్‌ఆర్బి7 మూడు ముఖ్య స్తంభాలపై ఆధారపడింది: వినూత్నత, నాణ్యత మరియు స్థానిక సంస్కృతికి అనుగుణత.

ఇప్పటికే మహారాష్ట్ర, కోల్‌కతాలలో విజయవంతమైన ప్రచారానికి హైదరాబాద్ కొనసాగింపుగా మారింది. విస్కీ మార్కెట్లో పెరుగుతున్న ప్రీమియం డిమాండ్‌కు అనుగుణంగా ఎస్‌ఆర్బి7 తెలంగాణలో ₹880కి, ఆంధ్రప్రదేశ్‌లో ₹750కి లభిస్తోంది. మారుతున్న భారతీయ రుచికి తగ్గట్లు ఈ మృదువైన బ్లెండ్, రుచి, సంప్రదాయాల మేళవింపుతో కొత్త తరం విస్కీ ప్రియులకు ప్రత్యేక ఆకర్షణగా మారుతోంది.

## ఆకాశ్ ఆంథే 2025: విద్యార్థులకు భారీ స్కాలర్‌షిప్లు



ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎఇఎస్ఎల్), 16 ఏళ్ల విజయాన్ని జరుపుకుంటూ, 9వ నుండి 12వ తరగతి విద్యార్థుల కోసం ఆంథే 2025ను ప్రారంభించింది. ఈ సవాలుపూర్వక పరీక్ష ద్వారా రూ.250 కోట్ల విలువైన స్కాలర్‌షిప్లు మరియు రూ.2.5 కోట్ల నగదు బహుమతులు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు క్లాస్-రూమ్, ఆకాశ్ డిజిటల్, ఇన్విక్టస్ కోర్సులకు అర్హత సాధించవచ్చు.

నూతనంగా 'ఆకాశ్ ఇన్విక్టస్ ఏస్ టెస్ట్' కూడా ప్రారంభించి, 8 నుండి 12వ తరగతి విద్యార్థులకు జెఇఇ అడ్వాన్స్‌డ్ సన్నాహాకోసం స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నది. ఈ జాతీయ స్థాయి పరీక్షలు ఆగస్టు 24, 31, సెప్టెంబర్ 7న ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు విధానాల్లో నిర్వహించబడతాయి.

గత ఏడాది ఆంథే పరీక్షలో 10 లక్షల మంది పాల్గొని కొత్త రికార్డు సృష్టించిన సందర్భంలో, నీట్ యుజి, జెఇఇ మెయిన్ %డ% అడ్వాన్స్‌డ్ టాప్ ర్యాంకర్లలో చాలామంది ఈ పరీక్ష ద్వారా తమ ప్రయాణం ప్రారంభించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా విద్యార్థులకు నాణ్యమైన, సమగ్ర, ఫలితాలకేంద్రీకృత విద్యను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

[illegible] https://anthe.aakash.ac.in/home ద్వారా లేదా ఆకాష్ సెంటర్ల వద్ద చేసుకోవచ్చు. పరీక్షలు అక్టోబర్ 4-12 వరకు నిర్వహించబడతాయి. ఎఇఎస్ఎల్ సీఈఓ శ్రీ దీపక్ మెహ్రోత్రా ప్రకారం, ఆంథే 2025 విద్యార్థులను రేపటి సమస్యల పరిష్కారకులుగా తీర్చిదిద్దేందుకు ఒక మైలురాయిగా ఉంటుంది.

## కేఎల్ డీమ్డ్ 'స్కిల్ పాలావర్' హ్యాకథాన్ ప్రారంభం



కేఎల్ డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం తన స్కిల్ డెవలప్‌మెంట్ విభాగం ద్వారా బి.టెక్, బీసీఏ, ఎంసీఏ విద్యార్థుల కోసం "స్కిల్ పాలావర్" ప్రాజెక్ట్-ఆధారిత లెర్నింగ్ హ్యాకథాన్‌ను విజయవంతంగా ప్రారంభించింది. ఇది తరగతి గది అధ్యయనం మరియు పరిశ్రమ అవసరాల మధ్య అంతరాన్ని తగ్గిస్తూ, ప్రొఫెషనల్ ఎలెక్టివ్‌లు, పరిశ్రమకు అనుగుణమైన నైపుణ్య కోర్సులతో మూడు దశల కార్యక్రమంగా రూపొందించబడింది.

మొదటి దశ "లెర్నథాన్"లో 1,650 మంది విద్యార్థులు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, వర్చువల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, మల్టీఫిజిక్స్ సిమ్యులేషన్ ఛాలెంజ్‌లలో పాల్గొన్నారు. ఈ దశలో పరిశ్రమ నిపుణులు విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించి, వాస్తవ-ప్రపంచ సమస్యల పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో సహాయపడ్డారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రామకృష్ణారావు, స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ. శ్రీనాథ్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పి.ఎస్. వర్మ తదితరులు నేతృత్వం వహించారు. ఇది విద్యార్థులను పరిశ్రమకు సిద్ధం చేయడానికి, సహకారంతో కూడిన వాస్తవ సమస్యల పరిష్కార సామర్థ్యాలను పెంపొందించడానికి కీలకంగా నిలుస్తుంది. ఆగస్టు 2025లో స్కిల్ పాలావర్ కార్యక్రమంలోని మరో రెండు దశలు జరుగనున్నాయి. ఇది విద్యా-పరిశ్రమ అనుసంధానాన్ని బలోపేతం చేస్తూ, విద్యార్థులకు ప్రాక్టికల్, పరిశ్రమ-సంబంధిత నైపుణ్యాలు అందించే ఒక పరివర్తనాత్మక వేదికగా నిలుస్తుంది. ఈ సందర్భంగా కేఎల్ డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం, స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ. శ్రీనాథ్ మాట్లాడుతూ, "స్కిల్ పాలావర్ అనేది స్వీయ-నిర్దేశిత అభ్యాసం, సహకారం, మరియు వాస్తవ-ప్రపంచ సమస్య-పరిష్కార సామర్థ్యాలను పెంపొందించే ఒక పరివర్తనాత్మక వేదిక. ఇది విద్యార్థులను గ్రాడ్యుయేషన్ పూర్తి కాకముందే పరిశ్రమకు సిద్ధంగా ఉండేలా చేస్తుంది" అని అన్నారు.

## హోండా గ్రేట్ ఫెస్ట్ ప్రారంభం - ఆఫర్లు, కొత్త టెక్




హోండా కార్స్ ఇండియా తన వార్షిక 'ది గ్రేట్ హోండా ఫెస్ట్' ప్రచారాన్ని ప్రారంభించింది. ఫెస్టివల్ సీజన్‌ను పురస్కరించుకుని అమేజ్, సిటీ, ఎలివేట్ మోడళ్లపై ఆకర్షణీయమైన ఆఫర్లు, ఫైనాన్స్ స్కీమ్‌లు అందుబాటులో ఉన్నాయి. అలాగే, హోండా ఎలివేట్ మరియు అమేజ్ కార్ల కోసం 360ి సరౌండ్ విజన్ కెమెరా సొల్యూషన్‌ను కొత్తగా పరిచయం చేశారు. ఈ టెక్నాలజీ డ్రైవింగ్‌లో భద్రతను పెంచే లక్ష్యంతో తీసుకురాబడింది. ప్రత్యేకంగా ఎలివేట్ మోడల్‌లో 'ఎలైట్ ప్యాక్'ను సైతం లాంచ్ చేశారు, ఇందులో 360ి కెమెరా మరియు 7 రంగుల అంబియంట్ లైటింగ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ ప్రత్యేక ఫెస్టివ్ ఆఫర్లు హోండా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని అధీకృత డీలర్‌షిప్‌లలో పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటాయి. హోండా కార్లకు ప్రసిద్ధి గల డిజైన్, ఫ్యూయల్ ఎఫిషియెన్సీ, భద్రత మరియు విశ్వసనీయతతోపాటు ఇప్పుడు నూతన సాంకేతికతను కూడా జతచేయడం ద్వారా కంపెనీ వినియోగదారులకు మరింత విలువను అందించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రీ-ఒన్డ్ కార్ల కోసం హోండా ఆటో టెర్రస్ ద్వారా క్వాలిటీ కార్లు మరియు ట్రస్ట్‌తో కూడిన సేవలను కూడా అందిస్తోంది.

## సామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్7 డిమాండ్‌తో స్టాక్ అవుట్



సామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్7 భారతదేశంలో విశేషంగా ప్రాచుర్యం పొందుతూ, కొన్ని ప్రధాన మార్కెట్లలో ఇప్పటికే స్టాక్ అవుట్ అయింది. కేవలం 48 గంటల్లో 2.1 లక్షల ప్రీ-ఆర్డర్లు నమోదయ్యాయని కంపెనీ తెలిపింది. నోయిడాలోని తయారీ కేంద్రంలో ఉత్పత్తిని వేగవంతం చేస్తుండగా, ఆన్‌లైన్ మరియు రిటైల్ ప్లాట్‌ఫారమ్‌లపై డిమాండ్ పెరుగుతున్నట్లు కంపెనీ పేర్కొంది. పిల్లలు, వృద్ధులు సహా టెక్ ప్రేమికులందరినీ ఆకట్టుకునే విధంగా రూపొందించిన ఈ స్మార్ట్‌ఫోన్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్, 200 ఎంపి కెమెరా, మల్టీ టాస్కింగ్‌కు సహాయపడే వన్ యుఐ 8, కొత్త టైటానియం డిజైన్, గూగుల్ జెమిని లైవ్ ఇంటిగ్రేషన్ వంటి అత్యాధునిక ఫీచర్లను కలిగి ఉంది. దీని డిజైన్ చరిత్రలోనే అత్యంత తేలికగా ఉండటం, అధిక స్థాయిలో గట్టిగా ఉండే గ్లాస్, అల్యూమినియం రేఖలు, మరియు నీటి డ్రెస్ ఫ్లెక్స్ హింజ్‌తో పటిష్టత కలిగి ఉండడం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్లను ప్రధాన ప్రవాహంలోకి తీసుకువచ్చే సూచనలుగా నిలుస్తోంది.

## సిమంధర్-బెకర్ భాగస్వామ్యం: గ్లోబల్ అకౌంటింగ్‌లో కొత్త దశ




సిమంధర్ ఎడ్యుకేషన్ భారతదేశంలో ప్రఖ్యాత బెకర్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రత్యేక భాగస్వామ్యంతో, భారత్‌లో సీపీఏ మరియు సిఎంఎ పరీక్షల కోసం బెకర్ కోర్సులను అందించేది సిమంధర్ మాత్రమే. ఈ ఒప్పందం ద్వారా భారత విద్యార్థులకు ఏఐ ఆధారిత స్టడీ టూల్స్, ప్రత్యక్ష బోధన తరగతులు, కస్టమైజ్డ్ స్టడీ ప్లానర్లు, మెంటార్‌షిప్ మరియు కెరీర్ ప్లేస్‌మెంట్ అవకాశాలు లభిస్తాయి.

2020 తర్వాత భారత్‌లో సీపీఏ ల సంఖ్య 450% పెరగడం వల్ల, అంతర్జాతీయ స్థాయిలో అర్హత కలిగిన అకౌంటెంట్ల అవసరం పెరుగుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకుని సిమంధర్-బెకర్ భాగస్వామ్యం దేశవ్యాప్తంగా, ముఖ్యంగా టియర్-2, టియర్-3 పట్టణాలలో కూడా విద్యార్థులకు గ్లోబల్ అకౌంటింగ్‌లో ప్రావీణ్యం సాధించే అవకాశాలను విస్తరిస్తోంది. ఈ భాగస్వామ్యం విద్యార్థులకు కేవలం పరీక్ష పాస్ చేయడం మాత్రమే కాక, ప్రొఫెషనల్ ప్రపంచంలో నాయకత్వం వహించే సామర్థ్యం కలిగిన నైపుణ్యాలను అందిస్తుంది.

## హైదరాబాద్ కాస్కేడ్స్ ప్రాజెక్ట్‌కు వెల్ ప్లాటినం గుర్తింపు

హైదరాబాద్‌లో ప్రారంభమైన ది కాస్కేడ్స్ నియోపోలిస్ ప్రపంచంలోనే అతిపెద్ద మరియు భారత్‌లో ఏకైక వెల్ వి2 ప్రీ-సర్టిఫికేషన్ పొందిన రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌గా గుర్తింపు పొందింది. ఇంటర్నేషనల్ వెల్ బిల్డింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఐడబ్ల్యుబిఐ) అందించే ఈ సర్టిఫికేషన్ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఆధారంగా చేసుకుని భవనాలను అంచనా వేస్తుంది. ఇది గాలి, నీరు, కాంతి, పోషణ, ఉష్ణోగ్రత నియంత్రణ వంటి 10 కీలక పారామితులపై ఆధారపడి ఉంటుంది. రూ. 3169 కోట్ల విలువైన ఈ 63 అంతస్తుల ప్రాజెక్ట్‌ను జిహెచ్‌ఆర్, లక్ష్మీ ఇన్‌ఫ్రా, అర్బన్‌బ్లాక్స్ సంయుక్తంగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 42% నీటి పొదుపు, 30% విద్యుత్ ఆదా, 95% కట్టడాల వ్యర్థాల రీసైక్లింగ్ వంటి పర్యావరణ అనుకూల లక్షణాలు అందుబాటులోకి వస్తున్నాయి. స్వచ్ఛమైన గాలి, సహజ కాంతి, సౌకర్యవంతమైన జీవనశైలి లక్ష్యంగా రూపొందించిన ఈ ప్రాజెక్ట్ నగరానికి గర్వకారణంగా నిలుస్తోంది.

## ఏయూ బ్యాంక్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్న ఎస్‌బీఐ లైఫ్




దేశవ్యాప్తంగా సమగ్ర బీమా పరిష్కారాలను అందించేందుకు ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా, గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాల్లో బీమా లభ్యతను పెంచుతూ, ప్రజలకు విశ్వసనీయమైన ఆర్థిక భద్రతను అందించడమే లక్ష్యంగా ఉంది. ఈ భాగస్వామ్యం ఫలితంగా, ఎస్‌బీఐ లైఫ్ ప్రొటెక్షన్, సేవింగ్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, చైల్డ్ ప్లాన్‌లను దేశంలోని 21 రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్న ఏయూ బ్యాంక్ 2,500ం బ్రాంచ్‌ల ద్వారా ప్రజలకు అందించనుంది. ఇది '2047 నాటికి అందరికీ బీమా' లక్ష్యాన్ని సమర్థంగా ముందుకు తీసుకెళ్లే దిశగా మైలురాయిగా నిలుస్తుంది. "ఆర్థిక భద్రతనేది ప్రాథమిక హక్కు అని ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ విశ్వసిస్తుంది. ప్రతి ఇంటికి, ముఖ్యంగా గ్రామీణ భారతదేశంలో అంతగా సేవలందని ప్రాంతాల్లోని వారి అవసరాలకు అనుగుణంగా ఉండే, విశ్వసనీయమైన బీమా సొల్యూషన్స్‌ను అందుబాటులోకి తేవాలనేది మా ఉమ్మడి లక్ష్యం. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌తో భాగస్వామ్యం దీన్నే పునరుద్ఘాటిస్తుంది. ఇరు సంస్థల బలాలను మేళవించడం ద్వారా సిసలైన ఆర్థిక సమ్మిళితత్వ సాధనకు తోడ్పడుతూ, కోట్ల మందికి మెరుగైన భవిష్యత్తును అందించాలనేది మా లక్ష్యం" అని ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు డిప్యూటీ సీఈవో %వీత్%. ఉత్తమ్ టిబ్రెవాల్ తెలిపారు.

## విజయవాడలో ఇన్‌స్టామార్ట్ 10 నిమిషాల డెలివరీ విజయవంతం

విజయవాడ నగరంలో ఇన్‌స్టామార్ట్ 10 నిమిషాల త్వరిత డెలివరీ సేవలవైపు వినియోగదారుల మొగ్గుదల గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఆయిల్, బాత్ %డ% బాడీ కేటగిరీల్లో 114% వృద్ధి నమోదవ్వగా, పాలు, నూనె, గోంగూర వంటి ప్రాంతీయ వస్తువులకు అధిక డిమాండ్ కనిపించింది. ఉదయం మరియు మధ్యాహ్నం ఆర్డర్‌ల విండోలు అత్యంత రద్దీగా ఉండగా, సంవత్సరంలో అత్యంత వేగవంతమైన డెలివరీ 1.41 నిమిషాల్లో పూర్తయింది. ఫాదర్స్ డే సందర్భంగా అత్యధిక ఆర్డర్లు వచ్చాయి. విజయవాడలోని స్థానిక రుచులు, సంప్రదాయ బ్రాండ్ల ప్రాధాన్యతతో పాటు మ్యాక్స్‌సేవర్ వంటి కొత్త ఫీచర్లు ఇన్‌స్టామార్ట్‌ను ప్రజల నిత్యావసరాలకు ప్రధాన వేదికగా మార్చాయి. విజయవాడ త్వరిత వాణిజ్యాన్ని స్వీకరించడం గురించి ఇన్‌స్టామార్ట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ హరి కుమార్ జి వ్యాఖ్యానిస్తూ, " స్థానిక సంస్కృతి మరియు దైనందిన జీవితంలో ఎలా సజావుగా క్విక్ కామర్స్ మిళితం అవుతుందో చెప్పడానికి విజయవాడ ఒక గొప్ప ఉదాహరణ. గోంగూర, వేరుశనగ మరియు కొబ్బరి నూనె వంటి ప్రాంతీయ ప్రధాన వస్తువులను డెలివరీ చేయడం నుండి, వ్యక్తిగత సంరక్షణ కొనుగోళ్లలో 114% గణనీయమైన పెరుగుదలను చూడటం వరకు, వినియోగదారులు ప్రణాళికాబద్ధమైన మరియు ఆకస్మిక అవసరాలను తీర్చడంలో మార్పును మేము చూస్తున్నాము, తరచుగా కేవలం 10 నిమిషాల్లోనే ఇది జరుగుతుంది. ఉదయం మరియు మధ్యాహ్నం ఆర్డర్‌ల పెరుగుదల ఇన్‌స్టామార్ట్ నగరం యొక్క రోజువారీ కార్యకలాపాలలో ఎంత విస్తృతంగా భాగమైనదో చూపిస్తుంది. అది పండుగ అయినా, పెళ్లి అయినా లేదా సాధారణ కిరాణా సామాగ్రి అయినా, వేగంగా మరియు విశ్వసనీయంగా డెలివరీ చేస్తుందని మమ్మల్ని విజయవాడ విశ్వసిస్తుంది " అని అన్నారు.



# రేపు నయా సెంట్రల్ సెక్రటేరియట్ ప్రారంభం

● ప్రారంభించను న్నప్రధాని నరేంద్ర మోడీ ● సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్ లో భాగంగా నిర్మించిన టాటా సంస్థ ●మారనున్న మంత్రిత్వ శాఖల అడ్రస్‌లు ●విస్తృత పరిపాలనా సంస్కరణల ఎజెండా అమలు

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర మంత్రిత్వ శాఖలఅడ్రస్ లో మారిపోనున్నాయి.. పాత భవనాలను వదిలేసి కొత్త బిల్డింగ్స్ లోకి మారనున్నాయి మంత్రుల ఆఫీసులు.. కేంద్ర ప్రభుత్వానికి కొత్త సచివాలయం రెడీ అయింది. సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్ లో భాగంగా టాటా సంస్థ కొత్త పార్లమెంట్ తో పాటూ సచివాలయాన్ని నిర్మించింద.. ఇప్పటికే పార్లమెంట్ ప్రారంభం పూర్తవగా ఆగస్ట్ 6 న కేంద్ర ప్రభుత్వ సచివాలయాన్ని ప్రారంభించనున్నారు.. ఇండియా గేట్ నుంచి రాష్ట్రపతి భవన్ ల మధ్యలో ఉన్న కర్తవ్యపథ్ కు పక్కనే నిర్మించిన సచివాలయానికి కర్తవ్య భవన్ గా నామకరణం చేశారు.ప్రస్తుతం కేంద్ర మంత్రిత్వ శాఖలన్నీ 1950, 1970ల మధ్య నిర్మించిన శాస్త్రి భవన్, కృషి భవన్, ఉద్యోగ్ భవన్ , నిర్మాణ్ భవన్ లలో ఉన్నాయి. వాస్తవానికి ఇపుడు ఈ నిర్మాణాలన్నీ పాతబడ్డాయి.. కొన్ని భవనాలకు పెచ్చులూడుతున్నాయి.. మంత్రులు, మంత్రిత్వశాఖలు ఇబ్బంధులు పడ్తున్నాయి.. అంతేకాదు అక్కడక్కడ వేర్వేరుగా భిల్డింగ్స్ ఉండడంతో మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయం సైతం గందరగోళంగా ఉంది. పైగా పార్కింగ్ సమస్యలు కూడా ఉన్నాయి. మొత్తానికి అన్ని సమస్యలకు చెక్ పెడ్తూ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం మొదలైది.. ప్రయత్నాలు చేస్తోంది. సెంట్రల్ కమాండ్ కంట్రోల్ సిస్టం లను ఏర్పాటు చేశారు.. రూఫ్టాప్ సోలార్, సోలార్ వాటర్ హీటింగ్, వర్షపునీటి సంరక్షణ కోసం ఇంకుడు గుంతలు.. ఇ-వెహికల్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.



# రాష్ట్రపతితో మోడి, అమిత్ షా భేటీ

న్యూఢిల్లీ : భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గంటల వ్యవధిలో భేటీ కావడం ఇప్పుడు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. వీరి వరుస భేటీల వెనక కారణాలు తెలియనప్పటికీ గంటల వ్యవధిలోనే ఇరువురు కీలక నేతలు రాష్ట్రపతితో సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్కు వెళ్లిన కేంద్ర మంత్రి అమిత్ షా, ద్రౌపదీ ముర్ముతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయ వర్గాలు అధికారికంగా వెల్లడించాయి. ఫొటోను కూడా షేర్ చేశాయి. అంతకుముందు మధ్యాహ్న సమయంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్రపతితో భేటీ అయ్యారు. ఆ విషయాన్ని కూడా రాష్ట్రపతి వర్గాలు తెలిపాయి. రాష్ట్రపతితో ప్రధానమంత్రి, హోంమంత్రి సమావేశాల వెనుక గల కారణాలు తెలియరాలేదు.ఇటీవల యునైటెడ్ కింగ్డమ్, మాల్దీవులకు వెళ్లిన తర్వాత ప్రధానితో రాష్ట్రపతి సమావేశం ఇది మొదటిది. ప్రస్తుతం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. జులై 21న మొదలైన సమావేశాలు ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. ఇటీవలే ఆపరేషన్ సిందూర్పై ఉభయ సభల్లో చర్చ జరిగింది. ఆ తర్వాత బిహార్లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎలక్షన్ కమిషన్ నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంపై పార్లమెంటులో ప్రతిష్టంభన నెలకొంది.అలాగే, గతవారం మణిపుర్లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించాలని లోక్సభ ఆమోదించింది. రాజ్యసభ ఇంకా ఈ ప్రతిపాదనను చర్చకు తీసుకోలేదు.

ఫిబ్రవరి 13న ఈశాన్య రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు. మరోవైపు, భారత్ నుంచి ఎగుమతులపై 25 శాతం సుంకాలతోపాటు రష్యా నుంచి సైనిక పరికరాలు, చమురు కొనుగోలు కారణంగా జరిమానా వేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొన్ని రోజుల తర్వాత కూడా ప్రధాని రాష్ట్రపతితో సమావేశం జరిగింది.జులై 21న జగదీప్ ధన?డ్ ఆరోగ్య కారణాలను పేర్కొంటూ ఉపాధ్యక్ష



పదవికి రాజీనామా చేసిన దాదాపు రెండు వారాల తర్వాత కూడా ఇదే జరిగిన సమావేశం. ఉపాధ్యక్షుడి ఎన్నిక సెప్టెంబర్ 9న జరుగుతుందని ఎన్నికల సంఘం ఇటీవల ప్రకటించింది. ఉపాధ్యక్ష ఎన్నిక కోసం ఎలక్టోరల్ కాలేజీలో రాజ్యసభకు ఎన్నికైన, నామినేట్ అయిన సభ్యులతోపాటు లోక్సభ సభ్యులందరూ ఉంటారు.

# తీవ్ర చిక్కుల్లో అనిల్ అంబానీ

## బ్యాంక్లకు ఈడీ నోటీసులు



న్యూఢిల్లీః రిలయన్స్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీని కష్టాలు వెంటాడుతు న్నాయి. మనీలాండరింగ్ కేసులో ఆయనపై దర్యాప్తు చేపట్టిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ).. తాజాగా ఈ కేసులో పలు బ్యాంకులకు నోటీసులు జారీ చేసింది. లోన్ ఫ్రాడ్ కేసుకు సంబధించి పలు వివరాలు కోరింది. వీటిల్లో ఆయన కంపెనీలకు చెందిన రుణ మంజూరు పత్రాలు వంటివి ఉన్నాయి.మొత్తం 12-13 బ్యాంకులకు దర్యాప్తు సంస్థ నుంచి నోటీసులు వెళ్లినట్లు తెలుస్తోంది. వీటిలో వీటిల్లో పబ్లిక్ సెక్టార్తోపాటు ప్రైవేటు సెక్టార్ బ్యాంకులు ఉన్నాయి. ఇవి రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ వంటి సంస్థలకు భారీగా అప్పులు ఇచ్చాయి. తాజాగా ఈడీ నోటీసులు అందుకొన్న జాబితాలో ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సింద్ బ్యాంక్ ఉన్నట్లు జాతీయ మీడియా పేర్కొంది.అనిల్ అంబానీ కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బకాయిలుగా మారిన కేసుల్లో కొందరు బ్యాంక్ అధికారులను కూడా ఈడీ ప్రశ్నించే అవకాశం ఉంది. వీరిని లోన్ క్లియరెన్సుకు సంబంధించి అనుసరించిన ప్రాసెస్, రికవరీ చర్యలను అడగనున్నట్లు తెలుస్తోంది.కాగా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17,000 కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో ఇటీవల అనిల్ అంబాన్నీకి నోటీసులు ఇవ్వగా తాజాగా మరో ఆరుగురికి కూడా నోటీసులు కూడా ఇచ్చింది. గత వారం రూ.3,000 కోట్ల మనీలాండరింగ్ కేసులో అనిల్ అంబానీ గ్రూప్తో సంబంధం ఉన్న పార్థసారధి బిస్వాల్ను ఈడీ అరెస్టు చేసింది.



# కొనసాగుతున్న వాయిదాల సభా పర్వం

● బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చించాలని విపక్షం పట్టు ● వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలతో కార్యకలాపాలకు అంతరాయం ● మర్యాదగా సభ్యులు ప్రవర్తించాలని పదే పదే కోరిన స్పీకర్ ఓం బిర్లా ● సభ సమయాన్ని విపక్షాలు వృధా చేస్తున్నాయని మంత్రి కిరెన్ రిజిజు ఆగ్రహం ● ఎంపీ శిబు సోరెన్ మరణం కారణంగా రాజ్యసభ వాయిదా

న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రతిపక్షాల ఆందోళన కారణంగా లోక్సభ వాయిదా పడింది ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్న బీహార్లో ఓటర్ల జాబితా సవరణను నిరసిస్తూ ప్రతిపక్ష సభ్యులు చేసిన ఆందోళనల నేపథ్యంలో లోక్సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. తదుపరి సమావేశ మైనా ప్రతిపక్ష ఎంపీలు సభలోని వెల్లోకి దూసుకెళ్లి నినాదాలు చేస్తూ, కార్యకలాపాలకు అంతరాయం కలిగించారు. స్పీకర్ ఓం బిర్లా పదే పదే మర్యాదగా ఉండాలని సభ్యులను కోరారు, కానీ నిరసనలు కొనసాగడంతో, ఆయన కొద్దిసేపు వాయిదా వేశారు. అయితే ప్రతిపక్ష సభ్యుల నిరసనలు కొనసాగడంతో ఆగస్టు 5న ఉదయం 11 గంటల వరకు లోక్సభ వాయిదా పడింది. నినాదాలు కొనసాగుతుండగా, ప్రతిపక్షాలు "ఇతర సభ్యుల సమయాన్ని మరియు సభ సమయాన్ని వృధా చేస్తున్నాయని" పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఆరోపించారు.సభను వాయిదా వేసే ముందు, "దేశ ప్రజలు మీ ప్రవర్తనను గమనిస్తున్నారు" అని ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్న ఎంపీలను అఫీషియేటింగ్ చైర్పర్సన్ జగదాంబికా పాల్ మందలించారు.అటు ఎంపీ శిబు సోరెన్ మరణం కారణంగా రాజ్యసభ

**వాయిదా పడిలిది కిరెన్‌రిజియు**

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, " , వారం ప్రారంభంలోనే, ప్రతిపక్షానికి చెందిన మా సహోద్యోగులు సభను కలవరపెట్టి, దానిని పని చేయనివ్వలేదు. ఈరోజు, రెండు ముఖ్యమైన బిల్లులు, జాతీయ క్రీడా పాలన బిల్లు మరియు జాతీయ డోపింగ్ నిరోధక సవరణ బిల్లును చర్చించాలని నిర్ణయించారు... క్రీడలు మరియు ఆటగాళ్లకు సంబంధించిన ముఖ్యమైన బిల్లులను చర్చించాల్సి ఉంది, కానీ ఇది కూడా అంతరాయం కలిగింది... కొన్నిసార్లు, బిల్లును ఆమోదించాల్సి వచ్చినప్పుడు మరియు మనకు వేరే మార్గం లేనప్పుడు, చర్చ లేకుండానే ఆమోదించబడుతుంది. మేము ఇప్పటివరకు అలా చేయలేదు... మన దేశంలోని సీనియర్ గిరిజన నాయకుడు శిబు సోరెన్ జీ మరణం కారణంగా రాజ్యసభను రోజంతా వాయిదా వేయాలని నిర్ణయించారు..."ఇక బీహార్లో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను నిరసిస్తూ ప్రతిపక్షం దృఢంగా ఉండగా, ప్రభుత్వం అనేక కీలక బిల్లులను ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతున్న తరుణంలో మరో రౌండ్ పార్లమెంటరీ ప్రతిష్టంభన నెలకొంది. లోక్సభలో, జాతీయ క్రీడా పాలన బిల్లు పరిశీలన మరియు ఆమోదం కోసం జాబితా చేయబడింది. క్రీడా సంస్థల పనితీరులో ఎక్కువ పారదర్శకతను తీసుకురావడమే ఈ బిల్లు లక్ష్యం. జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు కూడా అజెండాలో ఉంది. ఇదిలా ఉండగా, ఆగస్టు 13 నుంచి మణిపూర్లో రాష్ట్రపతి పాలనను ఆరు నెలల పాటు పొడిగించాలని కోరుతూ హోంమంత్రి అమిత్ షా చేసిన తీర్మానాన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు.

**నేడు ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం**

ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం మంగళవానం ఉదయం 9:30 గంటలకు జరగనుంది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఇది మొదటి సమావేశం అవుతుంది. జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ)కి చెందిన అందరు పార్లమెంటు సభ్యులు హాజరయ్యే ఈ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించనున్నారు.

# రష్యా యుద్ధానికి భారత్ నిధులు

● ట్రంప్ సహాయ కుడి ఆరోపణలు..

● రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలుపై అక్కసు..



వాషింగ్టన్ : రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహాయకుడు విమర్శలు చేశారు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు పరోక్షంగా భారత్ నిధులు సమకూరుస్తోందని ట్రంప్కి అత్యంత సన్నిహితంగా ఉండే స్టీఫెన్ మిల్లర్ అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై ట్రంప్ పరిపాలన ఒత్తిడి తీవ్రతరం చేస్తున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు వచ్చాయి.భారతదేశం రష్యా నుంచి చమురు కొనుగోలును ఆపాలని ట్రంప్ స్పష్టం చెబుతున్నట్లు ఆయన వెల్లడించారు. "రష్యా నుండి చమురు కొనుగోలు చేయడం ద్వారా భారతదేశం ఈ యుద్ధానికి నిధులు సమకూర్చడం కొనసాగించడం ఆమోదయోగ్యం కాదని ఆయన (ట్రంప్) చాలా స్పష్టంగా చెప్పారు" అని మిల్లర్ అన్నారు. రష్యాతో భారత్ చమురు వాణిజ్యాన్ని చూసి ట్రంప్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆశ్చర్యపోయినట్లు చెప్పారు. రష్యన్ చమురు కొనుగోలులో భారత్ చైనాతో ముడిపడి ఉందని తెలిస్తే ప్రజలు షాక్కి గురవుతారని, ఇది ఆశ్చర్యకరమైన వాస్తవం అని చెప్పారు.అయితే, అమెరికా ఒత్తిడి ఉన్నప్పటికీ భారత్ తన కొనుగోళ్లను ఆపడం లేదని ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. జూలై 30న, డొనాల్డ్ ట్రంప్ భారతీయ వస్తువులపై 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. భారత్ రష్యన్ ఆయుధాలు, చమురు కొనుగోలుపై ట్రంప్ హెచ్చరించారు. రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలు "చనిపోయిన ఆర్థిక వ్యవస్థలు"గా అభివర్ణించాడు. ఉక్రెయిన్తో శాంతి ఒప్పందానికి రష్యా అంగీకరించకపోతే రష్యా నుండి చమురు కొనుగోలును కొనసాగించే ఏ దేశం నుండి దిగుమతులపైనా 100% వరకు అధిక సుంకాలను విధించడాన్ని పరిశీలిస్తానని ట్రంప్ చెప్పారు. భారత్, అమెరికా సంబంధాల్లో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని చికాకు పరిచే అంశంగా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అన్నారు. భారత్ని వ్యూహాత్మక భాగస్వామిగా పిలిచారు. రాయిటర్స్ ప్రకారం, 2021లో ఉక్రెయిన్ యుద్ధానికి ముందు, భారతదేశ చమురులో 3% మాత్రమే రష్యా నుండి వచ్చాయి. ఆ సంఖ్య ఇప్పుడు దాని మొత్తం చమురు దిగుమతుల్లో 35% మరియు 40 మధ్య పెరిగింది.

# సైన్యం గురించి అలా మాట్లాడతారా?

● 'మీరు నిజమైన భారతీయులేనా? ● భారత సైన్యంపై మీ వ్యాఖ్యలు సరికాదు ● కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఫైర్ ● 'రాహుల్ దగ్గర విశ్వసనీయమైన ఆధారాలున్నాయా?' అని నిలదీత

న్యూఢిల్లీ : 'భారత్ జోడో యాత్ర'లో సైన్యం గురించి కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2 వేల చ.కి.మీ ప్రాంతాన్ని చైనా ఆక్రమించిందని మీకెలా తెలుసని రాహుల్ను ప్రశ్నించింది. మీరు నిజమైన భారతీయులైతే సైన్యం గురించి అలాంటి వ్యాఖ్యలు చేయరని మండిపడింది. 'మీరు ప్రతిపక్ష నాయకుడు. పార్లమెంటులో మాట్లాడండి. సోషల్ మీడియాలో కాదు 'అని ఎద్దేవా చేసింది. 2022 డిసెంబర్ 9న భారత్, చైనా సైన్యాల మధ్య జరిగిన ఘర్షణ తర్వాత ఇండియన్ ఆర్మీపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు దేశ అత్యున్నత న్యాయస్థానం సీరియర్ అయ్యింది. ఓ పిటిషన్ సందర్భంగా సుప్రీంకోర్టు రాహుల్పై ఈ వ్యాఖ్యలు చేసింది.భారత సైన్యం గురించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన క్రిమినల్ పరువు నష్టం కేసు విచారణను సుప్రీంకోర్టు సోమవారం చేపట్టింది. ఈ క్రమంలో రాహుల్ గాంధీపై మండిపడింది. "2000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని మీకు ఎలా తెలుసు. మీరు అక్కడ ఉన్నారా? ఏవైనా విశ్వసనీయమైన ఆధారాలు ఉన్నాయా? మీరు నిజమైన భారతీయులైతే, భారత సైన్యం గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయరు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత. మీరు ఏదైనా చెప్పాలంటే పార్లమెంటులో మాట్లాడాలి. సోషల్ మీడియా పోస్టులలో చెప్పకూడదు." అని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్లతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో రాహుల్ గాంధీపై లఖ్నవూ కోర్టులో జరుగుతున్న విచారణపై సుప్రీంకోర్టు స్టే విధించింది.కాగా, ఈ కేసులో రాహుల్ గాంధీ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టు ఎదుట వాదనలు వినిపించారు. దేశంలో ఉన్న సమస్యలను ప్రశ్నించకపోతే రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుడు ఎలా అవుతారని వాదించారు. పత్రికల్లో ప్రచురించిన విషయాలను రాహుల్ చెప్పారని ధర్మాసనానికి తెలియజేశారు. ఒక నిజమైన భారతీయుడు మన దేశానికి చెందిన 20 మంది సైనికులను చైనా ఆర్మీ కొట్టి చంపిందని, ఇది ఆందోళన కలిగించే విషయం అని చెప్పే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో రాహుల్పై సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం మండిపడింది. నిజమైన భారతీయులెవరూ సైన్యం గురించి అలాంటి వ్యాఖ్యలు చేయరని ఎద్దేవా చేసింది.

**అసలు రాహుల్ ఏం మాట్లాడారు?**

కాగా 2022లో దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్రలో ఇండియన్ ఆర్మీ గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. రెండు వేల చదరపు కిలోమీటర్ల భారత భూగాన్ని చైనా స్వాధీనం చేసుకుందని ఆరోపించారు. ఇది దిల్లీ వైశాల్యం కంటే ఎక్కువని, కానీ కేంద్రంలో అధికారంలో



ఉన్నవారు దాని గురించి ఒక్క ప్రశ్న కూడా అడగరని విమర్శించారు. అరుణాచల్ప్రదేశ్లో 20మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారన్నారు. చైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని తిరిగి ఇవ్వాలంటూ మన సైన్యం చైనా సైన్యంతో చర్చలు జరిపినప్పటికీ ప్రధాని మోదీ ఈ విషయంలో అబద్ధాలు చెబుతున్నారని ఆరోపణలు గుప్పించారు. ప్రధాని మోదీ అసలు ఆక్రమణే జరగలేదంటున్నారని, దీని గురించి దేశ మీడియా ప్రశ్నించడం లేదని విమర్శించారు. ఈ మేరకు రాహుల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదస్పదంగా మారాయి. అలాగే రాహుల్పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దేశ సైన్యాన్ని అవమానించేలా మాట్లాడారని ఆరోపిస్తూ రాహుల్ గాంధీపై న్యాయస్థానంలో లఖ్నవూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. చైనాతో సరిహద్దు ప్రతిష్టంభన నేపథ్యంలో భారత సైన్యం గురించి రాహుల్ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని పిటిషనర్ ఆరోపించారు. ఈ క్రమంలో రాహుల్ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. తనపై దురుద్దేశంతో పిటిషన్ దాఖలు చేశారని కోర్టుకు తెలియజేశారు. అయితే అలహాబాద్ హైకోర్టు రాహుల్ గాంధీ పిటిషన్ను తోసిపుచ్చింది.

# యెమెన్ తీరంలో మునిగిన పడవ

## 68 మంది శరణార్థులు మృతి..



యెమెన్ : యెమెన్ తీరంలో ఆదివారం 154 మంది వలసదారులతో ప్రయాణిస్తున్న పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 68 మంది ఆఫ్రికన్ వలసదారులు మరణించారు. మరో 74 మంది గల్లంతైనట్లు ఐక్యరాజ్యసమితి వలసల సంస్థ ధ్రువీకరించింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 10 మందిని మాత్రమే రక్షించామని యెమెన్ ఆరోగ్య అధికారి అబ్దుల్ ఖాదిర్ బజమీల్ చెప్పారు. వీరిలో తొమ్మిది మంది ఇథియోపియన్ జాతీయులు కాగా, ఒకరు యెమెన్కి చెందిన వారు ఉన్నారు. చాలా మంది ఆచూకీ తెలియడం లేదని చెప్పారు.154 మంది ఇథియోపియన్ వలసదారులతో కూడిన ఓడ ఆదివారం తెల్లవారుజామున దక్షిణ యెమెన్ ప్రావిన్స్ అబ్యాన్లోని అడెన్ గల్ఫ్ మునిగిపోయిందని యెమెన్లోని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్చెప్పింది. హార్న్ ఆఫ్ ఆఫ్రికా, యెమెన్ తీరం మధ్య సముద్రమార్గంలో ప్రమాదాల గురించి పదేపదే హెచ్చరించింది. ఎక్కువ మంది ఇథియోపియా, సోమాలియా నుంచి పని కోసం సౌదీ అరేబియా, యూఏఈ వంటి గల్ఫ్ దేశాలకు చేరుకోవాలనే ఆశతో ఇలా ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణిస్తున్నారు.వలసదారులు ప్రయాణిస్తున్న సముద్రమార్గం అత్యంత రద్దీగా ఉండే ప్రమాదకరమైన వలస మార్గాల్లో ఒకటి. 2024లో యెమెన్లోకి ప్రవేశించడానికి ఏకంగా 60,000 మందికి పైగా వలసదారులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని తెలిపింది. గత ఏడాది ఈ మార్గంలో 558 మంది మరణించారు. గత దశాబ్ధకాలంలో 2082 మంది వలసదారులు కనిపించకుండా పోయారు. వీరిలో 693 మంది మునిగిపోయినట్లు ధ్రువీకరించారు.



# డేంజర్ మార్క్ దాటి ప్రవహిస్తున్న గంగానది

● భారీ వర్షాలతో బడులకు సెలవులు ● నీట మునిగిన వారణాసి ఘాట్‌లు ● అనేక జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ

లక్నోః నైరుతి రుతుపవనాలు చురుగ్గా మారడంతో ఉత్తర్ప్రదేశ్, ఉత్తరాఖండ్లను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాలకు గంగా, యుమున, సరయు నదులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. ప్రయాగ్రాజ్, వారణాసి, అయోధ్యల్లో లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరి ప్రజలు నరకం చూస్తున్నారు. ఉత్తరాఖండ్లోనూ వర్షాలు దంచికొడుతున్నాయి. అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.ఉత్తర్ప్రదేశ్ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మీర్జాపూర్, కాన్పూర్, లఖ్నవూ, ప్రయాగ్రాజ్, వారణాసి, హమీర్పూర్లలో వర్షాలకు రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరింది. భారీ వర్షాలు, వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో లఖ్నవూలో ఒకటి నుంచి 12వ తరగతి వరకూ బడులకు అధికారులు సోమవారం సెలవు ప్రకటించారు. కాన్పూర్లో రోడ్లపైకి నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

**ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్న గంగా, యమునా**

భారీ వర్షాలకు వచ్చి చేరుతున్న వరద నీరుతో అనేక నదులు ఉగ్రరూపు దాల్చాయి. గంగ, యమునా, సరయు నదులు ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. నదుల్లో నీటి మట్టం భారీగా పెరగడంతో తీర ప్రాంతాల్లోని అనేక గ్రామాల్లోకి వరద నీరు చేరింది. ప్రయాగ్రాజ్లో సరయునది ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తుండగా లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లు నీట మునిగి ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. నీటి మట్టం రోజురోజుకు మరింత పెరుగుతోందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నీటిలోనే జీవనం సాగిస్తున్నారు. నీట మునిగిన వారణాసి ఘాట్లు సరయునది వరద ఉద్ధృతికి అయోధ్య జిల్లాలో జల్వాన్పుర ప్రాంతంలో ఇళ్లను నీరు చుట్టుముట్టింది. ఇక వారణాసిలో గంగమ్మ మహోగ్ర రూపు దాల్చింది. పెరుగుతున్న నీటిమట్టం తీర ప్రాంతాల ప్రజలను కలవరానికి గురిచేస్తోంది. గత మూడు రోజులుగా వారణాసిలోని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లన్నీ నీటిలోనే నానుతున్నాయి. వారణాసిలో ఘాట్లన్నీ నీట మునిగాయి. వరణానది కూడా ఉప్పొంగడంతో తీరంలోని నివాసిత ప్రాంతాల్లోకి నీరు చేరింది.

**అనేక జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ**

నైరుతి రుతుపవనాల ప్రభావంతో యూపీని పక్కనే ఉన్న ఉత్తరాఖండ్లోనూ జోరుగా వర్షాలు పడుతున్నాయి. డెహ్రాడూన్లో రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తూనే ఉంది. రహదారులు జలమయమయ్యాయి. డెహ్రాడూన్ సమీపంలో తమ్సా నదిలోకి భారీగా వరద నీరు చేరుతోంది. తపకేశ్వర్ మహాదేవ్ ఆలయం వద్ద తమ్సా నది మహోగ్రంగా ప్రవహిస్తోంది. ఆగస్టు ఆరో తేదీ వరకూ ఉత్తర్ప్రదేశ్లోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. ఉత్తరాఖండ్లో అనేక జిల్లాలకు సోమవారం ఆరెంజ్ అలెర్ట్ జారీచేసింది.



# ఝార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ కన్నుమూత

## ప్రధాని మోడీ సంతాపం

ఢిల్లీ : ఝారండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ ఇకలేరు. ఝార?ండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన 81 ఏళ్ల శిబూసోరెన్ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. దీర్ఘకాలంగా ఆయన మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్న సోరెన్ దిల్లీలోని గంగారామ్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఝార?ండ్ ముక్తిమోర్చా నెలకొల్పిన శిబూ సోరెన్, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2004 నుంచి 2006 వరకు కేంద్ర మంత్రిగానూ సేవలదించారు.శిబూ సోరెన్ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో లోక్సభకు 8 సార్లు ఎంపికయ్యారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ప్రస్తుత ఝార?ండ్ సీఎం హేమంత్ సోరెన్, శిబూ సోరెన్ కుమారుడే. తన తండ్రి మృతిని సీఎం హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. తాను ఈ రోజు అన్నీ కోల్పోయానంటూ పోస్ట్ చేశారు.

**ప్రధాని మోదీ సంతాపం :** శిబూ సోరెన్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'అట్టడుగు స్థాయి నుంచి ప్రజల పట్ల ఉన్న అంకితభావంతో ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి శిబు సోరెన్. ముఖ్యంగా గిరిజన వర్గాలు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం పట్ల ఆయనకు మక్కువ ఉంది. ఆయన మృతి బాధాకరం. ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్తో మాట్లాడి సంతాపం వ్యక్తం చేశా. ఓం శాంతి' అని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. ఆయన మరణ వార్త చాలా బాధకరం అని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ కూడా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

**బాక్స్ వ్యక్తిగత జీవితం :** 1944 జనవరి 11న హజారీబాగ్ జిల్లాలోని నేమ్రా గ్రామంలో జన్మించారు. ఆయన సంతాల్ గిరిజన తెగకు చెందినవారు. ఆయన తండ్రి సోమ్లాంగ్ ఓ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. చిన్నప్పటి నుంచే శిబూ సోరెన్ సామాజిక సేవ, గిరిజన సమాజ సంక్షేమం పట్ల ఆయన ఆసక్తి చూపేవారు. ఆయన 'సంతాల్ సుధర్ సమాజ్'ను స్థాపించారు. 1960ల చివరలో గిరిజనుల ప్రయోజనాల కోసం ధన్బాద్ జిల్లాలోని తుండి బ్లాక్లో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. ఆయనను అభిమానులు 'దిషోమ్ గురు' అని పిలుస్తారు. అంటే లీడర్ ఆఫ్ ద ల్యాండ్ అని అర్థం.

**రాజకీయ ప్రస్థానం :** 1971: జేఎంఎం ప్రధాన కార్యదర్శిగా నియామకం 1980: దుమ్కా నియోజకవర్గం నుంచి తొలిసారిగా 7వ లోక్సభకు సోరెన్ ఎన్నికయ్యారు. /1986: జేఎంఎం అధ్యక్షుడిగా సోరెన్ నియామకం/1989- 1996: మూడు సార్లు లోక్సభకు ఎన్నికయ్యారు./1996 : జేఎంఎం పార్లమెంటరీ నాయకుడిగా నియామకం/1998-2001: సోరెన్ రాజ్యసభకు ఎన్నికయ్యారు/2002: 13వ లోక్సభకు మళ్లీ ఎన్నిక/2004: ఆరోసారి 14వ లోక్సభకు సోరెన్ ఎన్నికయ్యారు./2004 మే: కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా నియామకం/2004 జులై: కేంద్ర మంత్రివర్గం నుంచి రాజీనామా/2005 మార్చి : ఝార?ండ్ ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు. అయితే, మెజారిటీ లేకపోవడంతో 10 రోజుల్లోనే ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది/2006 జనవరి 29 - నవంబర్ 28: మళ్లీ బొగ్గు గనుల మంత్రిగా పనిచేశారు./2006 నవంబర్ 29: వ్యక్తిగత కార్యదర్శి శశినాథ్ ఝా హత్యకేసులో నేరస్థుడిగా తేలి రాజీనామా/2007 జూన్ 25: దమ్కాలోని జైలుకు తరలిస్తుండగా బాంబుల దాడి జరిగింది/2008 ఆగస్టు 27: ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు, కానీ ఆయన ఎమ్మెల్యే కాకపోవడం వల్ల జనవరి 12, 2009న రాజీనామా చేయాల్సి వచ్చింది./2008: లోక్సభలో జేఎమ్మెం పార్లమెంటరీ నాయకుడిగా నియామకం/2009: 15వ లోక్సభకు మళ్లీ ఎన్నిక (7వ టర్మ్)/ఆగస్టు 31: కోల్, స్టీల్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు సెప్టెంబర్ 23: పార్లమెంటు సభ్యుల జీతాల కమిటీ సభ్యుడు/2009 డిసెంబర్ 30: మూడోసారి ఝార?ండ్ సీఎంగా ప్రమాణస్వీకారం/2010 మే 30: బీజేపీ మద్దతు లభించకపోవడంతో రాజీనామా/2014: దమ్కా నుండి 8వ సారి 16వ లోక్సభకు ఎన్నిక, బీజేపీ అభ్యర్థి సునీల్ సోరెన్ను 39,030 ఓట్ల తేడాతో ఓడించాడు/2014 అక్టోబర్ 7: ఫుడ్ కంజుమర్ అఫైర్స్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా నియామకం/2019: సునీల్ సోరెన్ చేతిలో 47,590 ఓట్ల తేడాతో ఓటమి/2020 సెప్టెంబర్: పార్లమెంట్ వర్షకాల సమావేశ ప్రారంభంలో రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం

# ఆ కథనాలన్నీ ఫేక్

● అమెరికాతో ద్వైపాక్షిక ఒప్పందాలు రద్దంటూ ప్రచారం

● సోషల్ మీడియాలో ప్రచారం ఖండించిన భారత్

న్యూఢిల్లీ : అమెరికా ప్రతీకార సుంకాలు విధించిన నేపథ్యంలో ఆ దేశంతో ద్వైపాక్షిక ఒప్పందాలను రద్దుచేసుకోవాలని భారత్ ఆలోచిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని విదేశాంగ శాఖ ఖండించింది. అలాంటి ఆలోచనేదీ లేదని స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని పేర్కొంది.వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్న వేళ భారత్పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల 25 శాతం సుంకాలు విధించారు. భారత్ తమకు మిత్ర దేశం అని పేర్కొంటూనే ఈ సుంకాలను విధించారు. రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు చేస్తున్నందుకు పెనాల్టీల భారం కూడా మోపారు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ వారణాసి పర్యటన సందర్భంగా స్వదేశీ ఉద్యమం పునరుద్ధరణకు పిలుపునిచ్చారు. స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఆర్థిక అనిశ్చితిలో ఐక్యంగా నిలబడాలని కోరారు. ఈ క్రమంలో అమెరికాతో భారత్ పలు ఒప్పందాలను రద్దు చేసుకోనుందన్న ప్రచారం ఊపందుకుంది. అదంతా అవాస్తవమని విదేశాంగ శాఖ స్పష్టత ఇచ్చింది.అంతకుముందు ఎఫ్-35 యుద్ధ విమానాల ఒప్పందాన్ని కూడా భారత్ రద్దు చేసుకుంటుందని వార్తలు వచ్చాయి. సుంకాల వివాదం నెలకొన్న నేపథ్యంలో రక్షణ రంగ ఒప్పందాల ఆమోదం విషయంలో భారత్ ముందుకెళ్లాలనుకోవడం లేదని ప్రచారం జరిగింది. వార్తలపై స్పందించిన భారత్ అసలు ఆ ఒప్పందంపై సంతకమే చేయలేదని స్పష్టం చేసింది. అలాగే రష్యా నుంచి ముడిచమురు కొనుగోళ్లను భారత చమురు రంగ సంస్థలు నిలిపివేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అలా చేస్తే మంచిదే అంటూ డొనాల్డ్ ట్రంప్ కూడా అన్నారు.ధరలు, క్రూడ్ రకం, లాజిస్టిక్స్ సహా ఇతర ఆర్థిక అంశాలను అనుసరించి చమురు రంగ సంస్థలు ముడిచమురు కొనుగోలు చేస్తాయని తెలిపాయి.ఇదిలా ఉండగా, 2025లో అమెరికా నుంచి భారత్కు ముడిచమురు దిగుమతులు గణనీయంగా పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలు తెలిపాయి. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక అగ్రరాజ్యంతో ముడిచమురు ఒప్పందాలు భారీగా పెరిగాయని చెప్పాయి. 2024తో పోలిస్తే ఈ ఏడాదిలో ముడిచమురు దిగుమతులు 51శాతం పెరిగినట్లు పేర్కొన్నాయి.



## ఇక్కడి సొమ్ము విదేశాల్లో పెట్టుబడులు పెట్టారు

### లిక్కర్ స్కాంపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సంచలన వ్యాఖ్యలు

తిరుపతిః కల్తీ మద్యం ద్వారా సంపాదించిన సొమ్ముతో బంగారం కొనుగోలు చేయడం, రియల్ ఎస్టేట్, సినిమాలు తీయడం, జింబాబ్వే, టాంజానియా, జాంబియా వంటి దేశాల్లో మైనింగ్పై పెట్టుబడులు పెట్టారని లిక్కర్ స్కామ్పై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. . దుబాయ్, సౌతాఫ్రికాలో పెట్టుబడులు ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో జరిగిన టెలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కూడా చెవిరెడ్డి పాత్ర ఉందని ఆరోపించారు. గత ఐదేళ్లుగా టీడీపీ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేశారని.. తన ఫోన్ను కూడా ఎన్నికల ముందు ట్యాపింగ్ చేశారని చెప్పారు.ఫోన్ ట్యాపింగ్పై ఎలాంటి సమాచారం సిట్ అడిగినా ఇస్తానన్నారు. లిక్కర్ కేసును ఈడీ, సీబీఐ ద్వారా దర్యాప్తు చేయించాలని కోరారు. జగన్, కేసీఆర్ అవినీతి సొమ్మును దుబాయ్ తరలించడంలో చెవిరెడ్డి ముఖ్య కీలక పాత్ర పోషించిందని తెలిపారు. 2023లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున చెవిరెడ్డి కీలక పాత్ర పోషించారని చెప్పారు. చెవిరెడ్డి అక్రమాలపై గత పది సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నానని తాను ఆరోపణలు నేడు నిజమని ప్రజలకు అర్థం అవుతుందన్నారు. ముఖాన బొట్టు పెట్టుకుని శ్రీవారి భక్తుడిలా నటిస్తూ తప్పుడు పనులు చేయటం చెవిరెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు.రన్ వే మీదకి ప్రభుత్వ వాహనం వెళ్లి ఒక అతిథిలా వీరిని తీసుకువస్తున్నారంటే దీని వెనక చాలామంది పెద్దల హస్తం ఉందన్నారు. చెవిరెడ్డి శిష్య బృందంలో ఇలాంటి వెంకటేష్ నాయుడులు చాలామంది ఉన్నారని.. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కూడా ఉన్నట్లు అనుమానం కల్గుతుందని పేర్కొన్నారు. వారి ఇప్పుడు కీలక బాధ్యతలోనే పనిచేస్తున్నారని.. సమయం వచ్చినప్పుడు వారి వివరాలను పార్టీ హైకమాండ్కి ఇస్తానన్నారు.ఒకప్పుడు కుటుంబం గడవటమే కష్టంగా ఉండే చెవిరెడ్డికి వేలకోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇలాంటి డెన్లు చెవిరెడ్డి ఎక్కడెక్కడ పెట్టాడో వెంటనే వెలికి తీయాలని కోరారు. అవినీతి పనులు చేస్తూ చంద్రగిరి నియోజకవర్గ పరువు తీశాడన్నారు. చెవిరెడ్డికి ఇంకా కొందరు అధికారులు తొత్తులుగా పనిచేస్తున్నారన్నారు. తుడా అక్రమాలు త్వరలో వెలుగులోకి వస్తాయన్నారు. చంద్రగిరిలో దొంగ ఓట్లు ముద్రించారని.. దానికి కర్త, కర్మ, క్రియ చెవిరెడ్డే అన్నారు. దీనిపై కూడా కేసు వేస్తానని పులివర్తి నాని ప్రకటించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మద్యం పాలసీ

● నూతన విధానంతో నాణ్య మైన మద్యం ● నూతన మద్యం పాలసీతో ప్రజా ఆరోగ్యం కుదుట పడుతోంది
● నూతన పాలసీతో పొరుగు రాష్ట్రాల్లో మద్యం ఆదాయం తగ్గి, మన రాష్ట్రాల్లో పెరిగింది ● ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతున్న నూతన మద్యం విధానం ● ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేసిన వ్యక్తిగా జగన్ రెడ్డి చరిత్ర లో నిలిచిపోతాడు
● ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసిన నూతన మద్యం పాలసీ కారణంగా పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణలలో మద్యం ఆదాయం తగ్గినట్లు ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. కర్ణాటక ఎక్సైజ్ శాఖ కమీషనర్ వెంకటేష్, ఏపీ నూతన పాలసీ వల్ల తమ రాష్ట్రంలో మద్యం ఆదాయం తగ్గినట్లు పేర్కొనగా, తెలంగాణలోనూ మంచి మద్యం లభ్యతతో అమ్మకాలు తగ్గాయని తెలంగాణ పత్రికలు వెల్లడించాయని ఆయన చెప్పారు.సోమవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం నాసిరకం మద్యం అమ్మకాలతో పేదల ఆరోగ్యంతో చెలగాటం ఆడిందని, మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకొని రూ. కోట్ల రూపాయలు కొల్లగొట్టిందని ఆరోపించారు. వైసీపీ పాలనలో మద్యం అమ్మకాల వల్ల రాష్ట్ర ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని.. కూటమి ప్రభుత్వం అమలు చేసిన నూతన మద్యం పాలసీతో రాష్ట్ర ఆదాయం 10 శాతం పెరగడమే కాకుండా ప్రజా ఆరోగ్యం వైసీపీ పాలన కంటే మెరుగు పడిందని, గత సంవత్సరంగా మద్యం పై ఆరోగ్య సమస్యలు ఏవీ రాలేదని పెరిగిందని విజయ్ కుమార్ వెల్లడించారు.

**నూతన మద్యం పాలసీ**

తెలంగాణ, కర్ణాటక, కేరళ, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల లిక్కర్ పాలసీలను అధ్యయనం చేసి, ఏపీలో నూతన మద్యం పాలసీని తయారు చేశామని, అంతర్జాతీయ బ్రాండ్లను తక్కువ ధరలకు అందుబాటులోకి తెచ్చామని, మద్యం షాపులను పారదర్శకంగా లాటరీ పద్ధతిలో కేటాయించామని ఆయన చెప్పారు.జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో మద్యం ధరలను 200 శాతం పెంచగా, కూటమి ప్రభుత్వం నూతన పాలసీ ద్వారా తక్కువ ధరలకే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తెచ్చిందని, మద్యం తయారీలో క్వాలిటీని నిర్ధారాన పద్ధతులు పూర్తిగా పాటించేలా చూస్తున్నామని చెప్పారు.నూతన మద్యం పాలసీ అమలు చేసి ఏడాది పూర్తయినా ఎటువంటి లోపాలు ఇప్పటి దాకా రాలేదని వైసీపీనాయకులకు ధైర్యం ఉంటే కూటమి ప్రభుత్వంలో తయారయ్యే మద్యాన్ని ల్యాబ్‌లకు పంపి పరీక్షించుకోవాలని సవాల్ విసిరారు.

**వైసీపీ పాలనలో దెబ్బతిన్న ప్రజారోగ్యం**

వైసీపీ పాలనలో త్రిబుల్ ఆర్, త్రిబుల్ ఎక్స్, ప్రెసిడెంట్ మోడల్ వంటి కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టి, జే-బ్రాండ్ల మద్యంతో కిడ్నీ, నరాలు, కాలేయం వంటి వ్యాధులతో ప్రజలు బాధపడ్డారని, గత ఐదేళ్లలో మత్తు పదార్థాలకు బానిసలై 1745 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

జే-బ్రాండ్ మద్యంలో పైరోగలాల్, డై ఇథైల్థలేట్, ఐసోవలెరిక్ యాసిడ్ వంటి హానికారక రసాయనాలు ఉన్నట్లు చెన్నై ల్యాబ్ నిర్ధారించిందని, దీనివల్ల ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేసిన వ్యక్తిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఆయన అన్నారు. వైసీపీ పాలనలో పాడైన ప్రజల ఆరోగ్యాన్ని బాగు చేసేందుకు డయాలసిస్ సెంటర్లనుఏర్పాటు చేశామని, అవినీతి జగన్ రెడ్డికి కొత్త కాదని, కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.వైసీపీ పాలనలో మద్యం తయారీ కంపెనీలను లీజుకు తీసుకొని నాసిరకం మద్యం ఉత్పత్తి చేశారని, మద్యం షాపుల్లో వైసీపీ కార్యకర్తలను నియమించారని ఆయన ఆరోపించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఆర్డర్లు తీసుకోవడానికి సీటెల్ అనే సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టగా, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే దాన్ని రద్దు చేసి మాన్యువల్ ఆర్డర్ పద్ధతిని అమలు చేశారని తెలిపారు.

**మద్యం తయారీ, అమ్మకాల్లో మోసం - కమిషన్ల బాగోతం**

జగన్ పాలనలో మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను నిషేధించి, కేవలం నగదు రూపంలోనే అమ్మకాలు జరిపారని, రూ.2.72 లక్షల కోట్ల ఆదాయాన్ని బటన్ నొక్కి ఇచ్చానని చెప్పిన జగన్, రూ.1.01 లక్షల కోట్ల మద్యం వసూళ్లను మాత్రం నగదు రూపంలోనే సేకరించారని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన లిక్కర్ స్కాం దేశంలోనే అతిపెద్దదని, ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోలిస్తే ఇది భారీగా ఉందని, సిట్ నివేదిక ప్రకారం రూ.3500 కోట్ల స్కాం జరిగిందని విజయ్ కుమార్ వెల్లడించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వైసీపీ నాయకులను ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ రెడ్డి ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. మద్యం వ్యాపారం నుంచి సంపాదించిన ఆదాయాన్ని ఎన్నికల్లో ఉపయోగించారని, ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవడం సరికాదని భావించి, నాసిరకం మద్యానికి చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీని రూపొందించిందని తెలిపారు.

## ఉచిత బస్సు ప్రయాణంలో పెను మార్పులు

● సీటింగ్, టైమింగ్స్ ఏర్పాటు చేస్తున్న ఆర్టీసీ ● 2 ప్లస్ 2 సీటింగ్ ఏర్పాటు ● ఎక్కువమంది మహిళలు ప్రయాణించే అవకాశం ● ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ● సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు బస్సుల సంఖ్య పెంచే అవకాశం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఒక్కొక్క హామీని నెరవేరుస్తోంది. అందులో భాగంగా ఈనెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తోంది. ఇందుకు సంబంధించి విధి విధానాలను ఇప్పటికే ఖరారు చేశారు. సూపర్ సిక్స్ ఎన్నికల హామీ అయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుకు రంగం సిద్ధమవుతోంది. . ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ పథకాన్ని సాఫీగా అమలు చేసేందుకు వీలుగా ఆర్టీసీ పలు చర్యలు చేపడుతోంది. దీంతో ఆగస్టు 15 నుంచి ఈ బస్సుల్లో ప్రయాణించే మహిళలతో పాటు ఇతర బస్సుల్లో ప్రయాణించే వారు కూడా ఈ మార్పులు గమనించాలి.రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న నేపథ్యంలో చాలా బసుల్లో ప్రస్తుతం ఉన్న 3 ప్లస్ 2 సీటింగ్ విధానాన్ని మార్చి ఎక్కువ మంది ప్రయాణించేలా 2 ప్లస్ 2 సీటింగ్ సౌకర్యం కల్పించనున్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం మొదలయ్యాక మహిళల తాకిడి ఎక్కువగా ఉంటుంది కాబట్టి సాధ్యమైనంత ఎక్కువ మంది ప్రయాణించేలా ఈ మార్పు చేస్తున్నట్లు తెలుస్తోంది.అలాగే మహిళల తాకిడి ఎక్కువగా ఉండే సమయాల్లో సర్వీసుల్ని పెంచుతున్నారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకూ, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకూ మహిళలకు ఎక్కువగా బస్సు ప్రయాణాలు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ఆ సమయాల్లో సర్వీసుల సంఖ్యను పెంచుతున్నారు. ఇందుకోసం రద్దీ లేని రూట్లలో బస్సుల్ని రద్దీగా ఉండే రూట్లకు మళ్లించే అవకాశముంది.అలాగే విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే బస్సులు నడుస్తున్నాయి. ఆగస్టు 15న ఉచిత ప్రయాణం మొదలైతే ఈ బస్సుల్ని ఉదయం నుంచి రాత్రి వరకూ నడిపేందుకు కూడా ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీంతో ఆయా బస్సుల్లో మహిళలు నిరంతరాయంగా ప్రయాణించేందుకు అవకాశం కలుగుతుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు ఆర్టీసీ ఉచిత బస్సు పథకంతో తలెత్తే లోటును భర్తీ చేసేందుకు ప్రత్యామ్నాయాలు వెతుకుతున్నారు.ఆర్టీసీ కార్గో సేవలను మెరుగుపరచడంతో పాటు బస్టాండ్లో ఖాళీ స్థలాలు లీజుకు ఇవ్వడం, లగ్జరీ, అల్ ట్రా లగ్జరీ బస్సుల శాతాన్ని పెంచడం వంటి చర్యలు ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. వీటి ద్వారా కొంత మేర లోటు పూడ్చుకోవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఓసారి ఉచిత ప్రయాణాలు ప్రారంభమయ్యాక స్పష్టంగా అంచనాలు తెలుస్తాయని, అప్పుడు మరిన్ని కొత్త మార్గాల్లో ఆదాయం పెంచుకునేందుకు ప్రయత్నిస్తామని అధికారుల చెప్తున్నారు.

# రిటైర్డ్ డీజీని దారిలోకి తెచ్చుకోవడం ఎలా?

● తర్జన భర్జన పడుతున్న తెదేపా ● వెంకటేశ్వరరావు ప్రత్యేక కార్యాచరణకు దిగనున్నారా
● తెదేపాతో ఆయనకు ఉన్న సంబంధం ఏమిటి ? ● ఏబీవీ వైఖరివి గమనిస్తున్న తెదేపా



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విపక్షానికి మించిన రీతిలో స్వపక్షం నుంచి విమర్శలు ఎదుర్కొంటుండటం చర్చనీయాంశం అవుతోంది. ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విధానాలను తప్పుబడుతూ రిటైర్డ్ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు ప్రత్యేక కార్యాచరణకు దిగడం సంచలనం రేపుతోంది. తెలుగుదేశం పార్టీతో ఆయనకు నేరుగా సంబంధాలు లేకపోయినా, రాష్ట్రంలో ఆయనను టీడీపీ నుంచి వేరుగా చూసిన పరిస్థితి లేదని అంటున్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో ఆయన ఎదుర్కొన్న ఇబ్బందులు, అవమానాలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ కేడర్ ఏబీవీతో బాగా కనెక్ట్ అయింది. దీంతో ఆయన వాదనను టీడీపీ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. అయితే ఇప్పుడు ఆయన టీడీపీ ప్రభుత్వానికే ఎదురు తిరుగుతున్నట్లు వ్యవహరిస్తుండటంతో కలకలం రేగుతోందని అంటున్నారు ఏబీవీ వైఖరిని గమనిస్తున్న టీడీపీ హైకమాండ్ ఆయన విషయంలో ఏం చేయాలో తేల్చుకోలేకపోతోందని అంటున్నారు. కొద్ది నెలల క్రితం తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు ఏబీవీ. అంతేకాకుండా తన ప్రధాన లక్ష్యం మాజీ ముఖ్యమంత్రి జగన్ అంటూ స్పష్టం చేశారు. అయితే ఆయన గురి తప్పి ఎక్కువగా టీడీపీనే టార్గెట్ చేస్తున్నారని పసుపు సైన్యం వాపోతోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదిస్తున్న పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన కాదని చెబుతున్న ఏబీవీ.. ఓ ఇంజనీరింగ్ సంస్థ తన సొంత ప్రయోజనం కోసం ఈ ప్రాజెక్టును ప్రతిపాదిస్తోందని ఆయన ఆరోపిస్తున్నారు. బనకచర్ల వల్ల రాష్ట్ర ప్రజలకన్నా ఎక్కువగా మాజీ ముఖ్యమంత్రి జగన్, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే లాభపడతారని ఏబీవీ వాదిస్తున్నారు.. ఏం జరిగింది? కొద్ది రోజుల క్రితం విజయవాడ వేదికగా బనకచర్లపై తన ఆలోచనలను బయటపెట్టిన ఏబీవీ మరికొంత మంది మేధావులతో కలిసి బనకచర్ల ప్రాజెక్టును విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బనకచర్లపై ప్రభుత్వం ముందుకు వెళితే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం లేవనెత్తుతామని అప్పట్లో హెచ్చరించారు.

అయితే ఏబీవీ హెచ్చరికలను ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదని భావిస్తున్న ఆయన తాజాగా ప్రాజెక్టు బాట పేరిట రాయలసీమ ప్రాంతంలో పర్యటించేందుకు షెడ్యూల్ ప్రకటించారు. దీంతో ఏబీవీ వైఖరిపై టీడీపీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. రిటైర్డ్ డీజీతో ఎందుకొచ్చిందీ తలనొప్పి అంటూ టీడీపీ నేతలు తమ అంతర్గత సంభాషణల్లో చర్చించుకుంటున్నారు. హైకమాండ్ ఒకసారి ఆయనతో మాట్లాడితే సరిపోతుంది కదా? అంటూ సలహాలిస్తున్నారు.

వాస్తవానికి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏబీవీతో కొంత గ్యాప్ వచ్చిందని ప్రచారం జరుగుతోంది. టీడీపీ సానుభూతిపరుడిగా ముద్రపడిన తాను గత ఐదేళ్లు తీవ్ర ఇబ్బందులు పడ్డానని, ఇప్పుడు కూడా తనకు మేలు జరగడం లేదని ఏబీవీ అసంతృప్తిగా ఉన్నట్లు చెబుతున్నారు. దీనిపై కొద్ది రోజుల క్రితం ఒక ట్వీట్ లో తన ఆవేదన ఆయన వెల్లగక్కారు. తనకు జరిగిన ఆర్థిక నష్టాన్ని పూడ్చడానికి మంచి ప్రభుత్వానికి తొమ్మిది నెలలు పట్టిందని ఆయన ఆ ట్వీట్ లో చురక వేశారని అంటున్నారు.

దీంతో ప్రభుత్వం దిగివచ్చి ఆయనను సంతృప్తి పరిచేలా అన్ని చర్యలు తీసుకున్నా, ఏబీవీ ఆందోళన బాట వీడకపోవడమే ఆసక్తి రేపుతోంది. అయితే ఏబీవీ సన్నిహితులు మాత్రం ఆయన పోరాటం కూటమి ప్రభుత్వంపై కాదని, కేవలం బనకచర్ల ప్రతిపాదనపైనే వ్యతిరేకంగా ఉన్నారని అంటున్నారు. బనచర్లవల్ల రాష్ట్రం మరింత అప్పుల పాలవుతోందన్న ఆవేదనతోనే ఆయన ఆలోచనలు పంచుకుంటున్నారని అంటున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలంటే ప్రజలు ఒకే ప్రభుత్వాన్ని స్థిరంగా గెలిపించాలని కోరుతున్నారని గుర్తు చేస్తున్నారు. అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదన విరమించుకోవాలన్న డిమాండ్ తోనే ఏబీవీ ఒత్తిడి పెంచుతున్నారని చెబుతున్నారు.

## ఏపీ గీత కార్మికులకు బంపర్ ఆఫర్

### బార్ల లైసెన్సుల్లో పది శాతం రిజర్వేషన్



అమరావతిః గీత కార్మికులకు పది శాతం ఏపి బార్ లైసెన్సు కేటాయించబడతాయి సెప్టెంబర్ 1 నుంచి ఏపీలో నూతన బార్ పాలసీ అమలు చేయాలని సీఎం చంద్రబాబు తెలిపారు. క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక ఆధారంగా బార్ పాలసీ ఉన్నారు. ఆల్కహాల్ తక్కువ ఉన్న మద్యం విక్రయాలతో నష్టం తగ్గించినట్లు చెప్పారు. బార్ల కేటాయింపులోనూ గీత వర్గాలకు 10 శాతం షాపులు కేటాయించబడ్డాయి.

**ఇప్పటికే మద్యం దుకాణాల్లో పది శాతం గీత కార్మికులకు రిజర్వ్**

ఇప్పటికే మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించారు. రాష్ట్రంలోని 3,736 మద్యం షాపులలో 10 శాతం అంటే 340 షాపులు గీత కార్మికుల వర్గాలకు తాటి కల్లు సేకరణ వృత్తిలో ఉన్నవారికి కేటాయించారు. సామాజిక న్యాయం , ఆర్థిక సాధికారతను ప్రోత్సహించడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ షాపుల కేటాయింపు పారదర్శకంగా ఆన్లైన్ లాటరీ విధానం ద్వారా జరిగింది. రాష్ట్రంలో 3,736 షాపులలో 3,396 ఓపెన్ కేటగిరీలలో, 340 గీత కార్మికులకు, 12 ప్రీమియం షాపులలో వర్గీకరించారు.

**గీత కార్మికులకు తక్కువ లైసెన్స్ ఫీజు**

వైసీపీ హయాంలో మద్యం దుకాణాలు ప్రభుత్వం నిర్వహించింది. కానీ బార్లను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు లైసెన్సు ఇచ్చింది. 2022లో వేలం నిర్వహించి బార్లు కేటాయించే విధానం తీసుకొచ్చింది. అప్పట్లో రూ.50 లక్షలు, రూ.35 లక్షలు, రూ.15 లక్షలతో మూడు శ్లాబులతో బార్ పాలసీ ప్రకటించారు. వేలం నిర్వహించి అత్యధిక ధరకు పాడిన వారికి బార్ లైసెన్సులు ఇచ్చారు. మామూలుగా అయితే బార్ లైసెన్సులు రెన్యువల్ అవుతూ వస్తున్నాయి. అప్పట్లో రూ.15 లక్షల కనీస ధర ఉన్న బార్ను రూ.70 లక్షల వరకు.. రూ.35 లక్షల బార్ను రూ.కోటికి పైగా పాడి వేలంలో దక్కించుకున్నారు. కానీ అంతంత ఎక్కువ ఫీజులతో వ్యాపారంలో నష్టం రావడంతో అనేక మంది మధ్యలోనే లైసెన్సులు వదిలేసుకోవడంతో 50కిపైగా బార్లు మూతపడ్డాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉండగా ఆ సంఖ్య వెయ్యికి పైగా పెంచాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తోంది. కల్లు గీత కార్మికులకు కేటాయించే బార్ల లైసెన్స్ ఫీజు తక్కువగా నిర్ణయించే అవకాశాలు ఉన్నాయి.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు

● త్వరలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు ● మరో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు
● ఇప్పటికే రూ.194 కోట్లు నిధుల కేటాయింపు ● రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో త్వరలో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మించడానికి రూ. 194 కోట్లు నిధులు మంజూరు చేసి, ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో నిర్మాణం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జీడి నెల్లూరు నియోజకవర్గం కార్వేటి నగరం మండలం పసలవాని మిట్ట అరిమేని గంగమ్మ దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేకం, పాల్గొన్నారు, అనంతరం అలత్తూరు గ్రామపంచాయతీ ఈడిగపల్లి గ్రామం, విలేజ్ హెల్త్ క్లినిక్ 20.80 లక్షలతో నిర్మించిన భవనాన్ని ప్రభుత్వ విప్ మరియు జీడి నెల్లూరు ఎం ఎల్ ఏ వి. ఎం థామస్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఇంటింటికి వైద్య సేవలు అందించడంలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ 2017 సంవత్సరంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ల ఏర్పాటు కు శ్రీకారం చుట్టారని, ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి విలేజ్ హెల్త్ క్లినిక్ లో గల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎంలు, ఆశాలు ఇంటింటి పరిశీలనకు వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని మెడికల్ ఆఫీసర్ వద్దకు అవసరమైతే సిహెచ్ సి కి తీసుకెళ్లి వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు.

విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 105 రకాల మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 18 సంవత్సరాల పై బడిన స్త్రీ, పురుషులకు ఎన్సీడీ 3.0 సర్వే ద్వారా హైపర్ టెన్షన్, డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ ఇలాంటి జబ్బులను గుర్తించి ప్రాథమిక దశలోనే వైద్యం అందించి ప్రాణులు కాపాడే చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. స్టెమి కార్యక్రమం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో గుండె సమస్యలతో ఆసుపత్రికి చేరుకున్న వారికి రూ.45 వేల విలువ గల ఇంజక్షన్ ను ప్రభుత్వం ఉచితంగా అందించి ప్రాణాలను కాపాడడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా గుండె సమస్యతో అత్యవసర పరిస్థితులో ఆసుపత్రికి చేరుకున్న 3,200 మందిలో 3,918 మంది ప్రాణాలను రక్షించగలిగామని తెలిపారు.

రాష్ట్రానికి 10,032 విలేజ్ హెల్త్ క్లినిక్ లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి అవసరమైన ఆర్థిక సహాయం ను 14, 15 ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి కేటాయించగా, గత ప్రభుత్వం ఆ నిధులను దారి మళ్లించి, ఉపాధి హామీ పథకానికి కేటాయించిన నిధులతో కేవలం 3,000 విలేజ్ హెల్త్ క్లినికల్ మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## ఈ అవినీతి ప్రభుత్వం ఎంతోకాలం నిలవదు

● సీఎం పదవి కోసం లోకేశ్ ఇంట్లో గొడవ చేస్తున్నాడు
● లక్ష్మీపార్వతి సంచలన వ్యాఖ్యలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లపై వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి పదవి కోసం లోకేశ్ ఇంట్లో గొడవ చేస్తున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో తండ్రిని మించిన అవినీతిలో లోకేశ్ మునిగి పోయారని విమర్శలు చేశారు. భయంకరమైన కుట్రలకు చంద్రబాబు ఆద్యుడు అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు మోసాలను సింగపూర్ ప్రభుత్వం గ్రహించింది అంటూ కామెంట్స్ చేశారు. చంద్రబాబు మోసాలను సింగపూర్ ప్రభుత్వం గ్రహించిందని, అందుకే ఆయన్ను సింగపూర్ ప్రభుత్వం దూరం పెట్టిందన్నారు. కుట్రలు పన్నటంలో చంద్రబాబును లోకేశ్ మించి పోయాడని చెప్పారు. ఇప్పుడు లోకేశ్ భజన చేయటంలో ఎల్లో మీడియా పోటీ పడుతోందని తెలిపారు. పత్రికలను అడ్డం పెట్టుకుని ఎన్టీఆర్ మనుషులను పార్టీకి దూరం చేశారని, తనకు ఇష్టమైన వారిని దగ్గర చేర్చుకుని, ఎన్టీఆర్ టీమ్ ని వెళ్లగొట్టారని చెప్పారు. తాను అడిగిన వందలాది ఎకరాల భూమిని రామోజీరావుకు ఎన్టీఆర్ ఇవ్వలేదని, ఆ కోపంతో ఉన్న రామోజీరావుని చంద్రబాబు దగ్గరకు చేర్చుకున్నారని తెలిపారు. ఆ తర్వాత నుండి చంద్రబాబు తన కుట్రలకు మరింత పదును పెట్టారని చెప్పారు.ఎన్టీఆర్ గెలుపు వెనుక తానున్నానని, అందుకే తనపై కుట్రలు పన్నారని చెప్పారు. నన్ను రాజ్యాంగేతర శక్తి అంటూ నాపై ఆరోపణలు చేశారని, అధికారాన్ని అడ్డం పెట్టుకుని బిల్ గేట్స్ ని మించిన ధనవంతుడ్ని కావాలని చంద్రబాబుకు కోరిక ఉండేదన్నారు.. అందుకే విపరీతమైన అవినీతి, అక్రమాలు, కుట్రలు చేస్తూ వస్తున్నారని చెప్పారు.. పరిపాలన చేతగాని చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటూ బతుకుతున్నారని, ఇసుక, మద్యంలో తండ్రీ కొడుకుల అవినీతి తారాస్థాయికి చేరిందని ఆరోపించారు. ఇక్కడ సంపాదించిన డబ్బంతా సింగపూర్లో పెట్టుబడి పెడుతున్నారన్నారు.. సీబీఐ, ఈడీ సహా అనేక న్యాయ వ్యవస్థల్లో చంద్రబాబు మనుషులు ఉన్నారని, తాము దోచుకున్న డబ్బుతో వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని ఆరోపించారు.. ఈ అవినీతి ప్రభుత్వం ఎంతోకాలం నిలవదు' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# జగన్‌కు ప్రైవేట్ సెక్యూరిటీ

● 40 మందిని నియమించిన ప్రభుత్వం ● వైసీపీ కార్యకర్తల దృష్ట్యా సెక్యూరిటీ పెంచినట్లు సమాచారం
●డోన్ పర్యటన నుంచి కొత్త సెక్యూరిటీ రంగం లోకి దిగే అవకాశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సెక్యూరిటీపై వైసీపీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఇచ్చిన సెక్యూరిటీతో పాటు ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేసింది. జగన్ భద్రత కోసం మరో నలభై మంది ప్రైవేట్ సెక్యూరిటీ నియమించింది. ఇప్పటికే పదిమంది రిటైర్డ్ ఆర్మీని జగన్ పెట్టుకున్నారు. అలాగే జెడ్ ప్లస్ కేటగిరి లో 58 మంది సిబ్బంది తో రాష్ట్ర ప్రభుత్వం జగన్ కు భద్రత ఏర్పాటు చేస్తోంది. జగన్ సెక్యూర్టీ మార్పులు ఎల్లుండి డోన్ పర్యటన నుంచి అందుబాటులోకి రానున్నట్లు వైసీపీ వర్గాలు తెలిపాయి. అయితే జగన్పై ఎవరైనా దాడి చేస్తారన్న నేపథ్యంలో కాకుండా.. వైసీపీ కార్యకర్తల దృష్ట్యా సెక్యూరిటీ పెంచినట్లు తెలుస్తోంది. అయితే జగన్ పర్యటనల్లో వైసీపీ కార్యకర్తలు ఆయన దగ్గరకు ఎక్కువ సంఖ్యాలో రావడంతో.. కార్యకర్తల భద్రత దృష్ట్యా సెక్యూరిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఈ సెక్యూరిటీ జగన్ పర్యటనల్లో ఎలాంటి వివాదాలు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకుంటుందని వైసీపీ అభిప్రాయ పడుతుంది. మరోవైపు జగన్ పర్యటనల్లో టీడీపీ ప్రభుత్వం సరైనా శాంతి భద్రత కలిగించక పోవడం వల్లే సొంత సెక్యూరిటీని నియమించున్నామని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం జగన్ కు సెక్యూరిటీ ఇవ్వడంలో ఫేల్ అయ్యిందని విమర్శిస్తున్నారు. అయితే.. జగన్ ఇది వరకు చేసిన పర్యటనల్లో హెలిప్యాడ్ పై వైసీపీ కార్యకర్తలు పడి ధ్వంసం చేయడం, రెంటపాళ్ల పర్యటనలో జగన్ కారు కింద వైసీపీ కార్యకర్త పడి చనిపోవడం వంటి అంశాల దృష్ట్యా జగన్ కు వైసీపీ అధిష్టానం ప్రైవేట్ సెక్యూరిటీ నియమించినట్లు తెలుస్తోంది.

## విద్యార్థులకు పండగే.. పండగ పాఠశాలలకు భారీగా సెలవులు

అమరావతి: ఆగస్టు నెల విద్యార్థులు విశ్రాంతి తీసుకోవడానికి అనువైన నెల అనే చెప్పాలి. ఈ నెలలో వరుస సెలవులు వస్తున్నాయి. ఎందుకంటే ఆగస్టో రక్షా బంధన్, స్వాతంత్ర్య దినోత్సవ సెలవులు సహా అనేక సెలవులు వస్తాయి. మంచి ప్రణాళికతో, కుటుంబాలు చిన్న పర్యటనలు, లేదా ఇంట్లో విశ్రాంతి సమయం కోసం ఈ విరామాలను అనుకూలంగా ఉండవచ్చు. ఆగస్ట్ నెలలో వరుస సెలవులు వస్తుండటంతో కుటుంబమంతా కలిసి టూర్ వెళ్లేందుకు కూడా ప్లాన్ చేసుకోవచ్చు.ఆగస్టులో భారతదేశం అంతటా చాలా పాఠశాలలు రక్షా బంధన్, స్వాతంత్ర్య దినోత్సవం, జన్మాష్టమి, గణేష్ చతుర్థి వంటి వివిధ సందర్భాలలో ముఖ్యమైన సెలవులను పాటిస్తాయి . ఈ సెలవులతో విద్యార్థులు విశ్రాంతి తీసుకోవడానికి, ఎంజాయ్ చేసేందుకు అద్భుతమైన అవకాశం.ఈ ఆగస్ట్ నెలలో ఏపీలోని విద్యార్థులకు భారీగా సెలవులు రానున్నాయి. దీంతో విద్యార్థులు ఎంజాయ్ చేసే సమయం ఆసన్నమైంది.

ఆగస్టు 2025లో ఆంధ్రప్రదేశ్ పాఠశాలలు పండుగలు, ఇతర కార్యక్రమాల సందర్భంగా వరుస సెలవులు లభించనున్నాయి. విద్యా సంవత్సరం గడిచేకొద్దీ ఏపీలో పాఠశాలలు ఆగస్టు 2025లో అనేక ముఖ్యమైన సెలవులు రానున్నాయి.

ఆగస్ట్ 8 శుక్రవారం - వరలక్ష్మీవ్రతం, ఆగస్ట్ 9 శనివారం - రెండో శనివారం సందర్భంగా సెలవు, ఆగస్ట్ 10 ఆదివారం- దేశ వ్యాప్తంగా పాఠశాలలకు సెలవు, ఆగస్ట్ 15 శుక్రవారం - స్వాతంత్ర్య దినోత్సవం, ఆగస్ట్ 16న శనివారం - శ్రీ కృష్ణాష్టమి, ఆగస్ట్ 17న ఆదివారం - పాఠశాలలకు సెలవు, ఆగస్ట్ 27న బుధవారం -వినాయక చవితి ఈ విధంగా ఆదివారాలతో కలుపుకొంటే విద్యార్థులకు వరుస సెలవులు రానున్నాయి.

అలాగే ఆగస్ట్ 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి విద్యార్థులకు నిర్వహించే కార్యక్రమాలు, ఆటల పోటీలలో నిమగ్నమై ఉంటాయి.క్లాసులు వినే ఇబ్బంది ఉండదు. ఈ విధంగా మొత్తం ఆగస్ట్ నెలలో విద్యార్థులకు వరుస సెలవులు వస్తుండటం ఎంజాయ్ వాతావరణం నెలకొంటుంది.

## వాడపల్లిలో వైభవోపేతంగా పవిత్రోత్సవాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కోనసీమ తిరుమల శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణ శుద్ధ దశమి సందర్భంగా సోమవారం ఉదయం సంకల్పము, విష్వక్సేన పూజతో పవిత్రో త్సవాలను ఆరంబి,ంచారు. అనంతరం పుణ్యాహవచనము, ఋత్విక్‌వరణ, దీక్షాధారణ, అకల్మషహోమము,నీరాజనమంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సంకల్పము, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, అంకురార్పణ, వాస్తుపూజ, అగ్నిమధనము, అగ్ని ప్రతిష్ఠాపన, వాస్తుహోమము, నవమూర్తి ఆవాహన, పవిత్ర ప్రతిష్ట అదివాసములు వైఖానస అగమోక్తముగా అత్యంత వైభవోపేతముగా నిర్వహించబడుతున్నాయి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు పర్యవేక్షణలో ఆయా కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# రారెత్తిస్తున్న ట్రంప్ టారీఫ్‌లు

## భారత అభివృద్ధికి ఎసరు
## అనేక రంగాలపై తీవ్ర ప్రభావం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 ఆగస్టు 1 నుంచి భారత్ నుండి వస్తున్న వివిధ ఉత్పత్తులపై 25% దిగుమతి సుంకాలు విధించారు. ఇది భారత్ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ముప్పుగా నిలుస్తోంది. ముఖ్యంగా సముద్ర ఉత్పత్తులు, ఔషధాలు, వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, తోలు, ఆటోమొబైల్ రంగాలు ఈ టారిఫ్ల వల్ల తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. భారత్ ప్రస్తుతం జపాన్, వియత్నాం, ఇండోనేషియా కంటే ఎక్కువ సుంకాలు చెల్లించాల్సి వస్తోంది. ఈ నిర్ణయం భారత కంపెనీల వ్యయాలను పెంచి, డెలివరీల వెనుకడుగును కలిగించి, గ్లోబల్ మార్కెట్లో పోటీతత్వాన్ని తగ్గించే ప్రమాదం ఉంది. జిల్మెంట్ రంగంలో మరింతగా ప్రభావితమవుతున్న ఆభరణాలు, రత్నాలు, ఏటా సుమారు 10 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను కలిగించే రంగం. సుంకాలు పెరుగుతుండటంతో ఖర్చులు పెరిగి, డెలివరీలు ఆలస్యం అవుతాయని, ప్రాసెసింగ్ ఒత్తిడి ఎక్కువవుతుందని పరిశ్రమ నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే..**

భారత్ నుంచి తమదేశంలోకి వచ్చే ఉత్పత్తులపై ఆగస్టు 1 నుంచి 25% టారిఫ్తో పాటు అదనపు పెనాల్టీ విధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం మన ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆర్థికవేత్తలు అంటున్నారు. ఈ నిర్ణయం వల్ల భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)పై 0.2-0.5% లేదా 30 బిలియన్ డాలర్ల (రూ.2.60 లక్షల కోట్ల) కు పైగా ప్రభావం పడుతుందని అంచనా. ఉక్కు, అల్యూమినియం, వాహన - విడిభాగాలు, రొయ్య, జౌళి, రత్నాభరణాలు, ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ఫోన్లు, కొన్ని ఆహారోత్పత్తుల ఎగుమతులపై ప్రభావం కనిపించొచ్చని చెబుతున్నారు.

### అనేక అంశాలపై ప్రభావం

ట్రంప్ కొత్తగా ప్రకటించిన సుంకాలు భారతదేశం యొక్క అగ్రశ్రేణి పనితీరు గల ఎగుమతి రంగాలలో అనేకంటిని లక్ష్యంగా చేసుకున్నాయి. ఆటోమొబైల్స్, ఆటో విడిభాగాలు, ఉక్కు, అల్యూమినియం, స్మార్ట్ఫోన్లు, సౌర మాడ్యూల్స్, సముద్ర ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు మరియు ఎంపిక చేసిన ప్రాసెస్డ్ ఫుడ్ మరియు వ్యవసాయ వస్తువులు అన్నీ 25% జాబితాలో ఉన్నాయి. అయితే, ఫార్మాస్యూటికల్స్, సెమీకండక్టర్లు మరియు కీలకమైన ఖనిజాలను మినహాయించారు. అధిక వృద్ధి చెందుతున్న ఎగుమతి రంగాలలోని భారతీయ తయారీదారులు తక్షణ అంతరాయం కోసం సిద్ధమవుతున్నారు. "యుఎస్కు మా ప్రధాన ఎగుమతి రంగాలు ఫార్మా, ఎలక్ట్రానిక్స్, రత్నాలు మరియు ఆభరణాలు మరియు వస్త్రాలు మరియు దుస్తులు" అని ఫౌండేషన్ ఫర్ ఎకనామిక్ డెవలప్మెంట్ వ్యవస్థాపక-డైరెక్టర్ రాహుల్ అహ్లువాలియా వ్యాఖ్యానించడం గమనార్హం "వీటిలో మొదటి రెండింటిని ముందుగా సుంకాల పెంపు నుండి మినహాయించారు. ఆ మినహాయింపు కొనసాగితే, రత్నాలు మరియు ఆభరణాలు మరియు వస్త్రాలు మరియు దుస్తులు ఎక్కువగా ప్రభావితమవుతాయి" అని ఆయన అన్నారు.

### ఆటో మరియు భాగాలు:

టాటా మోటార్స్ మరియు భారత్ ఫోర్జ్ వంటి కంపెనీలు అమెరికా డిమాండ్లో ప్రత్యక్ష క్షీణతను అంచనా వేస్తున్నాయి, ముఖ్యంగా అధిక-విలువ వాహనాలు మరియు ఖచ్చితమైన భాగాలకు. ఆర్డర్లు తగ్గడంతో ఉద్యోగ నష్టాలు పొంచి ఉన్నాయి.

### ఎలక్ట్రానిక్స్ మరియు సౌర:

స్మార్ట్ఫోన్లు మరియు సౌర ఫలకాలను అసెంబుల్ చేసే కాంట్రాక్ట్ తయారీదారులు తీవ్రమైన ధర మరియు వాల్యూమ్ ఒత్తిడిని ఎదుర్కొంటారని భావిస్తున్నారు, ముఖ్యంగా సుంకాల షాక్కు ముందే మార్జిన్లు చాలా తక్కువగా ఉన్నాయి.

### ఆభరణాలు మరియు సముద్ర ఎగుమతులు:

ఇప్పుడు 25% స్లాబ్ కింద %వి%9 బిలియన్లకు పైగా వార్షిక షిప్మెంట్లతో, ఈ రంగాలలోని ఎగుమతిదారులు ఖర్చులను గ్రహించాలి, వాటిని బదిలీ చేయాలి లేదా అత్యవసరంగా కొత్త మార్కెట్లను కనుగొనాలి.

### వస్త్రాలు మరియు దుస్తులు:

ప్రభావం మిశ్రమంగా ఉంది. చైనీస్ లేదా వియత్నామీస్ పోటీదారులపై %ఖా% సుంకాలు ఎక్కువగా ఉంటే తక్కువ-ధర వర్గాలలో భారతీయ ఆటగాళ్ళు ప్రయోజనం పొందవచ్చు, అధిక-మార్జిన్ ఫ్యాషన్ మరియు స్పెషాలిటీ ఫాబ్రిక్లలో భారతదేశం వాటా తగ్గవచ్చు.

: "పెట్టుబడి మరియు పారిశ్రామికీకరణ కోసం మనం పోటీ పడుతున్న ప్రధాన దేశాలు అయిన వియత్నాం మరియు చైనా రెండింటితో పోలిస్తే 25% సుంకం మనల్ని మరింత దిగజార్చుతుంది. వాణిజ్య విధానంపై అమెరికాతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని మనం లక్ష్యంగా పెట్టుకోవాలి... ఈ విధానం మనకు చాలా అవసరమైన సంస్కరణలను అమలు చేయడానికి మరియు మన దీర్ఘకాలిక పోటీతత్వం మరియు వ్యూహాత్మక ప్రయోజనాలకు అనుగుణంగా ఉండటానికి కూడా అనుమతిస్తుంది."


యుఎస్

### వాణిజ్య చర్చలు ఆరంభమయ్యే అవకాశం

అమెరికా-భారత్ వాణిజ్య చర్చలు తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉంది మరియు ఇరువైపుల అధికారులు చర్చలకు అవకాశం ఉందని అంగీకరిస్తున్నారు. ఇది స్వల్పకాలిక వివాదంగా మారుతుందా లేదా దీర్ఘకాలిక ప్రతిష్టంభనగా మారుతుందా అనేది వాణిజ్య ప్రాథమిక అంశాలపై ఆధారపడి భౌగోళిక రాజకీయాలపై ఆధారపడి ఉంటుంది.

### ఇండియా ముందున్న మార్గం

భారత్ ఎదుట రెండు అవకాశాలున్నాయి. ఒకటి- జపాన్, వియత్నాం, ఇండోనేషియా, యూరోపియన్ యూనియన్ల మాదిరిగా తలొగ్గి ఒప్పందం కుదుర్చుకోవడం. తర్వాత, భారత్ ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఎగువ పేర్కొన్న ఎత్తుగడలను అనుసరించడం. రెండు%-% ట్రంప్ వాణిజ్య బృందంతో అన్ని చర్చలకూ స్వస్తి పలికి, ఏ సుంకాలు విధించుకుంటావో విధించుకో అనడం. అదనపు సుంకాల భారాన్ని నెత్తిన రుద్దుకోకుండా, వస్తువులను వాటి సాధారణ ధరలకే విక్రయించవలసిందని ఎగుమతిదారులకు నచ్చజెప్పడం. అమెరికాలోని దిగుమతిదారులు కొంటే మంచిదే. లేదంటే, ఆ వస్తువులను, అటువంటి అసంబద్ధ సుంకాలు లేని ఇతర దేశాలకు విక్రయిచడం. దేశీయ మార్కెట్ లోనూ అమ్ముకునేటట్లు చూసుకోవడం. కొన్ని ఎంపిక చేసుకున్న వాటికి అంగీకరించి, మధ్యే మార్గాన్ని అనుసరించడం వల్ల భారత దేశానికి పెద్దగా ఒనగూడేది ఏమీ ఉండదు. అంతకంటే, రెండవ దారిని ఎంచుకుని ముందుకు సాగడమే మంచిది.

ట్రంప్ పాలనా యంత్రాంగం తలతిక్కతో తీసుకుంటున్న సుంకాల చర్యల ప్రతికూల పర్యవసానాలను త్వరలోనే (మహా అయితే 3-6 నెలల్లో) చవిచూడవలసి రావచ్చు. అమెరికా దిగు మతులు మందగిస్తాయి (ఏప్రిల్%-%జూన్ త్రైమాసిక గణాంక వివ రాలు దాన్ని ధ్రువపరుస్తున్నాయి). సుంకాల రాబడి కింద అమెరికాకు కొద్ది వందల బిలియన్ల డాలర్లు లభించవచ్చు. కానీ, దానిలో చాలా భాగాన్ని అమెరికాలోని దిగుమతిదారులు, వినియోగదారులే చెల్లించవలసి ఉంటుంది. ధరలు మంట పుట్టించడంతో వినియోగ దారుల తిరుగుబాటుకు ఎంతో కాలం పట్టదు. పరిస్థితులు తేటతెల్లమవుతున్నకొద్దీ, ట్రంప్ తాను విధించిన చాలా సుంకాలను వెనక్కి తీసుకోక తప్పదు. అందుకే ఇండియా వేచి చూడటమే మంచిది. దానివల్ల పెద్దగా ఖర్చుయ్యేదేమీ ఉండదు.






### అమెరికాకే ఎక్కువ నష్టం

యి. ట్రంప్ ప్రకటన అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఎలా ప్రభావం చూపుతుందో అనే అంశంపై తాజాగా ఓ నివేదిక వెలువడింది. భారత్ సహా ఇతర దేశాలకు కంటే అమెరికాకే ఎక్కువ నష్టం కలిగే అవకాశం ఉందని నివేదిక చెబుతోంది. అధిక సుంకాల కారణంగా అమెరికాలో ఖర్చులు పెరిగి, డిమాండ్ తగ్గవచ్చని స్పష్టం చేసింది. ఈ పరిణామాలు అమెరికా జీడీపీ వృద్ధి రేటును 40 నుంచి 50 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించవచ్చని అంచనా వేసింది.ఎస్బీఐ రీసెర్చ్ నివేదిక ప్రకారం, ట్రంప్ విధిస్తున్న అధిక సుంకాల ప్రభావం అమెరికా ప్రజలపైనే ఎక్కువగా ఉంటుంది. ఈ సుంకాల కారణంగా అమెరికాలో ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని, దాంతో అక్కడి కుటుంబాలపై భారీ భారం పడుతుందని నివేదిక వెల్లడించింది. ఒక్కో కుటుంబం పై సగటున 2,400 డాలర్ల అదనపు ఖర్చు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది. భారతీయ కరెన్సీ ప్రకారం ఇది దాదాపు రూ. 2 లక్షలకు సమానం.

### కలసివచ్చిన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం

ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు వినియోగదారుగా , దిగుమతి దేశంగా ఉన్న భారత్ కు అనూహ్యంగా 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆర్థికంగా కలసివచ్చింది. ఎందుకంటే రష్యా




చమురుపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించడాన్ని ఆసరాగా తీసుకుని రాయితీ ధరలకు రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుని లబ్ది పొందిందనటంలో సందేహం లేదు. ఈ క్రమంలో . యుద్ధానికి ముందు భారత దిగుమతుల్లో రష్యా చమురు వాటా 0.2 శాతం కంటే తక్కువగా ఉంది. ప్రస్తుతం 35-40 శాతానికి చేరింది. ఫలితంగా భారత దిగుమతి భారం తగ్గి, రిటెయిల్ ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం అదుపులో ఉండటానికి దోహదపడిందని చెప్పకతప్పదు.

### ట్రంప్ హెచ్చరికలకు రష్యా లొంగుతుందా?

రష్యా నుంచి వచ్చిన రాయితీ ముడిచమురును శుద్ధి చేసి, ఆ దేశంపై ఆంక్షలు విధించిన దేశాలకు భారత్ ఎగుమతి చేసింది. ఈ ద్విముఖ వ్యూహంతో భారత చమురు కంపెనీలు రికార్డు లాభాలను నమోదు చేస్తున్న క్రమంలో ఓ వైపు మిత్ర దేశం భారత్ అంటూనే మన దేశ ఎగుమతులపై అదనపు సుంకాలు, జరిమానాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించడం గమనించదగ్గది. , భారత వస్తువులపై 25 శాతం సుంకాలను ట్రంప్ ప్రకటించారు. రష్యా చమురు, ఆయుధాలను కొనుగోలు చేస్తే అదనంగా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఇలా ట్రంప్ హెచ్చరికల ప్రభావంతో బెదిరింపులకు స్పందనగా రష్యా చమురు దిగుమతులను తగ్గించుకుంటే, భారత్పై ఏటా 9-11 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.78,000-96,000 కోట్లు) భారం పడొచ్చని విశ్లేషకుల అంచనా . మరోవైపు ఇప్పటికే 25% సుంకాల నోటిపై కాగా , జరిమానా విషయంలో స్పష్టత రాక పోవటం గమనార్హం.

### ఐరోపాయేతర మార్కెట్లపై రిలయన్స్ దృష్టి

రష్యా చమురు నుంచి ఉత్పత్తి చేసిన ఉత్పత్తుల దిగుమతులను వచ్చే జనవరి నుంచి ఐరోపా సమాఖ్య (ఈయూ) నిషేధం విధించడంతో, రాబోయే రోజుల్లో భారత సంస్థల ఇబ్బందులు రెట్టింపు అయ్యే అవకాశాలున్నాయి. గతేడాది ముడిచమురు దిగుమతులపై భారత్ 137 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. భారత్లోకి రోజుకు వచ్చిన 1.7-2 మిలియన్ బ్యారెల్ల రష్యా చమురు దిగుమతుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా వాటా 50 శాతం కంటే ఎక్కువగా ఉంది. రష్యా చమురు దిగ్గజం రాస్నెఫ్ట్కు చెందిన నయారాపై ఈయూ గత నెలలో ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఐరోపాకు అతిపెద్ద చమురు ఎగుమతిదారుగా రిలయన్స్ ఉంది. 2024లో రోజుకు సగటున 2 లక్షల బ్యారెళ్లు, 2025లో 1,85,000 బ్యారెళ్లను ఈ కంపెనీ ఎగుమతి చేసింది. రష్యా చమురును వినియోగించుకుని గత రెండేళ్లలో రిలయన్స్ తన రిఫైనింగ్ మార్జిన్లను పెంచుకుంది. తాజా ఆంక్షల నేపథ్యంలో ఐరోపాయేతర మార్కెట్లపై రిలయన్స్ దృష్టి పెట్టొచ్చు.

### భారత జిడిపిని తగ్గించే అవకాశం

అమెరికా అమలు చేస్తోన్న అధిక టారిఫ్లు భారత వృద్ధికి ఎసరు పెట్టనున్నాయి. డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత జిడిపిని తగ్గించనున్నాయని అంతర్జాతీయ ఏజెన్సీలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికే బ్రిటన్ ఫైనాన్సియల్ సంస్థ బార్క్లేస్ వృద్ధి అంచనాలకు కోత పెట్టగా.. తాజాగా ఫిచ్ రేటింగ్స్ తగ్గించింది. ఫిచ్ తన 'ఇండియా కార్పొరేట్స్ క్రెడిట్ ట్రెండ్స్' నివేదిక ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.3 శాతానికి పరిమితం కావొచ్చని తెలిపింది. ఇంతక్రితం 6.4 శాతంగా అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత వస్తువులపై 25 శాతం సుంకాలను ప్రకటించారు, అలాగే రష్యాతో భారతదేశ వాణిజ్య సంబంధాల కారణంగా అదనపు జరిమానా సుంకం విధించిన విషయం తెలిసిందే.. అమెరికా, యూరప్లకు, సుంకాల అనిశ్చితి వల్ల ఐటి, ఆటో కాంపోనెంట్ ఎగుమతులు పరిమితం కావచ్చని ఫిచ్ రేటింగ్స్ తెలిపింది. యుఎస్ విధాన విధాన మార్పులు భారత ఔషధ సంస్థలకు కొత్త రిస్కును తెచ్చి పెట్టవచ్చు. అమెరికా విధిస్తున్న అధిక సుంకాలు భారత జిడిపిని దెబ్బతీయనున్నాయని విత్త సంస్థ బార్క్లేస్ విశ్లేషించింది. ఈ పరిణామం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జిడిపిని 30 బేసిస్ పాయింట్లు (0.3 శాతం) తగ్గించనుందని అంచనా వేసింది. అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసాగుతున్నందున.. తుది సుంకాలు 25 శాతం కంటే తక్కువగా ఉండవచ్చని పేర్కొంది.

బి.వి.రమణ, 94407 40015




## ఏం చేయాలి మనం

26 ఆర్థిక సంవత్సరం వరకు ఈ సుంకాలు కొనసాగితే భారతదేశ జిడిపిలో 0.2% నుండి 0.5% వరకు తగ్గుతాయని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ముఖ్యం గా మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు మరియు కర్ణాటకలోని ఎంఎస్ ఎంఇలు మరియు ఎగుమతి కేంద్రాలు బహిర్గతమ య్యాయి. కానీ ప్రపంచ సరఫరా గొలుసులు చురుకుగా పునర్నిర్మించబడుతు న్నందున, ప్రస్తుత అంతరాయం లోతైన సంస్కరణలు మరియు కొత్త మార్కెట్ అన్వేషణకు ఉత్ప్రేరకంగా నిరూపించబడవచ్చు. "అయితే, సమగ్ర వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఆగస్టు చివరిలో భారతదేశంలో జరగనున్న యుఎస్ బృందంతో ఇరు దేశాలు సానుకూలంగా చర్చలలో పాల్గొంటున్నాయని గమనించడం ముఖ్యం. మన ఉమ్మడి ఆసక్తులు మరియు సహకార చరిత్రను పరిగణనలోకి తీసుకుంటే, ఇరుపక్షాలు ఈ వివాదాస్పద సమస్యలను నిర్మాణాత్మకంగా పరిష్కరించగలవని మరియు చాలా తక్కువ సమయంలో పరస్పరం ప్రయోజనకరమైన ఒప్పందాన్ని కుదుర్చుకోగలవని నిపుణఝుల మాట

# ఆఖిరి టెస్టులో ఉత్కంఠ భారత్‌గెలుపు - సిరాజ్ హీరో



ఆండర్సన్–టెండూల్కర్ ట్రోఫీలోని ఆఖరి మ్యాచ్ అభిమానులకు అసలు సిసలైన టెస్టు క్రికెట్ మజాను అందించింది. చివరి వరకు నువ్వా నేనా అన్నట్లు సాగిన ఐదో టెస్టులో ఇంగ్లండ్పై 6 పరుగుల తేడాతో టీమిండియా సంచలన విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్ల టెస్టు సిరీస్ 2–2తో సమమైంది. ఈ విజయంలో టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్ది కీలక పాత్ర.

**సిరాజ్ అద్భుతం..**

లార్డ్స్ టెస్టులో బ్యాట్తో జట్టును గెలిపించలేకపోయిన సిరాజ్.. ఓవల్లో మాత్రం బంతితో తన జట్టుకు చారిత్రత్మక విజయాన్ని అందించాడు. ఈ కీలక పోరులో సిరాజ్ సంచలన ప్రదర్శన కనబరిచాడు. బుమ్రా లేని లోటును తెలియనివ్వలేదు. తొలి ఇన్నింగ్స్లో మూడు వికెట్లు పడగొట్టిన సిరాజ్.. రెండో ఇన్నింగ్స్లో 5 వికెట్లతో సత్తాచాటాడు. మొత్తంగా 8 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ది మ్యాచ్గా నిలిచాడు.

**తొలి ఓవర్లోనే..**

ఆఖరి రోజు ఆటలో ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులు అవసరమవ్వగా.. భారత్ 4 వికెట్లు కావాల్సి వచ్చాయి. క్రీజులో జేమీ ఓవర్టన్, స్మిత్ ఉండగా.. తొలి ఓవర్ వేసే బాధ్యతను ప్రసిద్ద్ కృష్ణకు గిల్ అప్పగించాడు. అయితే ఆ ఓవర్లో ప్రసిద్ద్ వేసిన తొలి బంతినే ఓవర్టన్ బౌండరీకి తరలించాడు. ఆ తర్వాత నాలుగో బంతికి ఫోర్ రావడంతో ఓ ఓవర్లో ఇంగ్లండ్కు 8 పరుగులు లభించాయి. ఇంగ్లండ్ విజయసమీకరణం 27 పరుగులు మారింది. దీంతో డ్రెస్సింగ్ రూమ్తో పాటు అభిమానుల్లో టెన్షన్ నెలకొంది.

**మియా ఎంట్రీ..**

ఈ సమయంలో ఎంట్రీ ఇచ్చిన సిరాజ్ మియా.. తన వేసిన తొలి ఓవర్లోనే స్మిత్ను ఔట్ చేసి భారత శిబిరంలో గెలుపు ఆశలు చిగురించేలా చేశాడు. ఆ తర్వాత జేమీ ఓవర్టన్ను సిరాజ్ అద్భుతమైన ఎల్బీగా పెవిలియన్కు పంపాడు. ఈ సమయంలో సిరాజ్కు ప్రసిద్ద్ తోడయ్యాడు.సంచలన బంతితో టెయిలాండర్ టంగ్ను ప్రసిద్ద్ బోల్తా కొట్టించాడు. ఈ క్రమంలో తొలి ఇన్నింగ్స్లో గాయపడిన క్రిస్ వోక్స్ బ్యాటింగ్కు వచ్చాడు. భుజం ఎముక విరిగినప్పటికి తన జట్టు కోసం వోక్స్ మైదానంలో అడుగుపెట్టాడు.

నొప్పిని భరిస్తూనే నాన్స్ట్రైక్ ఎండ్లో అట్కిన్సన్కు సపోర్టా వోక్స్ నిలిచాడు. అనంతరం 84వ ఓవర్లో సిరాజ్ బౌలింగ్లో అట్కిన్సన్ సిక్సర్ కొట్టడంతో మళ్లీ టెన్షన్ నెలకొంది. అంతకుతోడు ధ్రువ్ జురెల్ రనౌట్ మిస్ చేయడంతో ఉత్కంఠ మరింత పెరిగింది.కానీ 86వ ఓవర్ వేసిన సిరాజ్ మియా.. అద్భుతమైన బంతితో అట్కిన్సన్ను బౌల్డ్ చేసి అభిమానుల ఉత్కంఠకు తెరదించాడు. దీంతో 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 367 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో సిరాజ్తో పాటు ప్రసిద్ద్ కృష్ణ 8 వికెట్లతో సత్తాచాటాడు.

# ఫైనల్లో కలవరమే.. షూటౌట్‌లో బ్రెజిల్ ఘన విజయం

క్విటో (ఈక్వెడార్): ఆరుసార్లు ప్రపంచ 'ప్లేయర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు నెగ్గిన మార్టా రెండు గోల్స్తో విజృంభించడంతో... బ్రెజిల్ జట్టు తొమ్మిదోసారి కోపా అమెరికా మహిళల ఫుట్బాల్ టోర్నీ టైటిల్ కైవసం చేసుకుంది. ఆదివారం అత్యంత హెూరాహెూరీగా సాగిన ఫైనల్లో బ్రెజిల్ 'షూటౌట్'లో 5–4 గోల్స్ తేడాతో కొలంబియాపై విజయం సాధించింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు 4–4 గోల్స్తో నిలవడంతో... విజేతను తేల్చేందుకు షూటౌట్ అనివార్యమైంది. ఇందులో బ్రెజిల్ ఆధిక్యం కనబర్చింది. అంతకుముందు మ్యాచ్లో బ్రెజిల్ తరఫున మార్టా (90ం6వ, 105వ నిమిషాల్లో) డబుల్ గోల్స్తో మెరవగా... ఏంజెలీనా (45ం9వ నిమిషంలో), అమండా గుటెరెస్ (80వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. కొలంబియా తరఫున లిండా కైసెడో (25వ నిమిషంలో), టర్సియానె (69వ నిమిషంలో), మైరా రమిరెజ్ (88వ నిమిషంలో), లైసీ సంటోస్ (115వ నిమిషంలో) తలా ఒక గోల్ సాధించారు. 39 ఏళ్ల మార్టా 82వ నిమిషంలో మైదానంలో అడుగుపెట్టి బ్రెజిల్ స్కోరును 3%–%3తో సమం చేసింది. అనంతరం అదనపు సమయంలో మార్టా మరో గోల్ సాధించడంతో బ్రెజిల్ 4%–%3తో ఆధిక్యంలోకి వెళ్లినా... చివర్లో లైసీ గోల్తో కొలంబియా స్కోరు సమం చేసింది. దీంతో విజేతను నిర్ణయించేందుకు షూటౌట్ నిర్వహించాల్సి వచ్చింది. ఇందులో గోల్ కీపర్ లొరెనా డా సిల్వా రెండు పెనాల్టీ కిక్లను సమర్థవంతంగా అడ్డుకోవడంతో... బ్రెజిల్ వరుసగా ఐదోసారి కోపా అమెరికా కప్ కైవసం చేసుకుంది. గత ఐదు ఫైనల్స్లో బ్రెజిల్ జట్టు నాలుగుసార్లు కొలంబియాపైనే విజయం సాధించడం విశేషం. బ్రెజిల్ తరఫున 6 ఫుట్బాల్ ప్రపంచకప్లు, 6 ఒలింపిక్స్లో బరిలోకి దిగిన మార్టా...



కెరీర్లో 206 మ్యాచ్లాడి 122 గోల్స్ సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ ఫైనల్లో అమెరికా చేతిలో ఓడిన బ్రెజిల్ జట్టు రజత పతకం సాధించిన విషయం తెలిసిందే. ఈ టోర్నీలో అమండా గుటెరెస్ ఆరు గోల్స్తో అత్యధిక స్కోరర్గా నిలిచింది.

# రేస్ అంతా ఉత్కంఠ.. చివర్లో నోరిస్ దూకుడు



బుడాపెస్ట్ (హంగేరి): ఫార్ములావన్ తాజా సీజన్లో మెక్లారెన్ డ్రైవర్ల జోరు సాగుతోంది. ఆస్కార్ పియాస్ట్రి, లాండో నోరిస్ మధ్య ఆఖరి వరకు హెూరాహెూరీగా సాగిన హంగేరి గ్రాండ్ప్రి ప్రధాన రేసులో నోరిస్ విజయం సాధించాడు. ఈ సీజన్లో నోరిస్కిది ఐదో విజయం కాగా... మెక్లారెన్ జట్టుకిది 200వ ఎఫ్1 గెలుపు కావడం విశేషం. ఆదివారం జరిగిన ఈ రేసులో నోరిస్ నిర్ణీత 70 ల్యాప్లను అందరికంటే వేగం6గా, అందరికంటే ముందుగా 1 గంట 35 నిమిషాల 21.231 సెకన్లలో ముగించి విజేతగా నిలిచాడు. మెక్లారెన్ జట్టుకే చెందిన పియాస్ట్రి 1 గంట 35 నిమిషాల 21.929 సెకన్లలో లక్ష్యాన్ని చేరి రెండో స్థానంలో నిలిచాడు. 0.698 సెకన్ల తేడాతో పియాస్ట్రి రెండో స్థానానికి పరిమితమయ్యాడు. తొలి ల్యాప్ ముగిసే సమయానికి ఐదో స్థానానికి పరిమితమైన నోరిస్ ఆ తర్వాత వాయువేగంతో దూసుకెళ్లాడు.

'ఇది చాలా కష్టమైంది. ప్రాణం పోయినంత పనైంది. చివరి క్షణాల్లో పియాస్ట్రిని దాటేసేందుకు ఎంతగానో ప్రయత్నించా' అని రేసు అనంతరం నోరిస్ అన్నాడు. గత వారం జరిగిన బెల్జియం గ్రాండ్ప్రిలో పియాస్ట్రి విజయం సాధించగా... నోరిస్ రెండో స్థానంలో నిలిచాడు. మెర్సిడెస్ డ్రైవర్ జార్జ్ రసెల్ (1 గంట 35 నిమిషాల 43.147 సెకన్లు) మూడో స్థానం దక్కించుకున్నాడు. ఇక ఈ ఏడాది తొలిసారి పోల్ పొజిషన్ దక్కించుకొని అగ్రస్థానంతో రేసును ప్రారంభించిన ఫెరారీ డ్రైవర్ చార్లెస్ లెక్లెర్క్ (1 గంట 36 నిమిషాల 3.791 సెకన్లు) నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. నాలుగుసార్లు ప్రపంచ చాంపియన్ వెర్స్టాపెన్ (1 గంట 36 నిమిషాల 33.876 సెకన్లుబీ రెడ్బుల్) తొమ్మిదో స్థానంలో నిలవగా... ఏడుసార్లు ప్రపంచ చాంపియన్ లూయిస్ హామిల్టన్ (1 గంట 35 నిమిషాల 31.092 సెకన్లలో 69 ల్యాప్లుబీ ఫెరారీ) పన్నెండో స్థానానికి పరిమితమయ్యాడు. 24 రేసులో తాజా సీజన్లో ఇప్పటి వరకు 14 రేసులు ముగియగా... డ్రైవర్స్ చాంపియన్షిప్లో పియాస్ట్రి 284 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా... నోరిస్ 275 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. వీరిద్దరి మధ్య పాయింట్ల అంతరం 9కి తగ్గగా... డిఫెండింగ్ చాంపియన్ వెర్స్టాపెన్ 187 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాడు.

# ఓవల్ థ్రిల్లర్‌కి తెర - వోక్స్ యోధత్వం, సిరాజ్ విజృంభణ



భారత్–ఇంగ్లండ్ మధ్య జరిగిన ఐదో టెస్ట్ మ్యాచ్ క్రికెట్ చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైన ఎంట్రీకి వేదికైంది. ఈ మ్యాచ్లో ఇంగ్లండ్ ఆటగాడు క్రిస్ వోక్స్ భుజం విరిగినప్పటికీ ఒంటిచేత్తో బ్యాటింగ్కు దిగి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆట చివరి రోజు ఇంగ్లండ్ గెలుపుకు 18 పరుగులు అవసరమైన దశలో వోక్స్ 11వ నంబర్ ఆటగాడిగా ఎంట్రీ ఇచ్చాడు. అతని ఎంట్రీ సినిమా ఎలివేషన్ను తలపించింది. వోక్స్ బ్యాటింగ్ చేయలేకపోయినా స్ట్రయిక్ రొటేట్ చేసి ఇంగ్లండ్ను గెలిపించేందుకు ప్రయత్నించాడు. అయితే దురదృష్టవశాత్తు ఈ మ్యాచ్లో ఇంగ్లండ్ భారత్ చేతిలో 6 పరుగుల తేడాతో పరాజయంపాలైంది. ఫలితంగా భారత్ ఐదు మ్యాచ్ల సిరీస్ను 2–2తో సమం చేసుకుంది.ఇదే సిరీస్ నాలుగో టెస్టో టీమిండియా ఆటగాడు రిషబ్ పంత్ కూడా పాదం ఫ్రాక్చర్ అయినప్పటికీ జట్టు ప్రయోజనాల కోసం బరిలోకి దిగి అందరి మన్ననలు అందుకున్నాడు. 1984లో విండీస్ ఆటగాడు మాల్కమ్ మార్షల్ కూడా వోక్స్ తరహాలోనే ఒంటిచేత్తో బ్యాటింగ్కు దిగాడు. ఇంగ్లండ్తో జరిగిన ఆ మ్యాచ్లో మార్షల్ ఒంటిచేత్తో బౌండరీ బాదిన సన్నివేశాన్ని క్రికెట్ ప్రపంచం ఎన్నటికీ మరిచిపోదు. మ్యాచ్ విషయానికొస్తే.. ఓవల్ వేదికగా జరిగిన ఐదో టెస్ట్ హెూరాహెూరీగా సాగింది. 374 పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ వీరోచితంగా పోరాడినప్పటికీ లక్ష్యానికి 8 పరుగుల దూరంలో నిలిచిపోయింది. హ్యారీ బ్రూక్ (111), జో రూట్ (105) అద్భుతమైన శతకాలతో గెలుపుకు గట్టి పునాది వేసినా చివరి వరుస బ్యాటర్లు విఫలం కావడంతో ఇంగ్లండ్కు ఓటమి తప్పలేదు. టీమిండియా పేసర్లు అద్భుతంగా బౌలింగ్ చేసి ఇంగ్లండ్ బ్యాటర్లను కట్టడి చేశారు. ముఖ్యంగా సిరాజ్ చివరి రోజు సింహంలా గర్జించి ముగ్గురు ఇంగ్లండ్ బ్యాటర్లను ఔట్ చేశాడు. ఈ ఇన్నింగ్స్లో సిరాజ్ మొత్తంగా ఐదు వికెట్లు తీశాడు. అతనికి ప్రసిద్ద్ కృష్ణ (27–3–126–4), ఆకాశ్దీప్ (20–4–85–1) సహకరించాడు.అంతకుముందు భారత్ రెండో ఇన్నింగ్స్లో 396 పరుగులకు ఆలౌటైంది. యశస్వి జైస్వాల్ (118) సెంచరీతో కదంతొక్కగా.. ఆకాశ్దీప్ (66), రవీంద్ర జడేజా (53), వాషింగ్టన్ సుందర్ (53) అర్ధ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్ టంగ్ 5 వికెట్లు తీశాడు.దీనికి ముందు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్లో 247 పరుగులకు ఆలౌటైంది. జాక్ క్రాలే (64), హ్యారీ బ్రూక్ (53) అర్ధ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో సిరాజ్, ప్రసిద్ద్ కృష్ణ తలో 4 వికెట్లు తీశారు.ఈ మ్యాచ్లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్లో 224 పరుగులకే ఆలౌటైంది. భారత ఇన్నింగ్స్లో కరుణ్ నాయర్ (57) ఒక్కడే అర్ధ సెంచరీతో రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో అట్కిన్సన్ 5 వికెట్లతో చెలరేగాడు.

# కుడికాలులో చిన్న గాయం.. మెస్సీ ఇంటర్ మయామి నుంచిఅనిశ్చిత కాలవిరామం



ఇంటర్ మయామి కెప్టెన్ లియోనెల్ మెస్సీ ఆదివారం ఒక ప్రకటనలో జట్టు "కుడి కాలులో చిన్న కండరాల గాయం"గా అభివర్ణించిన కారణంగా నిరవధికంగా జట్టు నుండి తప్పుకుంటున్నాడు. లీగ్స్ కప్ మ్యాచ్లో శనివారం మెక్సికోకు చెందిన నెకాక్సాపై మయామి పెనాల్టీ–కిక్లతో గెలిచిన మ్యాచ్ ప్రారంభంలో 38 ఏళ్ల అర్జెంటీనా లెజెండ్ కుడి కాలు ఎగువ భాగంలో గాయంతో బాధపడ్డాడు. మెస్సీ 11వ నిమిషంలో నిష్క్రమించాడు కానీ మైదానం నుండి బయటకు వెళ్లి లాకర్ రూమ్లోకి వెళ్ళిపోయాడు. మెస్సీ "తనకు కండరాల అసౌకర్యం ఎంత ఉందో అంచనా వేయడానికి వైద్య పరీక్షలు చేయించుకున్నాడు" అని ఇంటర్ మయామి తన ప్రకటనలో తెలిపింది. "ఫలితాలు అతని కుడి కాలులో చిన్న కండరాల గాయాన్ని నిర్ధారించాయి. అతని వైద్య క్లియరెన్స్ అతని క్లినికల్ పురోగతి మరియు చికిత్సకు ప్రతిస్పందనపై ఆధారపడి ఉంటుంది."అంటే సీజన్లో 18 గోల్స్తో ఆధిక్యాన్ని పంచుకున్న మరియు 18 మ్యాచ్లలో తొమ్మిది అసిస్ట్లు ఉన్న మయామి టాలిస్మాన్ తిరిగి రావడానికి ఎటువంటి షెడ్యూల్ లేదు.రెండవ అర్ధభాగంలో మయామి తరఫున గోల్ చేసి పెనాల్టీ షూటౌట్ను 5–4తో సెట్ చేసిన జోర్డి ఆల్బా, మెస్సీ తొలి నిష్క్రమణ "మొత్తం జట్టుకు చాలా బాధాకరం" అని అన్నారు.ఇంటర్ మయామి 12–4తో ఉంది, ఆరు డ్రాలతో 42 పాయింట్లు సాధించింది, ఈస్టర్న్ కాన్ఫరెన్స్లో ఐదవ స్థానంలో ఉంది మరియు లీగ్ పేస్–సెట్టర్ ఫిలడెల్ఫియా కంటే ఎనిమిది పాయింట్లు వెనుకబడి ఉంది, కానీ మూడు మ్యాచ్లు చేతిలో ఉన్నాయి.లీగ్స్ కప్లో మయామికి ఎక్కువసేపు గైర్హాజరు కావడం కూడా పెద్ద దెబ్బ అవుతుంది, మెస్సీ సౌత్ ఫ్లోరిడాకు వచ్చిన వెంటనే 2023లో ఇంటర్ గెలిచింది.బుధవారం %ఖచీూవీ% పుమాస్కు ఆతిథ్యం ఇవ్వనున్న మయామి, లీగ్స్ కప్ నాకౌట్ దశకు అర్హత సాధించడానికి %మీూ% పట్టికలో ఐదు పాయింట్లతో రెండవ స్థానంలో ఉంది మరియు విజయంతో క్వార్టర్–ఫైనల్ బెర్తును కైవసం చేసుకుంటుంది.

# ప్రపంచ ఈత చాంపియన్‌షిప్ అద్భుత ముగింపు



సింగపూర్: ప్రపంచ స్విమ్మింగ్ పోటీల్లో తమకు తిరుగులేదని అమెరికా మరోసారి నిరూపించుకుంది. ఆదివారం ముగిసిన ప్రపంచ స్విమ్మింగ్ చాంపియన్షిప్లో అమెరికా 29 పతకాలతో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఇందులో 9 స్వర్ణాలు, 11 రజతాలు, 9 కాంస్యాలు ఉన్నాయి. చివరిరోజు మహిళల 4గీ100 మీటర్ల మెడ్లీ రిలేలో రేగన్ స్మిత్, కేట్ డగ్లస్, గ్రెట్చెన్ వాల్ష్, టోరీ హుస్కేలతో కూడిన అమెరికా బృందం కొత్త ప్రపంచ రికార్డు సృష్టించడంతోపాటు పసిడి పతకాన్ని హస్తగతం చేసుకుంది. అమెరికా బృందం 3 నిమిషాల 49.34 సెకన్లలో రేసును ముగించింది. ఈ క్రమంలో గత ఏడాది పారిస్ ఒలింపిక్స్లో 3 నిమిషాల 49.63 సెకన్లతో అమెరికా బృందమే నెలకొల్పిన ప్రపంచ రికార్డును అమెరికా జట్టే బద్దలు కొట్టింది. 'ప్రపంచ చాంపియన్షిప్ను ప్రపంచ రికార్డుతో, పసిడి పతకంతో ముగించడం చాలా ఆనందంగా ఉంది. ఈత కొలనులో దూకితే మా అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తాం. సింగపూర్ నుంచి నవ్వుతూ తిరిగి వెళ్తున్నందుకు సంతోషంగా ఉంది' అని ప్రపంచ రికార్డు నెలకొల్పిన అమెరికా మెడ్లీ రిలే బృందం సభ్యురాలు గ్రెట్చెన్ వాల్ష్ వ్యాఖ్యానించింది. ఆస్ట్రేలియా 8 స్వర్ణాలు, 6 రజతాలు, 6 కాంస్యాలతో కలిపి 20 పతకాలు సాధించి రెండో స్థానంలో... ఫ్రాన్స్ 4 స్వర్ణాలు, 1 రజతం, 3 కాంస్యాలతో కలిపి 8 పతకాలతో మూడో స్థానంలో నిలిచాయి. మహిళల విభాగంలో కెనడా టీనేజ్ స్టార్ సమ్మర్ మెకింటోష్... పురుషుల విభాగంలో ఫ్రాన్స్ స్టార్ లియోన్ మర్చండ్ 'ఉత్తమ స్విమ్మర్లు' పురస్కారాలు గెల్చుకున్నారు.ఆఖరి రోజు ఆదివారం ఎనిమిది ఈవెంట్స్లో ఫైనల్స్ జరిగాయి. పురుషుల 50 మీటర్ల బ్యాక్స్ట్రోక్లో రష్యాకు చెందిన క్లిమెంట్ కొలెస్నికోవ్ (23.68 సెకన్లు) స్వర్ణ పతకాన్ని సాధించాడు. ఉక్రెయిన్%–%రష్యా యుద్ధం నేపథ్యంలో రష్యా క్రీడాకారులపై నిషేధం ఉన్న నేపథ్యంలో క్లిమెంట్ తటస్థ స్విమ్మర్గా ఈ పోటీల్లో బరిలోకి దిగాడు. మహిళల 50 మీటర్ల బ్రెస్ట్స్ట్రోక్ ఈవెంట్లో రుటా మెలుటైట్ (లిథువేనియాబీ 29.55 సెకన్లు) బంగారు పతకాన్ని సొంతం చేసుకుంది. మహిళల 50 మీటర్ల ఫ్రీస్టయిల్లో మెగ్ హారిస్ (ఆస్ట్రేలియాబీ 24.02 సెకన్లు) విజేతగా నిలిచింది. పురుషుల 1500 మీటర్ల ఫ్రీస్టయిల్లో అహ్మద్ జవోది (ట్యూనీషియాబీ 14 నిమిషాల 34.41 సెకన్లు) పసిడి పతకాన్ని దక్కించుకున్నాడు. పురుషుల 4గీ100 మీటర్ల మెడ్లీ రిలే ఈవెంట్లో తటస్థ స్విమ్మర్లుగా బరిలోకి దిగిన రష్యా బృందం బంగారు పతకాన్ని గెలిచింది. మిరోన్ లిఫింత్సెవ్, కిరిల్ ప్రిగోడా, ఆంద్రీ మినాకోవ్, ఇగోర్ కొర్నెవ్లతో కూడిన తటస్థ బృందం 3 నిమిషాల 26.93 సెకన్లలో రేసును ముగించి విజేతగా నిలిచింది.

**మర్చండ్ా 'హ్యాట్రిక్'...**

పురుషుల 400 మీటర్ల మెడ్లీ విభాగంలో లియోన్ మర్చండ్ (ఫ్రాన్స్బీ 4 నిమిషాల 04.73 సెకన్లు) చాంపియన్గా నిలిచి 'హ్యాట్రిక్' సాధించాడు. 2022, 2023 ప్రపంచ చాంపియన్షిప్లోనూ ఈ విభాగంలో మర్చండ్ స్వర్ణ పతకాలు నెగ్గ దం విశేషం. ఓవరాల్గా ఈ మెగా ఈవెంట్ చరిత్ర లో మర్చండ్కిది ఏడో పసిడి పతకం కావడం గమనార్హం.

**ఐదు పతకాలతో....**

మహిళల 400 మీటర్ల మెడ్లీ ఈవెంట్లో సమ్మర్ మెకింటోష్ (కెనడాబీ 4 నిమిషాల 25.78 సెకన్లు) విజేతగా నిలిచి ఈ మెగా ఈవెంట్ను నాలుగో స్వర్ణ పతకంతో, ఓవరాల్గా ఐదో పతకంతో ముగించింది. 400 మీటర్ల ఫ్రీస్టయిల్, మెడ్లీ, 200 మీటర్ల మెడ్లీ, 200 మీటర్ల బటర్ఫ్లయ్ విభాగాల్లో స్వర్ణాలు నెగ్గిన 18 ఏళ్ల మెకింటోష్ 800 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. ఈ మెగా ఈవెంట్లో కెనడా గెల్చుకున్న మొత్తం ఎనిమిది పతకాల్లో ఐదు మెకింటోష్వే కావడం విశేషం.

# మెడ్లీ రిలేలో రికార్డు... భారత్‌కు మరో నిరాశ



సింగపూర్: ప్రపంచ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్లో అమెరికా క్రీడాకారులు అదరగొట్టారు. 9 స్వర్ణాలు సహా 29 పతకాలతో టోర్నీలో ఆ దేశమే అగ్రస్థానం సాధించింది. చివరి రోజు, ఆదివారం మహిళల 4ఐ100 మీటర్ల మెడ్లీ రిలే పోటీలో ఆ దేశ స్విమ్మర్లు ప్రపంచ రికార్డుతో స్వర్ణం సాధించారు. అమెరికా బృందం 3 నిమిషాల 49.34 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని తన పేరిటే ఉన్న రికార్డు (3:49.63 సె)ను బద్దలు కొట్టింది. పోటీల్లో ఆస్ట్రేలియా 8 స్వర్ణాలు సహా 20 పతకాలతో రెడో స్థానం సాధించింది. ఫ్రాన్స్ (4 స్వర్ణాలు), కెనడా (4 స్వర్ణాలు) తర్వాతి స్థానాల్లో నిలిచాయి. కెనడా స్విమ్మర్ సమ్మర్ మెకింతోష్ నాలుగు స్వర్ణాలతో ఈ పోటీల్లో ఉత్తమ వ్యక్తిగత ప్రదర్శనను నమోదు చేసింది.ముగింపులోనూ పేలవమే: ప్రపంచ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్స్ భారత్ పేలవ ప్రదర్శనను చివరి రోజూ కొనసాగించింది. ఆదివారం పురుషుల 400మీ వ్యక్తిగత మెడ్లేలో షోవన్ గంగూలీ 28వ స్థానంలో నిలిచాడు. 4 నిమిషాల 30.40 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తి చేసిన అతడు.. ఫైనల్కు అర్హత సాధించలేకపోయాడు. ఈ పోటీల్లో ఒక్క భారత స్విమ్మర్ కూడా హీట్స్ దాటలేదు. కనీసం వ్యక్తిగత అత్యుత్తమ టైమింగ్నూ నమోదు చేయలేదు.

# బాక్సింగ్‌లో భారత్ యువతీ శక్తి దూసుకెళ్తోంది




బ్యాంకాక్: ఆసియా అండర్–22 బాక్సింగ్ ఛాంపియన్షిప్లో భారత క్రీడాకారులు భావన శర్మ, యాత్రి పటేల్లకు పతకాలు ఖాయమయ్యాయి. వీళ్లిద్దరూ తమ విభాగాల్లో సెమీస్ చేరడంతో కనీసం కాంస్యం ఖరారైంది. మహిళల 48 కేజీల క్వార్టర్ ఫైనల్లో భావన.. వియత్నాం బాక్సర్ లిన్ చి ఎంగోపై విజయం సాధించింది. 57 కేజీల క్వార్టర్స్లో కీర్తన ఉదయకుమార్ (శ్రీలంక)పై యాత్రి పైచేయి సాధించింది. ఇద్దరినీ జడ్జీలు ఏకగ్రీవంగా విజేతలుగాప్రకటించారు. 54 కేజీల క్వార్టర్స్లో తను.. నట్చిచా (థాయ్లాండ్) చేతిలో ఓటమి పాలైంది. అండర్–19 పురుషుల 55 కేజీల తొలి రౌండ్లో శివమ్ సంపూర్ణ ఆధిపత్యంతో బెజిర్గెన్ అనాయెవ్ (తుర్క్మెనిస్తాన్)పై విజయం సాధించాడు. మూడు రౌండ్లలోనూ ప్రత్యర్థిపై శివమ్ ఆధిపత్యం చలాయించాడు. 65 కేజీల పోరులో మౌసమ్ 3–2తో నూర్కబిలులీ ముఖిత్పై గెలుపొందాడు. 60 కేజీల బౌట్లో శుభమ్ 0–5తో టోర్టుబెక్ అడిలెట్ (కజకిస్తాన్) చేతిలో పరాజయం చవిచూశాడు.

# 133 పరుగుల లక్ష్యాన్ని చివరి బంతికి ఛేదించిన విండీస్



లాడర్హిల్ (అమెరికా): జేసన్ హెూల్డర్ ఆల్రౌండ్ మెరుపులు మెరిపించడంతో రెండో టీ20లో పాకిస్థాన్పై వెస్టిండీస్ 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' హెూల్డర్ (4/19) బంతితో నిప్పులు చెరగడంతో మొదట పాక్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 133 పరుగులే చేయగలిగింది. కెప్టెన్ సల్మాన్ ఆఘా (38బీ 33 బంతుల్లో 3ఐ4, 1ఐ6), హసన్ నవాజ్ (40బీ 23 బంతుల్లో 1ఐ4, 4ఐ6) జట్టును ఆదుకున్నారు. అనంతరం విండీస్ 8 వికెట్లు కోల్పోయి ఆఖరి బంతికి విజయాన్ని అందుకుంది. చివరి బంతికి 3 పరుగులు కావాల్సి ఉండగా.. హెూల్డర్ (16 నాటౌట్బీ 10 బంతుల్లో 1ఐ4, 1ఐ6) ఫోర్ కొట్టి జట్టును గెలిపించాడు. పాక్ బౌలర్లలో మహ్మద్ నవాజ్ (3/14), సయిమ్ అయూబ్ (2/20) రాణించారు.

# మే 1 స్పై యాక్షన్ థ్రిల్లర్ ‘2’



బ్లాక్ బస్టర్ స్పై థ్రిల్లర్ గూఢచారికి సిక్వెల్గా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ ’2’ 2026 మే 1న వరల్డ్ వైడ్ థియేటర్లలో రిలీజ్ అవుతుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. అడివి శేష్ హీరోగా మరో సరికొత్త మిషన్కి రెడీ అవుతున్న ఈ సినిమాకి గ్రాండ్ లెవెల్ పోస్టర్తో రిలీజ్ డేట్ని ఎనౌన్స్ చేశారు. వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రం, ఫస్ట్ పార్ట్ గూఢచారి సక్సెస్ను బేస్గా తీసుకుని అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తున్నారు. 150 రోజుల పాటు, 6 దేశాల్లో షూటింగ్ చేసి, 23 భారీ సెట్లతో తెరకెక్కించిన ఈ మూవీ, ఇండియన్ సినిమాలో స్పై థ్రిల్లర్ జానర్ ని రీడిఫైన్ చేయనుంది. ఈసారి ఏజెంట్ 116గా వామికా గబ్బి ఎంట్రీ ఇస్తోంది. యాక్షన్తో పాటు ఎమోషన్ వున్న క్యారెక్టర్ ఇది. ఈ మూవీతో ఇమ్రాన్ హష్మీ తొలిసారి తెలుగు తెరపై కనిపించబోతున్నారు. అలాగే మురళీ శర్మ, సుప్రియా యార్లగడ్డ, మధు శాలిని కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై టి.జి. విశ్వ ప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఈ సినిమాని భారీగా నిర్మిస్తున్నారు. తెలుగు తో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియాగా రిలీజ్ కానుంది.

## దుల్కర్ సల్మాన్ కొత్త చిత్రం షుటింగ్ ప్రారంభం



వెర్సటైల్ హీరో దుల్కర్ సల్మాన్ అద్భుతమైన స్క్రిప్ట్ సెలెక్షన్స్ తో ఎప్పుడూ యూనిక్ కథలు, చాలెంజింగ్ రోల్స్ తో అలరిస్తున్నారు. తన 41వ చిత్రం ్రా41 కోసం దుల్కర్, నూతన దర్శకుడు రవి నేలకుదిటితో చేతులు కలిపారు. లవ్ స్టోరీ తో పాటు అద్భుతమైన హ్యూమన్ డ్రామా గా రూపొందనున్న ఈ చిత్రాన్ని సినిమాస్ బ్యానర్పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తారు. ఇది నిర్మాణ సంస్థ 10వ వెంచర్. ఎస్ఎల్వి10 మైల్ స్టోన్ గా నిలుస్తుంది. హైదరాబాద్లో ప్రాజెక్ట్ను గ్రాండ్గా లాంచ్ చేశారు. ముహూర్తపు షాట్కు నేచురల్ స్టార్ నాని క్లాప్ కొట్టారు. దర్శకుడు బుచ్చి బాబు సానా కెమెరా స్విచ్ ఆన్ చేయగా, గుణ్ణం సందీప్, నాని, రమ్య గుణ్ణం స్క్రిప్ట్ను టీంకు అందజేశారు. ఫస్ట్ షాట్ను రవి నెలకుడిటి స్వయంగా దర్శకత్వం వహించారు. దసరా, ది ప్యారడైజ్ చిత్రాల దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ఈరోజు ప్రారంభం అవుతుంది. మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దుల్కర్ సల్మాన్ లాంటి హీరోని ఒప్పించడం మామూలు విషయం కాదు. దర్శకుడు రవి నెలకుడిటి ఒక అద్భుతమైన కథ, కాన్సెప్ట్ తో దుల్కర్ ని ఇంప్రెస్ చేశారు.

## శ్రీ చిదంబరం టైటిల్ గ్లింప్స్



కిరణ్ అబ్బవరం హీరోగా రూపొందిన ’క’ చిత్రం ఎంతటి సన్సేషనల్ బ్లాక్బస్టర్ హిట్ చిత్రంగా నిలిచిందో అందరికి తెలిసిందే. ఇప్పుడు ’క’ చిత్రాన్ని నిర్మించిన మేకర్స్ మరో డిఫరెంట్ అండ్ న్యూ ఏజ్ కాన్సెప్ట్ ఫిల్మ్తో రాబోతున్నారు. శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి వినయ్ రత్నం దర్శకుడు. వంశి తుమ్మల, సంధ్య వశిష్ట హీరో, హీరోయిన్గా నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్ను సోమవారం కథానాయకుడు కార్తికేయ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందజేశాడు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ” యంగ్స్టర్స్ అంతా కలిసి చేసిన ఫ్రెష్ ఫీల్ వున్న చిత్రమిది. మెల్లకన్ను ఉన్న యువకుడు ఇన్సెక్యూర్తో కళ్ళద్దాలు పెట్టుకుని లైఫ్ను మేనేజ్ చేస్తుంటాడు. అలాంటి అబ్బాయి లవ్లో పడితే ఏం జరుగుతుంది అనే ఓ ఫన్ డ్రామా చుట్టు జరిగే కథ ఇది. బ్యూటిఫుల్ విలేజ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర, ప్రతి సన్నివేశం ఎంతో సహజంగా ఉంటుంది. చిత్రంలో అన్ని ఎమోషన్స్ ఉంటాయి. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు పూర్తి సంతృప్తినిచ్చే చిత్రమిది’ అన్నారు.

## వేణు దోనేపూడి నిర్మాతగా కొత్త చిత్రం



చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్ 3గా వేణు దోనేపూడి నిర్మాతగా గుణి మంచికంటి దర్శకత్వంలో అతిరథ మహారథుల సమక్షములో కొత్త సినిమాను ప్రారంభమైంది. టిను ఆనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్ , విష్ణు, కార్తికేయ, ఆస్తా, మాళవి తదితరులు ప్రధాన పాత్రల్లో రూపొందనున్న ఈ చిత్ర ప్రారంభోత్సవం సోమవారం నాడు ఘనంగా జరిగింది. ఈ చిత్రానికి కొండల్ జిన్నా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రమేష్ ప్రసాద్ అక్కినేని, ఆది శేషగిరి రావు ఘట్టమనేని, కేఎస్ రామారావు, డైరెక్టర్ పి. మహేష్ బాబు, కేఎల్ నారాయణ, తమ్మారెడ్డి భరద్వాజ్, పరుచూరి గోపాలకృష్ణ, బి గోపాల్, కోటగిరి వెంకటేశ్వరరావు, మాధవపెద్ది సురేష్, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు వంటి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

# ‘కూలీ’లో సైమన్ క్యారెక్టర్ ఆల్ మోస్ట్ హీరో లాంటిది



సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్ లో ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ నిర్మించిన క్రేజీ పాన్ ఇండియా యాక్షన్ మూవీ ’కూలీ’. కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమిర్ ఖాన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతి హాసన్ ముఖ్య పాత్రల్లో కనిపిస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ఆసియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఆగస్టు 14న ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ ప్రెస్ మీట్ నిర్వహించారు. కింగ్ నాగార్జున మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నిన్నేపెళ్లాడతా చేసిన తర్వాత అన్నమయ్య చేస్తుంటే.. ఇప్పుడెందుకు ఇలాంటి కథ అని కొందరు నిరుత్సాహ పరిచే ప్రయత్నం చేశారు. అయితే నాకు కొత్తదనం ఇష్టం. సెట్కు వెళ్లాక బోర్ కొట్టకూడదంటే డిఫరెంట్ పాత్రలు చేయాలి. ఆ ప్రయత్నంతోనే ఇంతకాలం పని చేశాను. కొన్ని దెబ్బలు తిన్నా. మంచి మంచి విజయాలూ అందుకున్నాను. ఒకరోజు లోకేశ్ నన్ను కలిసి మీరు విలన్గా చేస్తానంటే మీకో కథ చెబుతా. లేదంటే కాసిన్ని సినిమా కబుర్లు చెప్పి టీ తాగి వెళ్లిపోతా అన్నారు. లోకేష్ ఖైదీ, విక్రమ్ నా ఫేవరట్ ఫిలిమ్స్. ఆ సినిమాలు చూసిన తర్వాత ఎప్పటికైనా ఈ దర్శకుడితో పనిచేయాలని బలంగా అనుకున్నా. కూలీ కథ చెప్పిన తర్వాత నాకు చాలా నచ్చింది. రజనీ సర్ ఈ కథ ఒప్పుకొన్నారా అని అడిగా. ఎందుకంటే ఈ కథలో సైమన్ పాత్ర కథలో ఆల్ మోస్ట్ హీరోలాంటిది. లోకేష్ హీరో విలన్స్ ని ఈక్వెల్ గా చూపిస్తాడు. నా కెరీర్లో మొదటిసారి లోకేశ్ కథ చెబుతుంటే రికార్డు చేసుకున్నా. ఇంటికి వెళ్లాక మళ్లీ మళ్లీ విన్నా. ఈ సినిమా చేస్తూ ఒక బెటర్ యాక్టర్ గా ఫీల్ అయ్యాను. ఈ సినిమా చాలా పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను’అన్నారు.

## బలమైన భావోద్వేగాలే ‘కింగ్డమ్’ విజయం



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన చిత్రం ’కింగ్డమ్’. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన కింగ్డమ్ చిత్రం.. ప్రేక్షకులను మెప్పు పొందుతూ భారీ వసూళ్లను రాబడుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. కింగ్డమ్ చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన చిత్ర దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

కింగ్డమ్ విడుదలకు ముందు, విడుదల తరువాత ఎలా ఉన్నారు?

విడుదలకు ముందు చివరి నిమిషం వరకు కూడా తుది మెరుగులు దిద్దడానికి ప్రయత్నిస్తుంటాం. దాని వల్ల నిద్ర కూడా సరిగా ఉండదు. విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చూశాక ప్రశాంతంగా నిద్రపోయాను.

కింగ్డమ్ అనే టైటిల్ పెట్టడానికి కారణం?

ఏ సినిమాకైనా కథ రాసేటప్పుడు మొదట ఒక టైటిల్ అనుకుంటాం. జెర్సీ సినిమాకి కూడా మొదట అనుకున్న టైటిల్ 36. ఆ తర్వాత జెర్సీ టైటిల్ పెట్టాం. అలాగే, కింగ్డమ్ కథ రాసే సమయంలో కూడా కొన్ని టైటిల్స్ అనుకున్నాం. ఇందులో తెగ నాయకుడి పేరు ’దేవర నాయక’. దాంతో అదే టైటిల్ పెట్టాలనుకున్నాం. కానీ, ఎన్టీఆర్ గారి దేవర రావడంతో.. మరో కొత్త టైటిల్ చూశాం. ’యుద్ధకాండ’ అనే టైటిల్ ను పరిశీలించాం కానీ, చివరికి ’కింగ్డమ్’ని ఖరారు చేశాం. కింగ్డమ్ అయితే అన్ని భాషల ప్రేక్షకులకు చేరువవుతుందనే ఉద్దేశంతో ఇది పెట్టడం జరిగింది. నా దృష్టిలో కింగ్డమ్ అంటే మనకి కావల్సిన వాళ్ళందరూ ఉండే ప్రాంతం లేదా మనం సురక్షితంగా ఉండే ప్రాంతం. ఒక్క మాటలో చెప్పాలంటే మన ఇల్లు లాంటిది.

హృదయం లోపల పాటను తొలగించడానికి కారణం?

సినిమా విడుదలైన తరువాత.. అది చాలా పాపులర్ సాంగ్ కదా, దానిని ఎందుకు తొలగించారని అందరూ అడుగుతున్నారు. ఓటీటీ వెర్షన్ లోనైనా జోడించమని అడుగుతున్నారు. కథ రాస్తున్నప్పుడు ఆ సాంగ్ అవసరం అనిపించింది. కానీ, ఎడిటింగ్ సమయంలో కథ గమనానికి అడ్డంకిగా సాంగ్ మారింది అనిపించింది. అందుకే నేను, ఎడిటర్ నవీన్ నూలి గారు, నాగవంశీ గారు, విజయ్ గారు అందరం చర్చించుకొని.. హృదయం లోపల పాటను తొలగించాలని నిర్ణయించడం జరిగింది. ఓటీటీ వెర్షన్ లో ఆ సాంగ్ తో పాటు కొన్ని సీన్స్ కూడా జోడించే ఆలోచన ఉంది. నాగవంశీ గారితో చర్చించి దానిపై నిర్ణయం తీసుకుంటాం.

ఈ కథ రాసుకున్నప్పుడే విజయ్ గారితో చేయాలి అనుకున్నారా?

ఈ కథ ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. ఈ కథకు తగ్గ నటుడు దొరికినప్పుడు చేయాలనే ఉద్దేశంతో.. పూర్తిస్థాయిలో డెవలప్ చేయనప్పటికీ, కథను రాసి పెట్టుకున్నాను. మొదట విజయ్ గారితో చేద్దామనుకున్న కథ వేరు. కానీ, మా ప్రయాణం మొదలైన తరువాత.. విజయ్ గారికి ఈ కథ సరిగ్గా సరిపోతుంది అని భావించి, ఆయనకు చెప్పడం జరిగింది. విజయ్ గారికి కూడా ఈ కథ చాలా నచ్చింది.

మళ్ళీరావా, జెర్సీ సినిమాలతో ఎమోషనల్ డైరెక్టర్ గా పేరు పొందారు. కింగ్డమ్ కి యాక్షన్ బాట పట్టడానికి కారణం?

ఏ కథయినా, ఏ సన్నివేశమైనా అందులో ఉన్న ఎమోషన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా చేయగలగాలి. కింగ్డమ్ విషయంలో కూడా అదే సూత్రం ఫాలో అయ్యాను. ఇందులో యాక్షన్ ఉన్నప్పటికీ, దాని చుట్టూ బలమైన ఎమోషన్ ఉంటుంది. ఆ ఎమోషన్ కనెక్ట్ అయింది కాబట్టే, యాక్షన్ వర్కౌట్ అయింది.

## కామెడీ థ్రిల్లర్ మూవీగా గుర్రం పాపిరెడ్డి




నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా గుర్రం పాపిరెడ్డి. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వెను సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. త్వరలో గుర్రం పాపిరెడ్డి సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ రోజు గుర్రం పాపిరెడ్డి సినిమా టీజర్ ను హైదరాబాద్ లో గ్రాండ్ గా లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, సౌత్ ఇండియన్ కామెడీ సూపర్ స్టార్ యోగిబాబుతో పాటు మూవీ టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్యబ్రహ్మ బ్రహ్మానందం మాట్లాడుతూ – గుర్రం పాపిరెడ్డి సినిమా నాకొక స్పెషల్ మూవీ అని చెప్పగలను. ఎందుకంటే యంగ్ స్టర్స్ అంతా కలిసి ఈ సినిమాను రూపొందించారు. ఈ చిత్రంలో జడ్జి పాత్రలో నటించాను. దర్శకుడు మురళీ మనోహర్ సినిమా అంటే ప్యాషన్ ఉన్నవాడు. నన్ను ఈ మూవీలో డిఫరెంట్ గా చూపించాడు. ప్రభాస్ శ్రీను, రాజ్ కుమార్ కాసిరెడ్డి, జీవన్ కుమార్ వీళ్లతో పాటు నేను మిమ్మల్ని నవ్వించేందుకు ప్రయత్నించాను. అలాగే యోగిబాబు ఈ మూవీకి స్పెషల్ అట్రాక్షన్. ఇవాళ తమిళ చిత్ర పరిశ్రమలో యోగిబాబుకు ఉన్న క్రేజ్ ఎలాంటిదో మనకు తెలుసు. ఇటీవల యోగిబాబు హీరోగా నటించిన ఓ కన్నడ చిత్రంలో నేను నటించాను. ఆయన బయట చాలా కామ్ గా ఉంటారు. ఈయన కామెడీ చేస్తారని అనుకోం. కానీ కామెడీని పండించడంలో దిట్ట యోగిబాబు. మంచి కామెడీతో సాగే థ్రిల్లర్ మూవీ ఇది. హీరో నరేష్, హీరోయిన్ ఫరియా సహా గుర్రం పాపిరెడ్డి సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు.

## ‘జటాధర’ థండరస్ ఫస్ట్ లుక్



సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా లీడ్ రోల్స్ లో జీ స్టూడియోస్ , ప్రేర్నా అరోరా ఎస్ కే గీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్స్ పై నిర్మిస్తున్న మోస్ట్ అవైటెడ్ మైథికల్ సూపర్ నేచురల్ థ్రిల్లర్ ’జటాధర’ ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు మేకర్స్. భారతీయ పురాణాల్ని అద్భుతమైన గ్రాఫిక్స్తో బ్లెండ్ చేస్తూ, విజువల్ వండర్ గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. పోస్టర్ అద్భుతంగా వుంది. మానవాళి వర్సెస్ దైవత్వం, శాపం వర్సెస్ శక్తి మధ్య సంగ్రామానికి చిహ్నంగా నిలిచింది. మెరుపుల మధ్య ఆకాశాన్ని చీల్చుకుంటూ త్రిశూలం దూసుకెళ్తుంటే, సుధీర్ బాబు యుద్ధానికి సిద్ధమవుతాడు. అతని వెనుక ఉగ్ర శివుడి రూపం కనిపిస్తుంది. ఈ ఫస్ట్ సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచింది. టీజర్ ఆగస్ట్ 8, 2025న వస్తోంది. ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహిస్తున్నారు. వరల్డ్ క్లాస్ గ్రాఫిక్స్, ఏఐ–ఎన్హాన్స్డ్ స్టోరీటెల్లింగ్, గొప్ప స్క్రీన్ప్లే తో సిమిమా విజువల్ గ్రాండియర్ గా వుండబోతుంది. మ్యూజిక్ జీ మ్యూజిక్ కో మ్యూజిక్ లో రూపొందుతోంది. సినిమా ఏడాదిలోనే పాన్ ఇండియా విడుదలకు సిద్ధమవుతోంది. జీ స్టూడియోస్ ఇప్పటికే ఎన్నో విభిన్న కథలతో ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్టు ను జీ స్టూడియోస్ సీబీవో ఉమేష్ కుమార్ బన్సల్ ఆయన విజన్, స్పెషల్ కాన్సెప్ట మీద ఆసక్తి, ఈ సినిమాని ప్రత్యేకంగా నిలిపేలా చేస్తోంది.

## ‘బాలుగాడి లవ్ స్టోరీ’ ప్రీ రిలీజ్ ఈవెంట్



ఆకుల అఖిల్, దర్శిక మీనన్, చిత్రం శ్రీను, గడ్డం నవీన్, చిట్టిబాబు, రేవతి ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం ’బాలుగాడి లవ్ స్టోరీ’. శ్రీ ఆకుల భాస్కర్ సమర్పణలో భామ క్రియేషన్స్ పతాకంపై ఆకుల మంజుల నిర్మిస్తున్న చిత్రానికి యల్. శ్రీనివాస్ తేజ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బాలుగాడి లవ్ స్టోరీ సినిమా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆగస్ట్ 8న విడుదల కాబోతోంది. ఈ సినిమాను ’సిల్వర్ స్క్రీన్’ గణేష్ భారీ రిలీజ్ చేయబోతున్నారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది, ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులతో పాటు జర్నలిస్ట్ ప్రభు, కిషోర్ దాస్, వినోద్ చౌదరి, శబరి నిర్మాత మహేంద్రనాథ్ హీరోయిన్ మేఘన, మా అసోసియేషన్ ఈసీ మెంబర్ మానిక్ , డైరెక్టర్ తల్లాడ సాయి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ...బాలుగాడి లవ్ స్టోరీ టైటిల్ బాగుంది, సాంగ్స్ కూడా ఆకట్టుకుంటున్నాయి, కొత్త నిర్మాతలకు సినిమా ఇండస్ట్రీ ఎప్పుడూ వెల్ కం చెబుతోంది, ఈ సినిమాతో ఈ చిత్ర నిర్మాత ఆకుల మంజుల పెద్ద విజయం సాధిస్తుంది అలాగే నూతన దర్శకులు ఎల్.శ్రీనివాస్ తేజ్ ఈ మూవీతో మంచి దర్శకుడిగా పేరు తెచ్చుకోవాలని చిత్ర యూనిట్ సభ్యులందరికీ బెస్ట్ విషెస్ తెలుపుతున్నాను, కంటెంట్ బాగున్న సినిమాలు ఎప్పుడూ సక్సెస్ అవుతాయి, అదే తరహాలో బాలుగాడి లవ్ స్టోరీ సినిమా ప్రేక్షకాదరణ పొందాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత ఆకుల మంజుల మాట్లాడుతూ...మా అబ్బాయి ఆకుల అఖిల్ ఫస్ట్ టైమ్ హీరో అలాగే డైరెక్టర్ శ్రీనివాస్ తేజ్ ఫస్ట్ టైమ్ డైరెక్టర్ నేను ఈ సినిమాతో నిర్మాతగా మారాను ఇలా మా అందరికి బాలుగాడి లవ్ స్టోరీ ఫస్ట్ ఫిలిం, ఈ సినిమా విజయం సాధించి మా అందరికి మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత ఆకుల భాస్కర్ మాట్లాడుతూ...బాలుగాడి లవ్ స్టోరీ సినిమా నిజ జీవితంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకొని ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు ఎల్.శ్రీనివాస్ తేజ్ గారు. ఘన శ్యామ్ గారు ఈ సినిమా కోసం సూపర్ హిట్ సాంగ్స్ ఇచ్చారు, హీరో హీరోయిన్ అఖిల్, దర్శిక మీనన్ చాలా చక్కగా నటించారు, ఆగస్ట్ 8న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న బాలుగాడి లవ్ స్టోరీ సినిమాను థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చెయ్యాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044